Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 79 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 21-3-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

# అప్పు పుట్టట్లేదు

-కెసిఆర్ తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నా

-11శాతం వడ్డీకి రూ.1.50లక్షల కోట్ల రుణాలు తెచ్చిన గత ప్రభుత్వం



**హైదరాబాద్ :** గత ప్రభుత్వం కే వలం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి చేతులు దులుపుకుందని,నిరుద్యోగులను నట్టేట ముంచిందని సిఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ర్పడిన త ర్వాత ఒక్క ఏడాది పాలనలో 55 వేల ఉ ద్యోగ నియామకాలు చేశామని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఈ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 500 పైచిలుకు గ్రూప్1 ఉద్యోగాలు ఇచ్చింది తామేనని ఆయన అన్నా రు. గత బిఆర్ఎస్ ప్రభు త్వం 2015 నుంచి కారుణ్య నియామకా లు నిలిపివేసిందని ఆయన ఆరోపించారు. రవీంద్ర భారతిలో గురువారం 'కొలువుల పండుగ' కార్యక్రమం ఘనంగా జరిగింది. పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, పురపాలక శాఖ ల్లో కారుణ్య నియామకాల కింద ఎంపికైన 922 మంది అభ్యర్థులకు నేడు సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సం దర్భం గా ఆయన మాట్లాడుతూ నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపం గా ఉన్నా రా..? మహిళలకు ఉచిత బస్సు ప్ర యాణం కల్పించినందుకు కోపంగా ఉన్నా రా..? మహిళలను కోటీశ్వరులను చేసేందు కు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉ న్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇ చ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దే నికి ప్రజలు నాపై కోపంగా ఉన్నారంటూ ప్రతిపక్షాలపై సిఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డా రు. అలాగే, రేవంత్ రెడ్డికి పాలన మీద ప ట్టు రాలేదంటూ వస్తున్న విమర్శలపై ఆయన స్పందించారు. రాజయ్యను కార ణం లేకుండా మంత్రి ప్రతిపక్షాలను ప్రశ్నించారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారని ఆయన తెలిపారు. నేను ఆదేశాలు ఇస్తే కెటిఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కెటిఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎక్కువ సేపు పట్టదని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో మంది నిరుద్యోగులు ప్రాణ త్యాగం చేశారని, కానీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగుల ఆకాంక్షలు నేరవేరలేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం పోటీ పరీక్షలు నిర్వహించలేదని ఆయన విమర్శించారు. మేం అధికారంలోకి రాగానే ఈ అంశంపై దృష్టి పెట్టామని అందులో

మిగతా 2లో



## దండకారణ్యంలో యుద్ధకాండ

-బీజాపూర్ జిల్లాలో 26మంది, కాంకేర్ జిల్లాలో నలుగురు మృతి డిస్ట్రిక్ట్ రిజర్వుడ్ గార్డు బలి

-మరో ఘటనలో ఐఇడి పేలి ఇద్దరు జవాన్లకు గాయాలు

-నక్సల్స్ రహిత భారత్ దిశగా గొప్ప ముందడుగు: కేంద్ర హెూంమత్రి అమిత్‌షా

ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎ దురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 30 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఒకేరోజు బీజాపుర్, కాంకెర్ జిల్లాల్లో వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగా యి. ఈ ఎదురుకాల్పుల్లో బీజాపూర్ డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్ కూడా అమరుడైనట్లు అధికారులు వెల్లడించారు. బీజాపుర్– దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ దాగి ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం వచ్చింది.

దీంతో జిల్లాల నుంచి డిఆర్‌జి, సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్ సం యుక్త బలగాలు

మిగతా 2లో



## టాలీవుడ్‌కు బెట్టింగ్ షాక్

- బెట్టింగ్ యాప్స్‌కి ప్రమోట్ చేసిన సినీ
- ప్రముఖులపై కేసు నమోదు దగ్గుబాటి రానా,
- విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి,
- నిధి అగర్వాల్ సహా 25మందిపై నమోదు

**హైదరాబాద్ :** బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన సినీ ప్ర ముఖులపై మియాపూర్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. మియాపూర్‌కు చెందిన ఫణీంద్ర శర్మ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వీరిపై కేసు నమోదు చేశారు. ఇది వరకే యూట్యూబర్లపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సినీనటులు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన విషయం బయటికి వచ్చింది. వాటికి సంబంధించిన ఆధారాల తో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. దగ్గుపాటి రానా, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీ, ప్రణీతా, నిధి అగర్వాల్, అనన్యా నాగళ్ల, సిరి హన్మం తు, శ్రీముఖి, వర్షిణి సౌందరాజన్, వాసంతి కృష్ణన్, శోభ శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహ పటాన్, పాండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణుప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, శ్యామలా, తస్యతేజ్,

రీతు చౌదరి, బండారు శేషాయాని సుప్రితపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ ప్రచారం ద్వారా యువకులు, సామాన్యులు ఎక్కువగా ఆకర్షితులై లక్షలాది రూపాయలు పోగొట్టుకుని రోడ్డుపాలయ్యారు, కొంతమంది ఆర్థికంగా చాలా నష్టపోవడంతో ఆత్మహత్య చేసుకున్నారు. తమ అభిమాన నటులు తాము కూడా బెట్టింగ్ యాప్‌ల ద్వారా డబ్బులు సంపాదించామని ప్రకటనల్లో చెప్పడంతో నమ్మి లక్షలాది రూపాయలు పెట్టారు. దీంతో అమాయకుల డబ్బులు పోవడంతో ఇబ్బందులపాలయ్యారు. వీరి

మిగతా 2లో

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జిహెచ్ఎంసి ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై చార్జిషీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జిహెచ్ఎంసి ఎన్నికల సందర్భంగా బిజెపి నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం చార్జిషీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు.

ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బిజెపి నేతలు పేర్కొన్నారు.

ఈరోజు తెలంగాణ వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరికి మన సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక తరపున మీ అందరికీ ఆల్ ది బెస్ట్



- ఇట్లు
మీ సత్యమేవ జయతే
తెలుగు దిన పత్రిక
మేనేజింగ్ డైరెక్టర్
జె.భాస్కర్

## నేటి నుంచి టెన్త్ పరీక్షలు

- 9.30 నుంచి మ.12.30 వరకు ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్
- ప్రశ్నాపత్రంలోని ప్రతి పేజీపై క్యూఆర్ కోడ్ - ఎల్రక్టానిక్ పరికరాలు నిషేధం



**హైదరాబాద్ :** రాష్ట్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం(మార్చి 21) నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు టెన్త్ పరీక్షలు

మిగతా 2లో



# అప్పు పుట్టట్లేదు

భాగంగానే 50 వేల మందికి వాళ్ల కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని సిఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఉద్యోగాలకు తామే నోటిఫికేషన్లు ఇచ్చామని బిఆర్ఎస్ అంటోందని, మరీ పరీక్షలు ఎందుకు నిర్వహించలేదని, నియామక పత్రాలు ఎందుకు ఇవ్వలేదని సిఎం రేవంత్ బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. ఇప్పటి వరకు మేం ఇచ్చిన ఉద్యోగాల సంఖ్య 59 వేలని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఎవరూ ఇవ్వలేదని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని, కోర్టుల్లో కేసులు వేస్తున్నాయని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు చేయలేని పని మేం చేస్తుంటే బిఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బిఆర్ఎస్ ఓడిపోయిందని, తమకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు బిఆర్ఎస్‌ను ఓడించారని సిఎం రేవంత్ అన్నారు. పదేండ్లు నిరుద్యోగుల జీవితాన్ని బిఆర్ఎస్ వృథా చేసిందని సిఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణ కోసం ఎంతో మంది నిరుద్యోగులు ఎంతో మంది త్యాగం చేశారని దేని కోసం అయితే వారు కొట్లాడారో ప్రత్యేక రాష్ట్రంలో వాళ్ల ఆకాంక్షలు నెరవేరలేదని సిఎం రేవంత్ వాపోయారు. మేం అధికారంలోకి వచ్చాక అన్ని పరీక్షలు చిత్తశుద్ధితో నిర్వహించామని ఆయన తెలిపారు. గతంలో నోటిఫికేషన్లు వేయాలని ధర్నాలు చేస్తే ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యిందని, ఇప్పుడే పరీక్షలు వద్దని నిరుద్యోగులు ధర్నా చేసే పరిస్థితి వచ్చిందన్నారు. కెసిఆర్‌కు బిడ్డ, కొడుకుపై ఉన్న ప్రేమ, పేద పిల్లలపై లేదని, ఆయన ఇంట్లో నాలుగైదు ఉద్యోగాలు, పేదల పిల్లలకు మాత్రం ఉద్యోగాలు వద్దా అని సిఎం రేవంత్ ప్రశ్నించారు.

**తెలంగాణలో శివుడి ఆలయాలు ఏమైనా తక్కువ ఉన్నాయా..?**

ఈ సందర్భంగా టిటిడి దర్శనం గురించి సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల దేవస్థానం దర్శనం గురించి ఏపి ప్రభుత్వాన్ని, టిటిడి అధికారులను ప్రతిసారి అడుక్కోవడం ఏమిటని సిఎం రేవంత్ ప్రశ్నించారు. వాళ్లకు టిటిడి ఉంటే మనకు వైటిడి (యాదగిరిగుట్ట దేవస్థానం) లేదా ఎందుకు ప్రతిసారి బ్రతిమాలుకోవడం ఎందుకని సిఎం రేవంత్ అన్నారు. భద్రాచలంలో రాముడు లేడా మనకు శివుడి ఆలయాలు ఏమైనా తక్కువ ఉన్నాయా..?" అంటూ ఆయన ప్రశ్నించారు. టిటిడి వెళ్లి బ్రతిమాలుకునే బదులు తెలంగాణలో ఉన్న ఈ ఆలయాలకు వెళ్లొచ్చని సిఎం రేవంత్ అన్నారు. %రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లించాల్సి ఉందని, ఎలా తీసుకొచ్చి వారికి చెల్లించాలని, ఎక్కడా అప్పు పుట్టడం లేదని, అప్పు ఇవ్వడానికి ఎవ్వరూ మనల్ని నమ్మడం లేదని సిఎం రేవంత్‌రెడ్డి వాపోయారు. అబద్ధాల పునాదుల మీద తాము ప్రభుత్వాన్ని నడపలేమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు.%ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగుల భర్తీ చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని తమ ఎమ్మెల్యేలకు చెబుతుంటానని సిఎం రేవంత్ వెల్లడించారు. కార్యకర్తలకే ఇవ్వాలంటే పార్టీ పదవులు ఇద్దామని, ప్రభుత్వ పథకాల విషయంలో మాత్రం పార్టీలను చూడొద్దని ఎమ్మెల్యేలకు సూచించానని ఆయన అన్నారు. అసలైన అర్హులకు పథకాలను తప్పక వర్తింపచేయాలని ఆయన సూచించారు. స్వాతంత్ర్యం వచ్చి ఈ 75 ఏళ్ల పూర్తయినా ఇప్పటివరకు దేశంలో కులగణన జరగలేదని, సామాజిక ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్‌గాంధీ చెప్పారని సిఎం అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టామని, ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోందని, దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టామని ఆయన గుర్తు చేశారు. కొన్ని శాఖల్లో ఆదాయం పెరిగిందని అందులో భాగంగా ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదు అయ్యిందని, ధరల పెరుగుదలను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందని ఆయన వివరించారు

# దండకారణ్యంలో యుద్ధకాండ

గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మా వోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు ఆ ధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతంలో 26 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం వరకు ఇరువైపులా కాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు.ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. బీజాపూర్ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇక ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఇక్కడ డీఆర్జీ, బీఎస్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. రెండు జిల్లాల్లోనూ ప్రస్తుతం యాంటీ- నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇక్కడ మూడవ సంఘటనలో నారాయణపూర్-దంతెవాడ సరిహద్దుల్లో ఉన్న తులతులి ప్రాంతంలో ఐఈడీ పేలుడులో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

**నక్సలైట్లను మోదీ ప్రభుత్వం నిర్మూలించేస్తుంది: అమిత్ షా**

ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది నక్సలైట్లను చంపేశాక మోదీ ప్రభుత్వం నక్సల్ విముక్త దేశం వైపుకు వడివడిగా అడుగులేస్తోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గురువారం తెలిపారు. నక్సల్స్ విషయంలో మోదీ ప్రభుత్వం నిర్దయగా ముందుకు అడుగులేస్తోందని కూడా ఆయన స్పష్టం చేశారు. ఎవరైతే లొంగిపోవడం లేదో వారి విషయంలో సహించేదే లేదని అన్నారు. 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్'లో మన సైనికులు మరో విజయం సాధించారని, తాజాగా 22 మందిని వేర్వేరు ఘటనల్లో ఏరివేశారని, 18 మందిని బీజాపూర్ జిల్లాలో, నలుగురిని కంకెర్ ప్రాంతంలో ఏరివేశారని, వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సల్స్ విముక్త దేశాన్ని సాధిస్తామని షా 'ఎక్స్'లో హిందీ పోస్ట్ పెట్టారు.

# ఆర్థికశాఖలో అవినీతి వెబ్

**అర్హత లేని కంపెనీకి ఆర్థికశాఖ వెబ్‌సైట్ బాధ్యతలు 2018 నుంచి సుమారుగా వెయ్యి కోట్లు ధారాదత్తం%! టెండర్ లేకుండా, కేబినెట్ ఆమోదం లేకుండానే అప్పగింత ప్రైవేటు సర్వర్‌లో ఉద్యోగుల డేటా ప్రతిరోజు టెక్నికల్ సమస్యలతో ఉద్యోగుల ఇబ్బందులు**



హైదరాబాద్ : అర్హత లేని కంపెనీకి కొందరు అధికారులు వేల కోట్ల రూపాయలను అప్పనంగా కట్టబెడుతున్నారు. కొందరు ఆర్థిక శాఖ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి వల్ల ప్రభుత్వ సొమ్మును ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ చెల్లించాల్సి వస్తోంది. ఈ దోపిడీ 2018 నుంచి యథేచ్ఛగా జరుగుతోంది. అయినా ఇప్పటివరకు ఆ కంపెనీ దోపిడీ మాత్రం ఆగడం లేదు. ఆ కంపెనీకి ఎలాంటి టెండర్ లేకుండా అప్పటి ప్రభుత్వం అనుమతి లేకుండానే టెండర్‌ను అప్పగించి అప్పనంగా ప్రభుత్వ సొమ్మును కట్టబెడుతుండడం విశేషం. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 2023లో అధికారంలోకి వచ్చిన తరువాత 2024 జనవరిలో ప్రస్తుత ప్రభుత్వ ఆ నుమతి లేకుండానే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అధికారులు ఇదే సంస్థకు సుమారుగా రూ.14 కోట్లను చెల్లించడం విశేషం. ఇలా 2018 నుంచి 2025 వరకు సుమారుగా అప్పనంగా రూ. 1,000 కోట్లను ఈ సంస్థకు కట్టబెట్టడం విశేషం. ఆర్థిక శాఖ సాఫ్ట్‌వేర్ కార్యకలాపాలను 1993 నుంచి 2017 వరకు గుడ్ గవర్నెన్స్ చూసేది. దీనికి గాను గుడ్ గవర్నెన్స్‌కు సుమారుగా కోటి రూపాయలను సంవత్సరానికి చెల్లించేది. ఆర్థికశాఖకు సంబంధించి చెల్లింపులు, ఉద్యోగుల వివరాలను ఎప్పటికప్పుడు గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వ సర్వర్‌లో నిక్షిప్తం చేసేది. అయితే, కొందరు ఆర్థికశాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వ సొమ్మును దోచేయడానికి తెరపైకి ఓ ప్రైవేట్ సంస్థను తీసుకొచ్చారు. ఆర్థిక శాఖ సాఫ్ట్‌వేర్ కార్యకలాపాలను ఈ సంస్థ చూసుకునేలా బాధ్యతలను అప్పగించారు. అయితే టెండర్ లేకుండానే ఈ సంస్థకు ఆర్థికశాఖ ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించడం తో పాటు కేబినెట్ ఆమోదం లేకుండా, థర్డ్‌పార్టీ ఆడిట్ లేకుండానే ఆర్థిక శాఖకు సంబంధించి ని ర్వహణ బాధ్యతలను ఈ సంస్థకు అప్పగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో గుడ్ గవర్నెన్స్‌కు సంవత్సరానికి కోటి రూపాయలు చెల్లించిన ఫైనాన్స్ శాఖ ఈ సంస్థకు మాత్రం సంవత్సరానికి రూ.100 నుంచి రూ.120 కోట్లు చెల్లించడానికి ముందుకురావ డం విశేషం దీంతోపాటు ఈ సంస్థ డేటాను ప్రభుత్వ స ర్వర్‌లో కాకుండా అమెజాన్ సర్వర్‌లో భద్రపరచడాని కి అదనంగా రూ.10 నుంచి రూ.20 కోట్లను ఈ సం స్థకు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు 2018 నుంచి చెల్లిస్తుండడం విశేషం. అయితే, టెండర్ లేకుండానే బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ కంపెనీ 2018లో కనీసం ట్రయల్స్ చేయకుండానే డైరెక్ట్‌గా ఈ బాధ్యతలను చేపట్టింది.

దీంతో 2018 నుంచి ప్రతిరోజు ఏదో ఒక జిల్లాలో ఆన్‌లైన్ సమస్య తలెత్తడం, ఉద్యోగుల జీతభత్యాలు, పింఛన్ డబ్బులు, పిఎఫ్ డబ్బుల చెల్లింపులకు ఇబ్బందులు తలెత్తుతుండడం విశేషం. ఈ ఆన్‌లైన్ సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ఆయా ఎస్‌టిఓ, డిటిఓ, ట్రెజరీల్లో పనిచేసే అధికారులు ప్రైవేట్ సంస్థలో పనిచేసే సిబ్బందికి ఫోన్ చేస్తే ఆ సమస్య వెంటనే పరిష్కారం కాకపోవడంతో పాటు రెండు, మూడు రోజులు నిరీక్షించాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. ఇలా టెక్నికల్ సమస్యలు ప్రతిరోజు వస్తున్నాయని ఒకసారి వచ్చిన టెక్నికల్ సమస్య మరోసారి రాకుండా ఆ సంస్థ చర్యలు చేపట్టడం లేదని ఇలా ఎవిధమైన సంపర్కాలు లేకుండా పని చేయడం వల్ల ఈ తంతు కొనసాగుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2018 సంవత్సరానికి ముందు గుడ్ గవర్నెన్స్ ఈ బాధ్యతలు చూసేటప్పుడు ఎస్‌టిఓ, డిటిఓ, ట్రెజరీల్లో బిల్లులు వెంటనే పాస్ అయ్యేవి. 2018 నుంచి ఓ ప్రైవేట్ సంస్థకు బాధ్యతలు అప్పగించినప్పటి నుంచి బిల్లులు పాస్ కావడానికి ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2018 నుంచి బిల్లులు పాస్ కావాలంటే సచివాలయంలోని ఆర్థికశాఖ చుట్టూ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, ప్రజలు తిరగాల్సి వస్తోంది. అప్పటి నుంచి ఆర్థికశాఖలోని కొందరు అధికారులు 4 శాతం కమీషన్ తీసుకొని ఈ బిల్లులను పాస్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈతతంగం అంతా ఆర్థికశాఖలోని ఓ ముఖ్య అధికారి కనుసన్నల్లోనే నడుస్తుందని,ఆయన దగ్గర పనిచేసే కొందరు అధికారులు కమీషన్ పేరుతో కోట్లను దండుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో పనిచేసే ఎస్‌టిఓ, డిటిఓ కార్యాలయాలతో పాటు ట్రెజరీ, ఆర్థికశాఖలో పనిచేసే ఉద్యోగులు, అధికారులు కూడా తమకు రావాల్సిన పిఎఫ్, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బుల కోసం ఆర్థికశాఖలో పనిచేసే కొందరు అధికారుల చుట్టూ తిరగాల్సి రావడం విశేషం. అయితే, ప్రైవేట్ సంస్థకు ఈ బాధ్యతలు అప్పగించడం వల్లే తమకు ఈ దుస్థితి తయారయ్యిందని ఆయా శాఖల్లో పనిచేసే ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకే ఇలాంటి పరిస్థితి ఉంటే మిగతా శాఖల ఉద్యోగులు, అధికారుల దుస్థితి అధ్వాన్నంగా ఉందని వారు వాపోతున్నారు.

2022 నుంచి డేటా బ్యాకప్ లేకుండానే%

%దీంతోపాటు అన్ని శాఖల ఉద్యోగుల, అధికారుల, సిబ్బంది డేటాను ప్రైవేట్ సంస్థ అమెజాన్ క్లౌడ్‌లో భద్రపరుస్తుండడంతో డేటా అంతా ప్రైవేట వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు ఈ సంస్థ నుంచి డేటా బ్యాక్ అప్ తీసుకోవాల్సిన ఆర్థికశాఖ దీని గురించి పట్టించుకోకపోవడం లేదని 2022 నుంచి ఆ డేటాను తీసుకోవడానికి ఆర్థికశాఖ ఆసక్తి చూపడం లేదని, దీంతో ఆర్థికశాఖ వద్ద కూడా 2022 నుంచి డేటా అందుబాటులో లేదని తెలుస్తోంది. కొన్నిసార్లు సదరు ప్రైవేట్ సంస్థ జీతాలు, బిల్లులకు సంబంధించి డైరెక్ట్‌గా టోకెన్లు జారీ చేయడం, పాస్ చేయడంపై ఏజి ఆడిట్ కూడా అభ్యంతరం చెప్పింది. ఇదే విషయాన్ని ప్రభుత్వానికి సైతం ఏజి ఆడిట్ ఫిర్యాదు చేసింది. అసలు టోకెన్ జారీ చేయడం, బిల్లులు పాస్ చేయడం ట్రెజరీ శాఖ చూడాల్సిన బాధ్యతలను ప్రైవేట్ సంస్థ చూడడంపై ఆ శాఖ ఉద్యోగులు ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఇలా ఆర్థికశాఖలో జరుగుతున్న ఈ అవినీతి, కొందరు ఉద్యోగులు కమీషన్ల పేరుతో దండుకున్న వందల కోట్ల రూపాయల గురించి ఈ మధ్య సిఎంఒకు ఆధారాలతో ఫిర్యాదులు అందాయని తెలుస్తోంది.

# రెండు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు

ద్రోణి కారణంగా రాగల రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

-ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో వర్షాలు : వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు చల్లని కబురందించింది. ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లుగా పేర్కొన్నారు. ద్రోణి ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు ఒకటి, రెండు డిగ్రీలు తగ్గే అవకాశం ఉందని వివరించారు.తెలంగాణకు వడగండ్ల వాన సూచన : తెలంగాణలో గత కొద్దిరోజులుగా భానుడు ప్రతాపం చూపించగా శుక్ర, శనివారాల్లో మాత్రం ఎండలు కాస్త తగ్గుముఖం పట్టనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో రానున్న రెండు రోజులపాటు వర్షాలు కురవనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తున్నాయని, కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని అధికారులు వెల్లడించారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే గత పదిరోజుల నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగగా ఎండ వేడిమికి ప్రజలు అల్లాడిపోయారు. రానున్న రెండు రోజులపాటు ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టనున్నట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

# టాలీవుడ్‌కు బెట్టింగ్ షాక్

చేసిన ప్రకటనలపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసిన పోలీసులు వీరు చేసిన ప్రకటనల గురించి వివరాలు తెలుసుకుంటున్నారు. ఆయా సంస్థలు, నటులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిసింది. బెట్టింగ్ యాప్‌లపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రమోట్ చేసిన వారిపై పోలీసులు బిఎన్ఎస్, ఐటి యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.

**తప్పు తెలుసుకున్నా: సినీనటుడు ప్రకాష్ రాజ్**

బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌ను తొమ్మిదేళ్ల క్రితం చేశానని, తప్పు తెలుసుకుని తర్వాత యాడ్‌ను ఆపివేయాలని సంస్థను కోరానని తెలిపారు. కానీ వాళ్లు యాడ్‌ను వేరే సంస్థలకు విక్రయించారని తెలిపారు. 2016లో యాడ్ సంస్థ తన వద్దకు వచ్చారని, చేసిన తర్వాత తప్పు అని కొద్ది నెలల్లోనే తెలుసుకున్నానని తెలిపారు. 2017 తన ఒప్పందాన్ని పొడిగిస్తానని అడిగితే, అంగీకరించలేదని చెప్పానని తెలిపారు. దాని తర్వాత ఏ గేమింగ్ యాప్‌లకు యాడ్స్ చేయలేదని తెలిపారు. తన యాడ్‌ను వాడుకున్న వారికి లీగల్ నోటీసులు పంపానని తెలిపారు. వారు ప్రకటనను ఆపివేశారని, ఇప్పుడు అది ఐయుటికి వచ్చిందని తెలిపారు. తనకు పోలీసుల నుంచి ఎలాంటి సమాచారం రాలేదని, గేమింగ్ యాప్స్‌కు యువత దూరం ఉండాలని, వీటి మాయలో పడి జీవితం కోల్పోవద్దని కోరారు.

**స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు ప్రచారం చేశాడు: విజయ్ దేవరకొండ టీం**

చట్ట ప్రకారం నిర్వహిస్తున్న స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు మాత్రమే విజయ్ దేవర కొండ ప్రచారం నిర్వహించాడని ఆయన టీం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కంపెనీకి చట్టప్రకారం అన్ని అనుమతులు ఉన్నాయని తెలిపారు. ఏ23 అనే సంస్థకు విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేశారని తెలిపారు. కంపెనీతో విజయ్ ఒప్పందం గత ఏడాదే ముగిసిందని, ఇప్పుడు ఆ సంస్థతో విజయ్‌కు ఎలాంటి సంబంధంలేదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఏ సంస్థకు ఆయన ప్రచార కర్తగా లేదని తెలిపారు.

**చట్టబద్దంగా అనుమతి ఉంది: దగ్గుబాటి రానా టీం**

రానా దగ్గుబాటి స్కిల్ బేస్డ్ గేమ్ యాప్‌కు మాత్రమే ప్రమోట్ చేశారని ఆయన టీం ఓ ప్రకటనలో పేర్కొంది. చట్టబద్ధంగా అనుమతించిన వాటికే రానా ఆమోదం తెలిపారని చెప్పారు. ఒప్పందం చేసుకునే ముందు లీగల్ టీం సంస్థకు సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించిందని తెలిపారు. అన్ని విషయాలు పరిశీలించిన తర్వాత ప్రచారానికి ఒప్పుకున్నారని, ప్రకటన గడువు 2017లోనే ముగిసిందని తెలిపారు.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

జరుగుతా యి. పరీక్ష ప్రారంభ సమయానికి మాత్రం 5 నిమిషాలు అదనంగా అంటే ఉదయం 9.35 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్ణయించింది. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండ గా, వారిలో 2,58,895 బాలురు, 2,50,508 బాలికలు ఉన్నారు. పదవ తరగతి పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 పరీక్షా కేంద్రాలు ఏర్పా టు చేశారు. ఈ పరీక్షల కోసం 2650 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 2650 డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం తెలిపింది. విద్యార్థుల కోసం 040 23230942 ఫోన్ నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ట్రాఫిక్ ఇబ్బందుల నేపథ్యంలో విద్యార్థులు ఉదయం 8.30 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల ప్రారంభానికి ఒకటి రెండు రోజుల ముందు పరీక్షా కేంద్రాలను సందర్శించాలని సూచించింది. అన్ని పరీక్షా కేంద్రాలలో ఛీఫ్ సూపరింటెండెంట్ గదిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పది పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 144 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను నియమించారు. పదో తరగతి పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదు. అధికారులు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది ఎవరికీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ అనుమతి ఉండదు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ సంబంధించిన ఎటువంటి పరికరాలు పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదు. హాల్‌టికెట్, ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, షార్ప్‌నర్, ఎరాయిజర్, జామెట్రిక్ పరికరాలతో విద్యార్థులు పరీక్షకు హాజరుకావచ్చు. ఈ పరీక్షల్లో ప్రశ్నాపత్రంలోని ప్రతి పేజీపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించారు. పరీక్ష జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలు మూసివేసేలా అధికారులు చర్యలు చర్యలు తీసుకున్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం

పదో తరగతి పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదు. పరీక్ష విధుల్లో ఉండే అధికారులు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది ఎవరూ సెల్‌ఫోన్లు వాడకూడదని అధికారులు తెలిపారు. పది పరీక్ష విధులు నిర్వహించే ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా ఫోటో గుర్తింపు కార్డు ధరించాలి. పరీక్షల విధులు నిర్వహించే సిబ్బందిని పరీక్ష ముగిసే వరకు బయటకి వెళ్లేందుకు అనుమతించరు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ సంబంధించిన ఎటువంటి పరికరాలు పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదని తెలిపారు.

వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు

పదవ తరగతి వార్షిక పరీక్షల హాల్ టికెట్లను %ఞఞ.ఎంఎ.వత్రీఞుఅన్గుఞ.ప్ర్మీఞ.ఙఞ% వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ.కృష్ణారావు తెలిపారు. హాల్ టికెట్లను డిఇఒల ద్వారా పాఠశాలలకు పంపించామని, ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యార్థులు హాల్ టికెట్లు పొందాలని తెలిపారు. వివిధ కారణాలతో పాఠశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తే విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరుకావచ్చని పేర్కొన్నారు.

విద్యార్థులకు సూచనలు

- సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. ఉదయం 8.30 గంటల సమయానికి పరీక్షా కేంద్రాలకు వెళ్లేలా విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

విద్యార్థులు ఆలస్యంగా కేంద్రాలకు వెళితే హడావిడిగా ఉండి పరీక్షలు సరిగ్గా రాయలేకపోవచ్చు.

%-% విద్యార్థులు హాల్ టికెట్, రైటింగ్‌ప్యాడ్, అవసరమైన పెన్నులు, ఎరాయిజర్,పెన్సిల్ తీసుకెళ్లాలి.

౦ విద్యార్థులకు తమకు కేటాయించిన స్థానంలోనే కూర్చుకోవాలి

౦- ప్రశ్నపత్రంపై విద్యార్థి తన హాల్‌టికెట్ నెంబర్ రాయాలి.

పదో తరగతి పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదు. అధికారులు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది ఎవరికీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ అనుమతి ఉండదు.

- -www.dse.telangana.gov.in వెబ్‌సైట్ డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లతో విద్యార్థులు పరీక్షలకు హాజరుకావచ్చు.

## హనీట్రాప్‌లో 48మంది కర్ణాటక ఎమ్మెల్యేలు

యువతుల్ని ఎరగా వేసి తమకు అవసరమైన సమాచారాన్ని రాబట్టడాన్ని 'హనీట్రాప్'అంటారు. ఇప్పుడీ హనీట్రాప్ వలలో సుమారు 48 మంది ఎమ్మెల్యేలు పడ్డారని ఓ రాష్ట్ర మంత్రి కర్ణాటక అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం రాజకీయ దుమారం రేపుతోంది,. ఇదివరకు ఇద్దరు మంత్రులపై హనీట్రాప్ ప్రయత్నాలు జరిగాయని, పిడబ్ల్యుడి మంత్రి సతీష్ జార్కిహోళి అసెంబ్లీలో వెల్లడించారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌ల్లో వారి అశ్లీల వీడియోలు ఉన్నాయని తెలిపారు. అధికార పక్షం సహా విపక్షానికి చెందిన వారూ ఈ బాధితుల్లో ఉన్నారని వివరించారు. అంతేకాదు ముఖ్యమంత్రి సిద్ద రామయ్య సన్నిహితుడు, కర్ణాటక సహకార మంత్రి కేఎన్ రాజన్నపై రెండు సార్లు హనీట్రాప్ జరిగిందని, ఇదే అంశంపై రాష్ట్రహోంశాఖ విచారణ ప్రారంభించిందని తెలిపారు. గత 20 ఏళ్లుగా నేతల్ని హనీట్రాప్ లోకి దించడం పరిపాటిగా మారింది. ఈ తరహా రాజకీయాలు చేయకూడదు. కొంతమంది వ్యక్తులు రాజకీయ ప్రయోజనాల కోసం హనీట్రాప్ చేస్తున్నారు.

ఇది ఇంతటితో ఆగిపోవాలన్నారు. హనీట్రాప్‌పై మంత్రి కెఎన్ రాజన్న మాట్లాడుతూ కనీసం 48 మంది ఎమ్మెల్యేలు హనీట్రాప్‌లో పడ్డారని అభిప్రాయం వెలిబుచ్చారు. ఇది కొత్త విషయం కాదు. వారిలో చాలామంది హైకోర్టులో స్టే తెచ్చుకున్నారు. ఇప్పుడు నాపైనా ప్రయత్నాలు వచ్చింది. ఇదే అంశంపై ఫిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. హనీట్రాప్ సూత్రధారులు , పాత్రధారులెవరో తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం ఈ అంశంపై దుమారం చెలరేగింది. విచారణ చేపట్టాలని కాంగ్రెస్, బీజేపీ నేతలు పట్టుబడుతున్నారు. ఇప్పటికే హనీట్రాప్‌పై కర్ణాటక ప్రభుత్వం విచారణ ప్రారంభించింది. ఇంతకు ముందు బుధవారం బీజేపీ ఎమ్మెల్సీ ఎన్ సునీల్ కుమార్ కొంతమంది రాష్ట్ర మంత్రులు,నాయకులు హనీట్రాప్‌లో చిక్కుకున్నారని వదంతులు వ్యాపిస్తున్నాయి, ఈ వదంతులపై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్నికోరిన తరువాత ఈ వ్యవహారం బయటపడింది. కాంగ్రెస్‌లో వర్గాల మధ్య ఆధిపత్య పోరు మొదలైన నాటి నుంచి హనీట్రాప్ వ్యవహారాలు తెరపైకి వస్తున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కూడా ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేశానని రాజన్న చెప్పారు.

సత్యమేవ జయతే



## వైద్య శిబిరం ఏర్పాటు



సత్యమేవ జయతే ఆరోగ్యమే మహాభాగ్యం మల్లేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తరఫున వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనీ వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది మరియు అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎవరు కూడా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని , అత్యవసర సమయంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సుకీర్తన, ఏఎన్ఎం సుమతి, సూపర్వైజర్ దీవన , ఆశ వర్కర్స్, జిల్లా ఆసుపత్రి డి ఎస్ ఆర్ సి సురేష్ బాబు, కొండాపూర్ హెల్త్ ఆఫీసర్ లక్ష్మణ్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్స్ అనుదీప్, సంపూర్ణ సురక్ష మేనేజర్, మరియు ఆర్డబ్ల్యూఎస్, టి ఏ స్టాఫ్, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు, పంచాయతి కార్యదర్శి కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో మరో ముందడుగు %-%

## ఆవుల రాజిరెడ్డి గారి చేతుల మీదుగా

## ₹4,50,000 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.


సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఆవుల రాజన్న!!

JeevMark Concepts 9177203313

నర్సాపూర్ పట్టణంలోని ARR క్యాంపు కార్యాలయంలో నర్సాపూర్ మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా మంజూరైన ₹4,50,000 విలువగల చెక్కులను అందించిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి గారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** నర్సాపూర్ పట్టణంలోని %ూ==% క్యాంపు కార్యాలయంలో నర్సాపూర్ మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) నుండి మంజూరైన ₹4,50,000 విలువైన చెక్కులను అందజేశారు తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి,నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు.

ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ప్రభుత్వ సహాయం అందించేందుకు తీసుకున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించేందుకు ఆవుల రాజిరెడ్డి గారు నిరంతరం కృషి చేస్తున్నారు.
ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజల కష్టాలను తీర్చేందుకు, ప్రభుత్వ పథకాలను మరింత వేగంగా అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు,స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతు హరీష్ అన్న ప్రజల కోసం

## నిరంతరం పోరాడే నాయకుడు హరీష్ అన్న



**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** ప్రశ్నించే గొంతుక హరీష్ రావు గారిని అణిచివేయలని చూసిన సీఎం రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది ..లి

☞ ప్రజల కొరకు నిరంతరం పోరాడే నాయకుడిని అణిచివేయలనే కపట బుద్ధి ఇక కట్టి పెట్టు హరీష్ రావు గారి చిట్టచివరి బొటన వేలు వెంట్రుక కూడా పీకాలేరు అని ఇప్పటికైనా తెలుసుకుంటే బాగుంటది

☞ రేవంత్ రెడ్డి కి కంటిలో నులుసు లా మారి ఓపతిరోజూ ప్రభుత్వాన్ని అడిగి కడుగుతున్న హరీష్ రావు గారి పై ఈ ప్రభుత్వం సీఎం అక్రమంగా పెట్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని హై కోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యింది

☞ ఉద్యమకారుడు ప్రజా నాయకుడు హరీష్ రావు గారిని ఎంత అణిచివేయాలని చూస్తే, ఆయన అంత ఎత్తుకు ఎదుగుతారు తప్పు, ప్రజల కోసం పోరాటం చేయడంలో రాజీ పడరు. మీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసుకు అస్సలు భయపడరు

☞ హరీష్ రావు గారు మీకు ప్రజాక్షేత్రంలో గోరి కట్టుడు ఖాయం ఇక కాస్కో రేవంత్

మన్సూర్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు, మెదక్

# మెదక్ లో ఫేక్ బాబా అరెస్ట్

### పూజల పేరుతో మహిళలపై అఘాయిత్యాలు

### మత్తు నీళ్ళిచ్చి సెల్ ఫోన్ లో న్యూడ్ వీడియోలు

### తీసి బ్లాక్ మెయిల్

### దొంగ జ్యోతిష్యుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### వివరాలు వెల్లడించిన జిల్లా

### ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



మెదక్ మహిళల ఆరోగ్య సమస్యలు తీరుస్తానని.. కుటుంబ సమస్యలు మంత్రాలతో మాయం చేస్తానని నమ్మించి మహిళలకు మత్తు మందు ఇచ్చి శారీరకంగా వాడుకుని వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేసిన దొంగ జ్యోతిష్యుడిని మెదక్ జిల్లా పోలీసులు పట్టుకుని అరెస్టు చేసి గురువారం రిమాండ్ కు తరలించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అనుపురం గ్రామానికి చెందిన బుడగ జంగం బొమ్మెర బాపు స్వామి అలియాస్ శివ స్వామి జ్యోతిష్యం చెబుతూ ఆరోగ్యం మెరుగు పేరిట పలు పూజలు చేస్తుండేవాడు. మెదక్ జిల్లాతో పాటు పలు ప్రాంతాల్లో తిరుగుతూ వేములవాడకు చెందిన జ్యోతిష్యం శివ స్వామి పేరిట విజిటింగ్ కార్డు పంచుతూ సంచరిస్తున్నాడు. ఎక్కడైనా అందంగా ఉన్న మహిళలు వస్తే వారికి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకొని పూజలు చేయాలని చెప్పేవాడు. నిమ్మ కాయ, పసుపు, కుంకుమ వాసనలు చూపిస్తూ నీటిలో నిద్ర మాత్రలు కలిపి తాగించేవాడు. సదరు మహిళ స్పృహ కోల్పోయిన తర్వాత ఆమెను శారీరకంగా అనుభవించి మొబైల్ లో వీడియోలు తీసుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత మహిళలకు ఫోన్ చేసి నగ్నంగా ఉన్న వీడియోలు ఉన్న విషయం చెప్పి బ్లాక్ మెయిల్ చేసే వాడు. దీనితో మహిళల ఆర్థిక స్తోమతను బట్టి వేల నుంచి లక్షలు డిమాండ్ చేసి వసూల్ చేశాడు. మెదక్, నర్సాపూర్, తూప్రాన్ తదితర ప్రాంతాల్లో ఇతర జిల్లాల్లో కూడా ఇదే విధంగా జ్యోతిష్యం పేరుతో వసూలు చేసిన చరిత స్వామికి ఉన్నట్టు గుర్తించారు. వందలాది విజిటింగ్ కార్డులు ప్రింటింగ్ చేసి మహిళలను బ్లాక్ మెయిల్ చేస్తూ నిందితుడు జల్సాలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అధునాతన ఐ ఫోన్, కార్లు వినియోగం లాంటి రాజభోగాలు అనుభవిస్తున్నాడు. బాపు స్వామి చేస్తున్న బ్లాక్ మెయిల్ వ్యవహారం బాధితుల నుంచి పోలీసులకు రావడంతో నిఘా పెట్టి నర్సాపూర్ లో స్వామిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ జరిపి అతని మొబైల్ ఫోన్ లో మహిళల నగ్న వీడియోలు, బ్లాక్ మెయిల్ చేసి వసూల్ చేసి ఆన్ లైన్ వివరాలను పోలీసులు గుర్తించారు. అతడి వద్ద మంత్రాలకు సంబంధించిన సామాగ్రితో పాటు షర్న కోల, పసుపు, కుంకుమ, గజ్జెలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జ్యోతిష్యం పేరిట వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ చెప్పారు. ఏడవ తరగతి చదివిన స్వామి లాంటి వారు ఆరోగ్యం ఎలా బాగు చేస్తాడని గుర్తించాలన్నారు. మంత్రాలు, జ్యోతిష్యం లాంటివి నమ్మి మోసపోవద్దని, ఎలాంటి వారు గ్రామాలకు వస్తే పోలీసులకు సంచారం ఇవ్వాలని కోరారు. నర్సాపూర్ జాన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్ తదితరులు ఉన్నారు

## ఎపిటోరియా ఫార్మా యూనిట్ -1అక్రమ నిర్మాణాలపై అధికారుల తనిఖీలు..





సత్యమేవ జయతే/హత్నూర:హత్నూర మండల పరిధిలోని బొర్పట్ల గ్రామ శివారులోని గల ఏపీటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ (అరబిందో ఫార్మా) యూనిట్-1 పరిశ్రమ యజమాన్యం అనుమతులు లేకుండా కొత్తగా నిర్మిస్తున్న శ్రీ సాయి ప్యాకేజ్ పరిశ్రమలు భవన నిర్మాణాలు పనులు చేపడుతున్నారని గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, గురువారం జిల్లా పంచాయతీ అధికారులు డి ఎల్ పి ఓ అధికారి అనిత అకస్మాత్తులు తనిఖీలు చేపట్టారు, ఈ తనిఖీల్లో మండల ఎం పి ఓ యూసుఫ్ ఖాన్, పంచాయత్ కార్యదర్శి రాకేష్ కుమార్ ను అడిగి విషయాలు తెలుసుకున్నారు, అదేవిధంగా పరిశ్రమ యజమాన్యం గ్రామ పంచాయతీకి చెందిన రోడ్డును ఆక్రమించి ఫుట్ పాత్ కబ్జా చేశారని గ్రామస్తులు అధికారులకు తెలియజేశారు,కాగా పరిశ్రమ వెనుక భాగంలో ఉన్న కంసాన్ కుంట, నేరేటీ కుంట, లను ఆక్రమించి నిర్మాణ పనులను జరుపుతున్నారని గ్రామస్తులు తెలిపారు, వెంటనే ఆక్రమించుకున్న స్థలంలో నిర్మాణ పనులను నిలిపివేసి కంసాన్ కుంట నేరేటి కుంట రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి కుంటలను కాపాడాలని అధికారులకు తలారి మల్లేశం, పి శ్రీశైలం, ఎం ఆంజనేయులు కోరారు.

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ..

### 8 మంది పై కేసు నమోదు.

### రెడ్డి ఖానాపూర్ లో పోలీస్ పికెటింగ్...

### హత్నూర ఎస్ఐ సుభాష్...



**సత్యమేవ జయతే/హత్నూర:**రెండు కుటుంబాల మధ్య స్థల వివాదంలో గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ దారి తీసింది. ఈ ఘర్షణలో 8 మందిపై కేసు నమోదు చేసినట్లు హత్నూర ఎస్ఐ సుభాష్ తెలిపారు, ఎస్ఐ సుభాష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని రెడ్డి ఖానాపూర్ గ్రామంలో కుమ్మరి బాలయ్య అనే వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం ఇసుక , డస్ట్, మెటీరియల్లు మచ్కూరి కృష్ణ స్థలంలో పోసుకోవడం కోసం అడగగా ఇద్దరి మధ్య సమన్వయం తో ఇసుక ,డస్ట్, నూ కుమ్మరి బాలయ్య, మస్కూరి కృష్ణ స్థలంలో వేశాడు , ఇద్దరు బాగానే ఉండగా , అంతలోనే వారి మధ్య మనస్పర్ధాలు రావడంతో మచ్కూరి కృష్ణ, తన స్థలంలో వేసిన ఇసుక డస్ట్ వెంటనే తీసేయాలని కుమ్మరి బాలయ్య కు తెలిపాడు, అంతలో బాలయ్య కుమారుడు కుమ్మరి ప్రశాంత్ వచ్చి మచ్కూరి కృష్ణను ఇప్పటి ఇప్పుడే ఇసుకను డస్ట్ తీయలేక పోతామని కొద్ది సమయం కావాలని కృష్ణను అడిగాడు. దీంతో మచ్కూరి కృష్ణ నిరాకరించడంతో కుమ్మరి ప్రశాంత్ మస్కూరి కృష్ణకు ఒకరికి ఒకరు పై మాటలు పెంచుకోవడంతో ఘర్షణకు పాల్పడ్డారు, ఇద్దరు కలిసి తీవ్ర దాడులు చేసుకున్నారు, దీంతో గ్రామంలోని 100 కాల్ సహాయంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గ్రామానికి వెళ్లి ఇద్దరికీ పోలీసులు నచ్చ చెప్పారు. దీంతో గొడవ సర్దుమన్నంగా మరుసటి రోజు కుమ్మరి ప్రశాంత్ మస్కూరి కృష్ణ మళ్లీ గొడవకు దిగారు. దీంతో ఇద్దరి మధ్య గొడవ పెరిగి ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసిందని పోలీసులు తెలిపారు. కాగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు. ఘర్షణలకు పాల్పడిన 8 మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు,

## నూతన్ బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు

సత్యమేవజయతేబినారాయణఖేడ్మనూర్ మండల పరిధిలోని గట్టు లింగంపల్లి గ్రామం లో ఈరోజు నూతన్ బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గట్టు లింగంపల్లి నుండి బోరంచ వయా దుదగొండ,రుద్రారం వరకు పిఎమ్ జియస్ వై నిధుల ద్వారా 3కోట్ల 50లక్షల రూపాయలతో నూతన బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవ రెడ్డి అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో దివంగత నాయకులు పట్లోళ్ల కిష్టారెడ్డి మాజీ శాసనసభ్యులు ఉన్నప్పుడు ఈ రోడ్డును వేయడం జరిగింది గత పది సంవత్సరాల నుండి ఈ రోడ్డును పట్టించుకున్న నాయకుడే లేరు కానీ మీరు ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మా గ్రామానికి రోడ్డు మంజూరు చేసినందుకు మా గ్రామాల తరఫున మీకు ఎప్పుడు రుణపడి ఉంటామని ఎమ్మెల్యేకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మాజీ సర్పంచులు, రాజు, బ్రహ్మానందరెడ్డి, ఖేడ్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పాటిల్ , చందు పాటిల్,అనిల్ పాటిల్, నర్సింహ గౌడ్,విఠల్ రెడ్డి,అరుణ్ కుమార్,మల్లేష్ దుదగొండ గ్రామ ప్రజలు, పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నూతన్ బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు




సత్యమేవజయతేబినారాయణఖేడ్మనూర్ మండల పరిధిలోని గట్టు లింగంపల్లి గ్రామం లో ఈరోజు నూతన్ బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గట్టు లింగంపల్లి నుండి బోరంచ వయా దుదగొండ,రుద్రారం వరకు పిఎమ్ జియస్ వై నిధుల ద్వారా 3కోట్ల 50లక్షల రూపాయలతో నూతన బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవ రెడ్డి అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో దివంగత నాయకులు పట్లోళ్ల కిష్టారెడ్డి మాజీ శాసనసభ్యులు ఉన్నప్పుడు ఈ రోడ్డును వేయడం జరిగింది గత పది సంవత్సరాల నుండి ఈ రోడ్డును పట్టించుకున్న నాయకుడే లేరు కానీ మీరు ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మా గ్రామానికి రోడ్డు మంజూరు చేసినందుకు మా గ్రామాల తరఫున మీకు ఎప్పుడు రుణపడి ఉంటామని ఎమ్మెల్యేకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మాజీ సర్పంచులు, రాజు, బ్రహ్మానందరెడ్డి, ఖేడ్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పాటిల్ , చందు పాటిల్,అనిల్ పాటిల్, నర్సింహ గౌడ్,విఠల్ రెడ్డి,అరుణ్ కుమార్,మల్లేష్ దుదగొండ గ్రామ ప్రజలు, పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సిఎంఆర్ఎఫ్ మరియు కళ్యాణ లక్ష్మి షాదిముభారక్ చెక్కులను పంపిణీ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు




సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రోజు నారాయణఖేడ్,మనూర్,నాగల్ గిద్ద, కల్హేర్,సిర్గాపూర్, శంకరంపేట్, కంగ్టి,నిజాంపేట్ మండలకు సంబంధించిన పలు గ్రామాలలోని సీఎంఆర్ఎఫ్ మొత్తం చెక్కులు 155 మరియు కళ్యాణ లక్ష్మి %ఴ% షాదీముబారక్ మొత్తం చెక్కులు 173 మంది లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మా ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క పేదవానికి ప్రతి ఒక్క సంక్షేమ పథకం అందివ్వడంమే మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం, మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బీసీ కులగణన మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మా ప్రభుత్వం ఆమోదించడం జరిగింది, భారతదేశంలోనే ఏ రాష్ట్రం మరియు ఏ ప్రభుత్వం చేయని ఒక ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకొని బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో బీసీ కులగననా మరియు ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించడం జరిగింది ,

ఇండ్లు లేని ప్రతి పేదవాడికి మరియు స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలతో మా ప్రభుత్వం ఇళ్లను ఇవ్వడం జరుగుతుందనీ ఎమ్మెల్యేఅన్నారు, అలాగే యువ వికాసం పథకం ద్వారా ప్రతి ఒక్క పేద విద్యార్థులకు నాలుగు లక్షల రూపాయలతో కూడిన డబ్బులను బ్యాంకుల ద్వారా కొంత మొత్తం రాయితీతో నిరుద్యోగులకు ప్రభుత్వం ద్వారా ఇవ్వడం జరుగుతుంది,

గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన వారు చేసిన అప్పుల వలన కొన్ని పథకాలకు ఇబ్బంది కలుగుతుంది కానీ మా ప్రభుత్వం ఏదో విధంగా వారు చేసిన అప్పులను తీర్చుకుంటూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు, రాబోయే రోజులలో కూడా మరిన్ని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించి మా ఈ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే అన్నారు, ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు తదితర మండల ప్రజా ప్రతినిధులు మరియు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అది వాసి కాంగ్రెస్ సమ్మేళనానికి వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..






సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అనంతగిరి లోని హరిత రిసార్ట్ లో జరుగుతున్న మూడు రోజుల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ గిరిజనులు అని రంగా లో ముందుకు పోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్. వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి గిరిజన నాయకులు అధికారులు పాల్గొన్నారు..

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్పట్టణంలోని మధు కాలనీ మదర్సాలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా వికారాబాద్ పట్టణానికి చెందిన మైనారిటీ నాయకుడు కరీం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు ముందుగా ప్రార్ధనలలో పాల్గొని అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి ఈరోజు ఉపవాస దీక్షను విరమింపచేసారు. వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లింలు ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



## సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన స్టేట్ లెవెల్ అబ్జర్వర్ శ్రీమతి ఉషారా




సత్యేమేవ జేయతే న్యూస్/ నర్సాపూర్ఈ రోజు నర్సాపూర్ పట్టణం లో గల 10 వ తరగతి పరిక్షా కేంద్రాలను స్టేట్ లెవెల్ అబ్జర్వర్ శ్రీమతి ఉషారాణి గారు సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా సెంట్ డాన్ బస్కో హై స్కూల్ లో పరీక్షా గదులను , %జజ% కెమెరా పనితీరు, ఏర్పాట్లను పరిశీలించారు. పాఠశాల %ఎవీ% గారికి తగు ఆదేశాలు చేశారు.ఈ కార్యక్రమం లో నర్సాపూర్ మండల విద్యాధికారి తారాసింగ్ గారు,శివంపేట్ మండల విద్యాధికారి బుచ్చా నాయక్ గారు,పాఠశాల %ఎవీ% మేఘన గారు,కాంప్లెక్స్ %జవ్రా% నరసింహ చారి గార్లు ఉన్నారు.

## నూతన ఆర్ఓ మిని వాటర్ ట్యాంక్ ని ప్రారంభించిన ఖేడ్ ఎమ్మెల్యే




సత్యమేవజయతేబినారాయణఖేడ్శంకరంపేట్ మండల కేంద్ర పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈరోజు నూతన ఆర్ఓ మిని వాటర్ ట్యాంక్ ను నీలకంటి దుర్గ ప్రసాద్ మరియు ఇన్వెటర్ ను సత్యనారాయణ తాజా మాజీ సర్పంచ్ డొనేట్ చేసిన సందర్భంగా వాటిని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజం లో ఇలాంటి సేవ కార్యక్రమలలో సహాయం చేసి ఎంతో మందికి ఎంతో కొంత సహాయం చేసిన వారవుతం అని ఎమ్మెల్యే అన్నారు ఇలాంటి సేవ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ముందుకొచ్చి వారికి తోచిన విధంగా సహాయం చేసి వారి మంచి మనసును చాటుకోవాలని ఎమ్మెల్యే సూచించారు అనంతరం ఆసుపత్రి ఆవరణలో తిరిగి రోగుల దగ్గరకు వెళ్లి వారి ఆరోగ్య చాలను అడిగి వారికి వైద్యం ఎలా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట్ మండలం ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు మాజీ, ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు ఆసుపత్రి వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు

## కొప్పుల హరీశ్వర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



సత్య మేవ జయతె వికారాబాద్ జిల్లాపరిగి మండలం లక్నాపూర్ గ్రామానికి చెందిన సుంకరి శ్రీనివాస్ గారి కుమార్తె సుంకరి శ్రీలక్ష్మి గారు కామినేని మెడికల్ కళాశాల యందు ఉచిత %ఎఎంం% సీటును సాధించారు. వారికి ట్యూషన్ ఫీజు నిమిత్తమై అవసరమైన 50 వేల(50,000)రూపాయలను కొప్పుల హరీశ్వర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి గారు పేద విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ గారు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ గారు మండల అధ్యక్షులు ఆంజనేయులు గారు సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాజీ ఎంపిటిసి మాణిక్యం మాజీ కౌన్సిలర్ కృష్ణ గారు విజయ్ కృష్ణ సంతోష్ పాల్గొన్నారు

సత్యమేవ జయతే

శుక్రవారం 21 మార్చి 2025

## పరిగి 14వ వార్డులో నూతన ట్రాన్స్ఫార్మర్ పనులు ప్రారంభం.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. గురువారం పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో నూతనంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు పనులు ప్రారంభమైయ్యాయి. ఈ పనులు జరుగుతున్న స్థలం ను 14 మాజీ కౌన్సిలర్ సమీనా బేగం మీర్ తాహేర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నూతన ట్రాన్స్ పరం ఏర్పాటుకు గతంలో పాలక మండలి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తద్వారా కాలనీ ట్రాన్స్ పరం కొరకు మంజూరు కావడంతో నేడు స్థల పరిశీలన జరిగి పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తో పాటు పాండురంగం, మనయ్య, లింగం, నరేష్, కదీర్, అలీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సాధించింది తక్కువ సాధించవలసింది ఇంకా ఎంతో ఉంది



వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ సంస్కృతిక శాఖ ప్రెసిడెంట్ నర్సింలను ఎంపిక చేశారు వికారాబాద్ జిల్లా ప్రెసిడెంట్ ఎంపిక చేయడం పట్ల జిల్లా ప్రెసిడెంట్ కు రాష్ట్ర సాంస్కృతిక ఆయన కృతజ్ఞతలు తెలిపారు సంక్షేమం కోసం పాటుపడతానని తెలిపారు తాను సాధించిన విజయాలు తక్కువ సాధించవలసినవి ఇంకా ఎంతో ఉన్నాయి అంటూ ఆయన తెలిపారు అన్ని వర్గాలకు ప్రజలకు సమాన న్యాయం చేకూరుస్తానని ఆయన తెలిపారు తదుపరి ప్రతి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ కమిటీలు తయారు చేయడానికి సిద్ధంగా ఉన్నాను అంటూ వికారాబాద్ జిల్లా ప్రెసిడెంట్ కె నరసింహులు గారు ఈ సందర్భంగా తెలిపారు అదేవిధంగా పార్టీకి పాటుపడి ఉంటానని తెలిపారు న్యాయం చేకూరుస్తానని కే నరసింలు గారు తెలియజేయడం జరిగింది

## వి ఆర్ ఏ వారసులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గారికి మెమొరండం వచ్చిన వీఆర్ఏ, లు సిఐటియూ నాయకులు.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా కేంద్రంనికి వచ్చిన రాష్ట్ర శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ గారికి వీఆర్ఏలు సమస్యలతో కుడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం జేఏసీ జిల్లా కార్యదర్శి సంగమేష్ సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ లు మాట్లాడుతూ గ్రామంలో గత 80 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తు చనిపోయిన వారసులకు, వయసు పైబడిన వారసులకు ఉద్యోగలు ఇస్తామని మాట ఇచ్చారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో ఉన్న పాలక వర్గము. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేకసార్లు మాట ఇచ్చారు. ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వీఆర్ఏ వారసుల సమస్యలపై చర్చించి జీవో విడుదల చేసి వెంటనే వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, నేటికీ వారసులు డ్యూటీ లు చేస్తున్నారు వికారాబాద్ జిల్లాలో 200 మంది %ఎ=ూ% వారసులు ఉన్నారు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో %ఎ=ూ% నాయకులు శ్రీనివాస్ గోపాల్ 20మంది కార్యకర్తలు పాల్గొన్నారు

వికారాబాద్ టౌన్ సపాయిలు గత మూడు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు ఒక్కసారి వాళ్ళ పరిస్థితి అర్థం చేసుకొని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమా లేదా రాజకీయ అధికారులద గవర్నమెంట్ డ్యూటీలో ఉన్న ప్రతి ఒక్కరికి ఒకటో తారీకు కల్లా జీతాలు పడతాయి కానీ సపాయి వాళ్లయి ఎ మాత్రము పట్టించుకోవడం లేదు మూడు నెలల నుంచి ఏమి ఎలా ఉంటున్నారు ఎలా బతుకుతున్నారు ఒక్కసారి గమనించవలసిందిగా కోరుకుంటున్నాం వీటి పైన పైన చర్య కఠినంగా తీసుకోవాలని సపాయిల జీతాలపై కఠినంగా చర్యలు తీసుకుంటారని జీతాలను వెంబడే వేస్తారని మనవి వీటి పైన వెంబడే వికారాబాద్ జిల్లా ఎమ్మెల్యే అయినటువంటి గడ్డం ప్రసాద్ గారు చర్య తీసుకోవాలని కోరుకుంటున్నాము

## గురుకులాల్లో ఆగని ఫుడ్ పాయిజన్ ఘటనలు



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లాలోని గురుకుల హాస్టల్లో ఫుడ్ పాయిజన్, 23 మంది విద్యార్థులకు అస్వస్థత నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోటయ్య క్యాంపస్ లోని ఎస్సీ సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో 23 మంది విద్యార్దులు అస్వస్థతకు గురయ్యారు బుధవారం ఉదయం హాస్టల్లో పప్పు అన్నం తిన్న విద్యార్దులు, ఉదయం 11 గంటలకు వాంతులు చేసుకున్నారు, వెంటనే వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీలో గురుకులాల పిల్లలను అద్భుతంగా చూసుకుంటున్నాము అని చెప్పిన మాటలు అన్నీ ఉత్తి మాటలే అని, క్షేత్ర స్థాయిలో పరిస్థితి దారుణంగా ఉందని విద్యార్థుల తల్లితండ్రులు విమర్శిస్తున్నారు.

# భట్టుపల్లి క్రికెట్ టోర్నమెంట్

భట్టుపల్లి క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం
సత్యమేవ జయతే - సిర్పూర్ కాగజ్ నగర్
కాగజ్ నగర్ మండలం, భట్టుపల్లిలో ఈ రోజు (20-03-2025) క్రికెట్ టోర్నమెంట్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆద్వర్యంలో విజయవంతంగా ముగిసింది.
ఈ కార్యక్రమంలో నియోజకర్గం కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావ్ గారు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో , డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి గురుంచి శ్యామ్ రావ్ గారు క్రీడాకారులతో ప్రసంగిస్తూ, క్రీడలను ఎప్పుడూ ముందుంచి ప్రోత్సహిస్తామని తెలిపారు.
ఈ సందర్భంగా, ఆర్ఎస్పీ సార్ గారు టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతిగా ₹25,000 ప్రోత్సాహక రూపాయలు అందజేసినట్లు ప్రకటించారు. ఈ టోర్నమెంట్ ద్వారా యువతలో క్రీడా అభిరుచిని పెంపొందించడం, వారి ప్రతిభను ముందుకు తీసుకురావడం తమ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమం సఫలంగా నిర్వహించడానికి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్ విజేతలకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేసే కార్యక్రమం సంప్రదాయంగా ముగడింది.
ఈ క్రికెట్ టోర్నమెంట్ స్థానిక యువతలో ఉత్సాహాన్ని మరింత



పెంచిందని స్థానికులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆవుల రాజ్కుమార్, కో కన్వీనర్ పార్వతి అంజన్న
నాయకులు పిప్పిరే చరణ్ దాస్,
జిల్లా రాగులయ్య, నాస్పూరి సత్తన్న, చిలుక శేఖర్, ముంజం లింగయ్య, గొనస.రవి, అదే రాజు, రామిళ్ళ రమేశ్, గోమాస రవి గార్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ పూర్తిగా మోసపూరితమైనది!

## కొంకటి శేఖర్ బీఆర్ఎస్ పార్టీ నాయాకులు చొప్పదండి అసెంబ్లీ

సత్యమేవ జయతే - చొప్పదండి చొప్పదండి : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ను పరిశీలిస్తే.. డొల్ల అని తేలిపోయిందని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కొంకటి శేఖర్ విమర్శించారు. బడ్జెట్ తీరును విశ్లేషిస్తే.. అబద్ధాలు.. అంకెల గారడీ.. 6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని, మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోందని తెలిపారు.
ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని, అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ను సాధనంగా చేసుకోవడం సిగ్గు చేటన్నారు. - 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందన్నారు.
- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు బడ్జెట్లో గొప్పలు చెప్పిన సర్కార్.. అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు.
- మహిళలకు రూ.2,500, తులం బంగారం, స్కూటీ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ గత బడ్జెట్ లోనూ, ఈ బడ్జెట్లోనూ నయాపైసా కేటాయించలేదన్నారు.
- 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భ్రుతిపై బడ్జెట్లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు అని తెలిపారు. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదని, వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసిందని అన్నారు. బడ్జెట్ కేటాయింపులకు, ఆచరణకు అసలు పొంతనే లేదన్నారు.



- గత(2024-25) ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు కూడా ఖర్చయినా దాఖలాల్లేవని తెలిపారు.- అబద్దాల్లో, అంకెల్లో.. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయిందని విమర్శించారు.
- గత బడ్జెటట్లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు.. అని పేర్కొన్నారు. - విద్య, వైద్య రంగాల కేటాయింపులు దారణమని, రైతుకిచ్చిన హామీలన్నీ ఉత్తముచ్చటేనని విమర్శించారు.
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకువచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని డిమాండ్ చేశారు.
- కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతో పాటు కాంగ్రెస్ సర్కార్ గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

## మరణం గురించి స్టీఫెన్ హాకింగ్ మాటల్లో..




సత్యమేవ జయతే - జీవిత కథలు "మరణం తర్వాత జీవితం లేదు. స్వర్గం అనేదొక కట్టుకథ. మరణం తర్వాత జీవితం, స్వర్గం , నరకం వంటివేమీ లేవు. ఇవన్నీ మృత్యువు అంటే భయపడేవారి కోసం అల్లిన కట్టుకథలు. మనిషి మెదడు కూడా కంప్యూటర్ వంటిదే. విడిభాగాలు పాడైన తర్వాత కంప్యూటర్ పని చేయటం ఆగిపోయినట్టే మెదడు ఆగిపోతుంది. ఒక్కసారి మెదడు నిలిచిపోయిన తర్వాత ఏమీ ఉండదు. కన్నుమూసేలోపే మనకున్న శక్తిసామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ మంచి జీవితం గడపాలి. మనం చేసే పనులు అత్యున్నతంగా ఉండటానికి కృషి చేయాలి. 49 ఏళ్లుగా మరణం నాకు అత్యంత సమీపంలోనే ఉంటోంది. అయినప్పటికీ నేను మృత్యువుకు భయపడటం లేదు. త్వరగా మరణించాలని నేను భావించటం లేదు. నేను కన్నుమూసేలోపు చేయాల్సిన పనులు ఎన్నెన్నో ఉన్నాయి'.....

## వరుసగా 4 రోజులు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి.




- ఈనెల 22 (నాలుగో శనివారం) 23 (ఆదివారం) 24, 25 బ్యాంకుల సమ్మె.. సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు. విఫలమవడంతో బ్యాంక్ యూనియన్లు సమ్మెకు పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుంది ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులతో పాటు ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 (సోమ, మంగళవారం) బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది..

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన చల్మెడ



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : కోనరావుపేట మండలం ధర్మారం సింగిల్ విండో డైరెక్టర్ పొట్లపల్లి సత్యనారాయణ గారి అమ్మ-నాన్న లైన పొట్లపల్లి రాజేశ్వర్ రావు- వజ్రమ్మ గార్ల స్మారకార్థం ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందించడమే కాకుండా యువత ప్రతిభను వెలికి తీసే విధంగా దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులను ముందుగా పరిచయం చేసుకొని వారికి టోర్నమెంట్ లో బాగా రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు దేవయ్య, సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు, బండ నరసయ్య, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకుమార్, గోపు పరశురామ్, అక్కరాజు శ్రీనివాస్, వరుణ్, గంగాధర, వంశి, మల్లేష్, శ్రీనివాస్, రాజు,గోపాలరావు, శివతేజ తదితరులు ఉన్నారు...

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్జి



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : వేములవాడ కోర్టులో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షిదారుల దాహార్తించడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన న్యాయవాదుల సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గోగికారి శ్రీనివాస్, పెంట రాజు, నక్క దివాకర్, బీమా మహేష్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, రేగుల రాజ్ కుమార్, బొడ్డు గంగరాజు, బొజ్జ మహేందర్, మహేష్, నాగేంద్రబాబు, మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ సుజాత తదితరులున్నారు...

# రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారింది : కేటీఆర్

సత్యమేవ జయతే - సూర్యాపేట

సూర్యాపేట : ఇవాళ తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండుతున్నాయి అంటే కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారిందని పేర్కొన్నారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రైతులకు రావాల్సిన 37 వేల కోట్ల రూపాయలు ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖర్గే ఖాతాల్లో టింగు టింగు మనీ పడుతున్నాయి. కేసీఆర్ కాంగ్రెస్ సన్నాసులను నమ్మితే రైతుబంధుకి రామ్ రామ్ అయితదని ముందే చెప్పిండు. అదే ఇవాళ జరిగింది. నీళ్ల మంత్రి నల్లగొండలోనే ఉన్నా చుక్కనీరు తేలేకపోతున్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడు అని కేటీఆర్ విమర్శించారు.

అధికారం మాత్రమే పోయింది ప్రజల్లో అభిమానం మాత్రం అలాగే ఉంది. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది గాడిదని చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. అట్లనే కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చింది. కేసీఆర్ ఉన్నప్పుడు వచ్చిన నీళ్లు కాంగ్రెస్ ఉన్నప్పుడు ఎందుకు రావడం లేదని అడిగితే ఏ ఒక్క కాంగ్రెస్ నేత సమాధానం చెప్పడం లేదు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి నీళ్ళు రాకపోతే మరిప్పుడు కాంగ్రెస్ కట్టిన ఎస్సారెస్పీ నుంచి నీళ్లు ఎందుకు రావడం లేదు. కేసీఆర్ మీద ఉన్న గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ చిన్న పర్రెను రిపేరు చేయించకుండా గోదావరి నీళ్లను ఆంధ్రకు వదిలేస్తున్నారు. కృష్ణానదిలో 36 శాతం నీళ్లను కేసీఆర్ ప్రభుత్వం వాడుకుంది. కానీ ఈ కాంగ్రెస్ సన్నాసుల ప్రభుత్వం 24 శాతం నీళ్లను కూడా వాడుకోలేదు. నీళ్లు వాడుకునే తెలివి లేదు. నీటిని పొదుపు చేసుకునే తెలివి లేదు. చెరువులనునింపే తెలివి లేదు. భూగర్భ జలాలను పెంచే తెలివి లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ వైఫల్యాలను బిజెపి ప్రశ్నించదు. బడే భాయ్ మోడీ చోటే బాయ్ రేవంత్ మధ్య ఆ అండర్‌స్టాండింగ్ ఉంది. తెలంగాణకు గొంతుగా బిఆర్ఎస్ ఉండొద్దని కాంగ్రెస్ బీజేపీల ఉమ్మడి లక్ష్యం. కేసీఆర్ తెలంగాణ పక్షం కాంగ్రెస్ బిజెపి ఢిల్లీ పక్షం. రేవంత్ రెడ్డి అవినీతిని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. ఒక్కొక్క గ్రామం నుంచి బండ్లు కట్టుకుని వరంగల్ సభకు సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రజలు తరలి రావాలి. కాంగ్రెస్, బిజెపి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాల్సిన సందర్భం ఏప్రిల్ 27.. రొక్కసారి గులాబీ సైన్యం కదం తొక్కాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

- ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా..? : కేటీఆర్

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చెప్పిన ఏతుల వెంకటయ్య కథ విని కాంగ్రెస్ ప్రభుత్వానికి బర్దాష్ కాలేదు.. అందుకే ఆయనను సస్పెండ్ చేశారు అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరి ఇది అసెంబ్లీ.. గాంధీ భవన్ కాదు అన్న ఎంఐఎం ఎమ్మెల్యేపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా..? అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

స్పీకర్ పదవికి కుల, మత పట్టింపులు ఉండవు. స్పీకర్ పదవి అంటే బీఆర్ఎస్‌కు ఎంతో గౌరవం. ప్రసాద్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో మా పాత్ర కూడా ఉంది. శాసనసభ మన అందరిదీ అన్న జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేస్తే, గాంధీభవన్ లెక్క సభను నడుపుతున్నారని అన్న అక్బరుద్దీన్ ఓవైసీ మీద చర్యలు తీసుకోలేదు. మజ్లిస్ మీద చర్య తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా..? పంచ పాండవులు మాదిరి ఆ కౌరవసభలో 100 మందిని ఎదుర్కొంటున్నది కేసీఆర్ గులాబీ దండు మాత్రమే అని కేటీఆర్ తెలిపారు.

ప్రతి గ్రామం నుంచి వరంగల్ సభకు కార్యకర్తలు తరలి రావాలి. గులాబీ జెండా కప్పుకున్న ప్రతి బిడ్డ వరంగల్ రావాలి. వరంగల్ సభ తర్వాత మే నెలలో పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుంది. కొత్త కమిటీలను పటిష్టంగా నిర్మించుకుందాం. గ్రామస్థాయి వార్డు స్థాయి, బూత్ స్థాయి, రాష్ట్ర కమిటీ దాకా అద్భుతంగా కమిటీలను ఏర్పాటు చేసుకుందాం. కష్టకాలంలో పార్టీని నమ్ముకొని ఉన్న వారికి పెద్దపీట వేస్తాం. వారికే అవకాశాలు ఇస్తాం. చిన్న పెద్ద అనే తేడా పార్టీలో లేదు. పార్టీ ఆఫీసులను శైలాన్య కేంద్రంగా మార్చుకొని కార్యకర్తలకు అద్భుతంగా శిక్షణ ఇస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

చివరి సంవత్సరంలో ఏదో ఒక పథకం ఇచ్చినట్లు చేస్తే ప్రజలు తమనే మళ్లీ గెలిపిస్తారన్న నమ్మకంతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. ఆ విషయాలను ప్రజలకు అర్థమయ్యేలా గులాబీ కార్యకర్తలే చెప్పాలి. బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలంటే కేసీఆర్ లాగా ప్రతి కార్యకర్త కథానాయకుడిలాగా విజృంభించాలి. ఏప్రిల్ 27 నాడు దానికి తొలి అడుగు పడాలి. ఈ సంవత్సరం అంతా బీఆర్ఎస్ పోరాటనామ సంవత్సరం అని కేటీఆర్ పేర్కొన్నారు.







- అసూయ, ద్వేషం, ఆశ.. పార్టీ ఓటమిపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు ఓ సింగర్ చెప్పినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. రామాయణంలో కట్టె, కొట్టె, తెచ్చె అన్నట్టు సింపుల్‌గా చెప్తా అని ఇలా చెప్పిండు.. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిపోవడానికి అసూయ, ద్వేషం, ఆశ పని చేశాయని చెప్పిండు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నారని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నింపే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికే పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజ్, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారు అని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.

కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. బీఆర్ఎస్ సంపద పెరగాల్సిన.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరిగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టిన తిట్టే తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలూడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ఇదివరకు ఎవరికి భార్యలు పిల్లలు లేరట. ఆయనకు మాత్రమే ఉన్నారట. నాయకులను నీచంగా విశ్వతంగా మాట్లాడి.. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

- ఫినిక్స్ పక్షిలా బీఆర్ఎస్ కార్యకర్తల పోరాటం.. తలవంచి నమస్కరిస్తున్నా : కేటీఆర్

అధికార కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ కార్యకర్తలు ఫినిక్స్ పక్షిలా పోరాటం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలకు తలవంచి నమస్కరిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఇవాళ మనకు ఉద్యమం కొత్త కాదు. అధికారం కొత్త కాదు. ప్రతిపక్ష పాత్ర కొత్త కాదు. ఇవాళ అధికారం కావాలని కోరుకోవడం మన కోసం కాదు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీఆర్ఎస్ పుట్టుక చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోనే అయితదని ప్రజలు గుర్తించారు అని కేటీఆర్ పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు కాంగ్రెస్‌కు, ఇటు బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నా. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు.

ఇవాళ ఒక విశ్వతమైన సీఎంను చూస్తున్నారు. చిన్న వయసులో ముఖ్యమంత్రి అయిండు. అదృష్టం బాగుంది.. పర్సనాలిటీ పెంచుకుంటడు అనుకున్న రేవంత్ రెడ్డి. 54 ఏండ్లకే జాక్ పాట్ తగిలింది. తంతే గారెల బుట్టలో పడ్డట్టు ముఖ్యమంత్రి అయిండు. సరే అదృష్టం బాగుంది పర్సనాలిటీ పెంచుకుంటడు అనుకున్న కానీ రేవంత్ రెడ్డి పర్సనాలిటీ మీద ఇంట్రెస్ట్ లేదు.. పర్సెంటేజీలు పెంచుకునుడు మీద ఉంది. ఢిల్లీకి మూటలు పంపాలి.. పదవి కాపాడుకోవాలె.. దాని మీదనే రేవంత్ రెడ్డి దృష్టి ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.







వికారాబాద్ టౌన్ సపాయిలు గత మూడు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు ఒక్కసారి వాళ్ళ పరిస్థితి అర్థం చేసుకొని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమా లేదా రాజకీయ అధికారులద గవర్నమెంట్ డ్యూటీలో ఉన్న ప్రతి ఒక్కరికి ఒకటో తారీకు కల్లా జీతాలు పడతాయి కానీ సపాయి వాళ్లను ఎ మాత్రము పట్టించుకోవడం లేదు మూడు నెలల నుంచి ఏమి ఎలా ఉంటున్నారు ఎలా బతుకుతున్నారు ఒక్కసారి గమనించవలసిందిగా కోరుకుంటున్నాం వీటి పైన పైన చర్య కఠినంగా తీసుకోవాలని సపాయిల జీతాలపై కఠినంగా చర్యలు తీసుకుంటారని జీతాలను వెంబడే వేస్తారని మనవి వీటి పైన వెంబడే వికారాబాద్ జిల్లా ఎమ్మెల్యే అయినటువంటి గడ్డం ప్రసాద్ గారు చర్య తీసుకోవాలని కోరుకుంటున్నాము

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : దళిత సంఘాల వారి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కదారం వినయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం దిల్ కుష్ గెస్ట్ హౌస్ లో జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ శ్రీ వడ్డేపల్లి రామచందర్ గారిని కలిసి ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించడం జరిగింది.కదారం వినయ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టమూగా ఫాదర్ ఆఫ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ అయినటువంటి డాక్టర్ బి.ఆర్ విగ్రహాన్ని నగరంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం దగ్గరలో 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడమైనది.ఇప్పుడు ఆ యొక్క 125 విగ్రహం లోపల చెత్తాచెదారం మరియు గేట్లకు తాళం వేసి మ్యూజియం మరియు దాని లోపల కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరం. ఈ యొక్క విగ్రహాన్ని ప్రభుత్వం వారు ప్రజల సందర్శనాలకు ఏర్పాటు చేయకపోవడం మరియు లోపల ఉన్న మ్యూజియం గురించి ఆ యొక్క 125 విగ్రహాన్ని గురించి ప్రభుత్వము పట్టించుకోవడం లేదని ఈ విషయం నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ శ్రీ వడ్డేపల్లి రామచందర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. ఆయన సానుకూలంగా స్పందించి నేను ఈ యొక్క విగ్రహం గురించి ముఖ్యమంత్రి గారికి లెటర్ రాస్తానని చెప్పడం జరిగింది. ఆయన్ను కలిసినవారు టి పద్మారావు కో ఆర్డినేటర్ ఆర్.పి ఐ.(ఎ) ఆంధ్రప్రదేశ్%c% తెలంగాణ,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కదారం వినయ్ కుమార్, రాష్ట్ర కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్ ,రాష్ట్ర కార్యదర్శి అప్పలరాజు, రాష్ట్ర కార్యదర్శి దాసరి ప్రభు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్న నాగరాజు, జాతీయ కార్యదర్శి నవీన్,మాల విద్యావంతుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నిమ్మ బాబురావు, ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య ,పంచగుట్ట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టాట్యూ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పుణ్య భాను ప్రకాష్, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సల్ల నర్సింగ్ రావు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పుణ్యమూర్తి గారు వీరిద్దరి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## సీఎం రేవంత్ రెడ్డి పెద్ద యాక్టర్ : రాజారాం యాదవ్

: సీఎం రేవంత్ రెడ్డి పెద్ద యాక్టర్ : రాజారాం యాదవ్

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : సినిమాల్లో ఎందరో గొప్ప గొప్ప నటులను చూశామని, కాని సీఎం రేవంత్ రెడ్డి అంతపెద్ద యాక్టర్ ఎక్కడా ఉండరని బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ ఎద్దేవా చేశారు. 'బీసీ బిల్లు, స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో తక్షణమే అమలు కోసం ఉద్యమ కార్యాచరణ' అనే అంశంపై సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లు వల్ల ఆ వర్గాలకు ఫలాలు దక్కుతాయా అన్న అనుమానం కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి తాన అంటే%c% ఆయన చుట్టూ ఉన్న బీసీ నాయకులు తందాన అంటున్నారని అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆయన రాష్ట్రంలో సమగ్ర కులగణన చేయించి బీసీల సంఖ్య 63.13 శాతం ఉన్నట్లు నిర్ధారించారన్నారు. ఆ వెంటనే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి వాటిని భర్తీ కూడా చేశారన్నారు. కాని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఆ వర్గాలను మోసం చేసే పనిలో ఉన్నారని ఆరోపించారు. ఓ వైపు బిల్లు పాసైందని చెబుతూనే మరో వైపు 9వ షెడ్యూల్ అంటూ, ఇంకో వైపు అంతా కేంద్రంలో చేతుల్లో ఉందని చెప్పుకొస్తున్నారని ఆరోపించారు.

గతంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ నాడు రామచంద్ర కమిషన్ వేసి 44 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పించారని గుర్తు చేశారు. కాని రేవంత్ రెడ్డి ఫుట్ బాల్ ప్లేయర్‌వంత మాత్రాన రిజర్వేషన్ల బంతి కేంద్రం కోర్టులో ఉందంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఎన్టీఆర్, నితీశ్ కుమార్ స్ఫూర్తిగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ఢిల్లీ పోదామంటూ యాక్టింగ్ చేయడం మానుకోవాలన్నారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జీవో తీసుకువచ్చి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా పది శాతం పొందిందని, ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా దామాషా ప్రకారం ఫలాలు అందుతున్నాయని, కాని బీసీలు ఏం పాపం చేశారని ప్రశ్నించారు.

ఈ నెల 27న బీసీ మేధావులు, కుల సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తామని, ఏప్రిల్ 12న వేలాది మందితో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తామన్నారు. ప్రభుత్వం మళ్లీ బీసీలను మోసం చేయాలని చూస్తే తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా మరో ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. ఈ సమావేశంలో బీసీ హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, బీసీ అడ్వకేట్ జేఏసీ అధ్యక్షులు గోవర్ధన్, ఓయూ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ ఎల్లంల దత్తాత్రేయ, బీసీ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకులు మేల కృష్ణ, బీసీ ఆజాద్ సంఘ్ అధ్యక్షులు మహేశ్ గౌడ్, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షులు కొంపల్లి రాజు, జక్కుల మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పథకంలో నాటిన మొక్కలు బూడిద





సత్యమేవ జయతే -మోమిన్ పేట్మోమిన్ పేట్ నుంచి దేవరంపల్లి గ్రామాల మధ్యలో ఉపాధి హామీ పథకం కింద ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు . అయితే అక్కడ బడా భూస్వాములు భూములు కొనుక్కొని వెంచర్లు చేయడంతో వారి ఇష్టానుసారంగా మొత్తం మొక్కలను అన్ని వృక్షో రక్షిత రక్షిత అని కానీ ఈ భూస్వాములు మాత్రం పచ్చగా ఉన్నటువంటి ఆ మొక్కలను పెరిగి పెద్దగా అయినటువంటి ఆ మొక్కలను అక్కడ తగలబెట్టడంతో పూర్తిగా ఎన్కతల గ్రామం నుండి దేవరంపల్లి గ్రామం మధ్యల వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు మొత్తం కాలీ బూడిద అయిపోయాయి.ఎక్కువైన వరకు చెట్లన్నీ రోడ్డుకి ఇరువైపులా కాలిపోయాయా ఆ సర్వే నంబర్లు ఏవేవి ఉన్నాయో మోమిన్పేట్ తాసిల్దారు భూముల యొక్క రికార్డులు పరిశీలించి ఆ భూముల యొక్క యజమానుల పైన చర్యలు తీసుకోవాలని ఈ రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సత్యమేవ జయతే



## కొండాపూర్ మండల కేంద్రంలో ఫినో పేమెంట్స్ బ్యాంక్ నందు ఆధార్ సేవలు ఈనెల వచ్చేవారం 26 తేదీ బుధవారం వరకు పొడిగింపు









సత్యమేవ జయతే–కొండాపూర్కొండాపూర్ మండల కేంద్రంలో ఈనెల 16వ తేదీ ఆదివారం నుంచి ప్రారంభమైనటువంటి ఆధార్ సేవలు యొక్క క్యాంపు ఈనెల 26 వ తేది వరకు ఆధార్ సేవలు కొనసాగుతాయి. కొండాపూర్ మండల కేంద్రంలో ఆధార్ తప్పులు ఉన్నవాళ్లు ప్రజలు యువకులు నాయకులు అధికారులు చాలామంది తప్పులు తడకలు ఉండడంతో ఫినో పేమెంట్స్ బ్యాంకు కొండాపూర్ బ్రాంచ్ నందు ఆధార్ సేవ కేంద్రంకు భారీ ఎత్తున వచ్చి సేవలు సద్వినియోగం చేసుకున్నందున వలన సంగారెడ్డి రీజినల్ మేనేజర్ నరేందర్ పునరాలోచించి వచ్చేవారం అనగా ఈనెల 26తేదీ బుధవారం వరకు ఈ ఆధార్ కేంద్రం లో ఆదర్ సేవలు పొడిగిస్తున్నామని తెలిపారు సంగారెడ్డి ఫినో బ్యాంక్ పేమెంట్స్ రీజినల్ మేనేజర్ రవీందర్ తెలిపారు

## పేకాట స్థావరం పై జగదేవపూర్ పోలీసుల దాడి



సత్యమేవ జయతే– సిద్దిపేట జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జగదేవపూర్ గ్రామ శివారులో ఏ ఎమ్ ఆర్ కెనాల్ పక్కన కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బందితో కలిసి వెళ్లి రైడ్ చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2800/- రూపాయలు, స్వాధీనం చేసుకున్నారు.

కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారి వివరాలు

1 తొలిచుక్క భాస్కర్, నివాసం ఇటిక్యాల
2 నాచారం శ్రీనివాస్, నివాసం గొల్లపల్లి
3 మహమ్మద్ షాదుల్లా, నివాసం జగదేవపూర్
4 రెడ్డమైన రాజు, నివాసం జగదేవపూర్

ఈ సందర్భంగా జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే
సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# అంబేద్కర్ తొలి విప్లవ పోరాటానికి తొమ్మిది దశాబ్దాలు!



సత్యమేవ జయతే – చరిత్ర "1927 మార్చి 20వ తేదీ" అది దళితులు విప్లవానికి శంఖారావం పూరించిన దినం. భారతదేశపు జాతీయ జీవితంలోనూ, సాంఘిక జీవితంలోనూ ఒక కొత్త అధ్యాయానికి తెరలేపిన దినం. దళిత సమాజం మొట్టమొదటి సారిగా వాస్తవమైన ఆందోళనలో పాల్గొన్న దినం. ఒక అస్పృశ్యుడి నాయకత్వంలో తరతరాలుగా తమను అంటరానివారిగా చూస్తూ, సాటి మానవుని కంటే హీనంగా చూస్తున్న మనువాద సమాజానికి సమాధి కట్టేటందుకు అంకురార్పన చేపట్టిన దినం. అదే తొలి దళిత విప్లవ పోరాటానికి నాంది. "చవదార్ చెరవులో" (మహాద్ చెరువు) నీళ్ళు తాగి తతిమ్మా జనం లాగే దళితులు మనుషులే అని చాటి చెబుతూ డా౹౹ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వాన సమానత్వానికై జరిగిన పోరాటానికి ప్రారంభ సూచిక అయిన చవ్దార్ చెరువు ఘటన జరిగి ఈ మార్చి 20 నాటికి 91 సంవత్సరాలు గడిచిపోయింది. ఈ సందర్భంగా ఈ ఘటనను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిది.

డా౹౹బి.ఆర్.అంబేద్కర్ అప్పటి వరకు అస్పృశ్య సమాజంలో ఆత్మాభిమానాన్ని, వ్యక్తిత్వాన్ని మేలుకొల్పడానికి ప్రయత్నిస్తూ వచ్చాడు. దళిత సమాజంతో ఆత్మగౌరవం కలిగేటట్టు చూశాడు. మానసికంగా అస్పృశ్య సమాజం ఎంత ముందుకు వెళ్ళిందో అంచనా వేసుకున్నాడు. అస్పృశ్యుల గుండెల్లో ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని అయితే నాటగలిగాడు కాని వస్తాదుకు పోటిలో దిగేంతవరకూ తన శక్తి మీద తనకు నమ్మకం కుదరదు, తన బలాన్ని శత్రు సైనిక బలంతో పోల్చి అంచనా వేయడం కుదరదు. అట్లాగే ప్రయత్న పూర్వకంగా పోరాటంలోకి దిగిన తర్వాతే అస్పృశ్య సమాజానికి ఉన్న శక్తి ఎంత అనేది పరీక్షించడానికి వీలు కలుగుతుంది. డాక్టర్ అంబేద్కర్‌కు కూడా ఇదే భావం కలిగింది. అస్పృశ్య సమాజం తన శక్తి సామార్ధ్యాలను నిరుపించుకునేందుకు సమయం ఆసన్నమైంది, దానికి మూహుర్తాన్ని మార్చి 20న నిర్ణయించారు.

నిచ్చనమెట్ల కుల సమాజంలో మూడువేల సంవత్సరాలుగా పంచమ కులంగా అగ్రవర్ణ సమాజంచే చీదరించబడుతూ, మంచినీటి చెరువులకు, నదులకు, ఆస్పత్రులకు, విద్యాసంస్థలకు, కోర్టులకు, దేవాలయాలు లాంటి సార్వజనిన స్థలాలన్నింటికి దూరంగా ఉంచిన మనుధర్మాన్ని ధిక్కరించడానికి పూనుకున్నాడు. దీనికి వేదికగా మహాద్‌ను ఎన్నుకున్నాడు. దీనికి కారణం మహాద్ ఆయనకు బాగా తెలిసిన ప్రాంతం. సైనిక ఉద్యోగాల నుంచి పెన్షన్ పుచ్చుకున్న మహార్ జాతికి చెందిన జనం మహాద్‌లోనే నివాసాలు ఏర్పరచుకున్నారు. అంతేకాకుండా అక్కడ నివశిస్తున్న వారిలో చాలామందికి సాంఘీక కార్యకలాపాల గురించి అవగాహన ఉంది. వీళ్ళందరూ అవసరం వచ్చినప్పుడు జాతికోసం తమ ప్రాణాలని సైతం ఫణంగా పెట్టడానికి సిద్ధపడతారనే నమ్మకం బాబాసాహెబ్‌కు ఉంది. అంతేకాకుండా వాళ్ళందరూ సైన్యం నుంచి రిటైర్ అయి వచ్చిన వాళ్ళవడం చేత క్రమశిక్షణ వాళ్ళ రక్తంలో ఉంది.

అనుకున్నట్టుగానే మార్చి 19వ తేదిన మహాద్‌లో పరిషత్‌ను ప్రారంభించడానికి నిర్ణయించారు. దీనిలో పాల్గొనడానికి గుజరాత్, మహారాష్ట్రకి చెందిన పల్లెలనుండి సుమారు ఐదువేల మంది జనం వచ్చారు. సాయంత్రం పరిషత్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా చేయబోయే కార్యాన్ని గురించి బాబసాహెబ్ ప్రారంభ సూచకంగా ఉత్సాహపూరితమైన ప్రసంగాన్ని ఇచ్చాడు. ఈ ప్రసంగంలో కొన్ని సూత్రాలను చేపట్టమని బాబాసాహెబు పిలుపిచ్చాడు.

అవి:

1. చనిపోయిన జంతువుల మాంసాన్ని తినడం మానెయ్యండి.
2. ఎంగిలి భోజనాన్ని స్వీకరించకండి.
3. పెద్దా, చిన్నా అన్న ఊహని మనస్సులోంచి తీసేసి ఉన్నత వర్గాల జీవన విధానాలని స్వీకరించండి.
4. అస్పృశ్య వర్గం వ్యవసాయాన్ని కూడా వృత్తిగా చేపట్టండి అని సలహా ఇచ్చాడు.

ఆ సంధర్భంగా ఆయన దళితుల ఆత్మగౌరవాన్ని మేలుకొలిపేటట్లు ఆయన ఉపన్యసించాడు. ఈ ఉపన్యాసం ఆయన కోరుకున్న ప్రభావాన్ని జనంలో కలిగించింది. మహాద్ చెరువు విషయంలో ఆ సమయంలోనే మహాద్ మున్సిపాలిటీ ఒక తీర్మానం చేసింది. " ఈ చెరువు సార్వజనికమైనదని దీని నీటిని అస్పృశ్యులతో పాటు జనం యావన్మందీ వాడుకోవచ్చని" ఈ తీర్మానం సారాంశం. ఈ తీర్మానం బాబాసాహెబ్‌కు పోరాటానికి మార్గాన్ని సులభతరం చేసినట్టయింది. రెండవరోజు మార్చి 20వ తేదిన ఉదయం తొమ్మిది గంటలకు సమావేశం మొదలయ్యింది. ముందస్తుగా మహాద్ మున్సిపాలిటి చేసిన తీర్మానాన్ని అమోదించారు. ఈ తీర్మానాన్ని వెంటనే అమలు పెట్టాలని లక్ష్యంతో బాబాసాహెబు ముందు నడవగా ఐదువేల మంది దళిత సమాజం ఊరేగింపుగా, ఉత్సాహంగా పాటలు పాడుతూ చవ్దార్ చెరువు గట్టుకు చేరుకున్నారు. బాబాసాహెబ్, ఆ తర్వాత దళిత సమాజం అంతా తరతరాలుగా తమ జాతికి దూరంగా ఉంచబడిన మంచి నీటిని దోసిట్లోకి తీసుకుని తృప్తిగా తాగి మనుధర్మాన్ని ధిక్కరించారు. ఒక పౌరుడిగా, మనిషిగా, మా హక్కుగా మేము తాగుతున్నాం అని మంచినీటిని తాగి తమ హక్కుని ఋజువు చేశారు. నీళ్ళు తాగిన వారందరి మొహాల్లోనూ వింతైన ఉత్సాహం, సంతోషం తాండవించాయి. ఈ ఉత్సాహంలో బాబాసాహెబ్ నాయకత్వంలో దేన్నయిన సాధించవచ్చనే నమ్మకం ఏర్పరచుకున్నారు. ఒక్కోక్కరుగా నీటిని త్రాగిన జనం జట్లుజట్లుగా విడిపోయి తిరిగి సభాస్తలికి చేరుకున్నారు.

తరతరాలుగా తాము పవిత్రంగా భావిస్తున్న మనుధర్మానికి ఈ ఘటనతో పగుళ్ళు ఏర్పడ్డాయని భావించిన సనాతనులు దళితులను ఎదురుదెబ్బ తియడానికి రహస్య మంతనాలు మొదలెట్టారు. మతం విపత్తులో పడిందని సర్వత్రా ప్రచారం నిర్వహించారు. తమతమ ప్రాంతాలకు తిరిగి వెళ్ళడానికి సిద్ధపడుతున్న దళితులపై అకస్మాత్తుగా సనాతన గుండాలు దండెత్తి వచ్చి లాఠీల వర్షం కురిపించారు. ఊరంతా తిరుగుతూ కనిపించిన ప్రతినిధులను కొట్టడం మొదలెట్టారు. ఈ వార్త బాబాసాహెబ్‌కు చేరింది. స్పృహ తప్పి పడిపోయిన జనాన్ని, దెబ్బల బాధని సహించలేక గిలగిల కొట్టుకుంటున్న ప్రతినిధులని చూసి బాబాసాహెబ్ నెత్తురు ఉడుకెత్తింది. అయిన తన కోపాన్ని అదుపులోకి తెచ్చుకొని ఎంతో గాంభీర్యంతో ఈ తరుణంలో మీరు కోపంతో ఉద్రిక్తులు కావద్దు, చెయ్యి చేసుకొవద్దు. మీరు మీ కోపాన్ని దిగమింగుకొని వారి దెబ్బలను సహిస్తూ ఈ సనాతనులకి అహింస మహత్తు ఎంతో చూపించాలి అని దళిత సమూహానికి బోధించాడు. ప్రతికారేచ్ఛతో రగిలిపోతున్న దళిత సమాజం, ఆఫ్ఘను యుద్ధంలోనూ, తదితర యుద్ధాల్లోనూ తమ పరాక్రమాన్ని, వీరత్వాన్ని ప్రదర్శించిన సైనికులు తమ కోపాన్ని దిగమింగుకొని సనాతులు కురిపిస్తున్న రాళ్ళ వర్షానికి దెబ్బలు తగిలి ఒకరి తర్వాత ఒకరు నేలవాలిపోతున్న అస్పృశ్యులు తిప్పి కొట్టలేదు. తమ నాయకుడి అదేశాన్ని శిరసావహించి సహనం ప్రదర్శించారు. ఒకవేల అస్పృశ్యులు ఎదురు దెబ్బతియ్యాలని సంకల్పించుకొని ఉంటే, దాడిచేసి ఉంటే సనాతుల ప్రాణాలను కాపాడడం ఎవరి తరం కాకపోయేది. దెబ్బలు తిన్న వారిని బాబాసాహెబ్ స్వయంగా ఆస్పత్రితో చేర్చాడు, ఈ ఘటన జరిగాక సనాతన గుండాలపై కేసులు నమోదు చేయించాడు.

1927 జూన్ 6 వ తేదిన తొమ్మిది మంది నేరస్థుల్లో ఐదుగురికి కఠిన కారగార శిక్ష పడింది. ఈ సందర్భంగా " ఈ కొట్లాట తరుణంలో హిందుయేతర అధికారులు ఉండి ఉండకపోతే విచారణ పక్షపాత రహితంగా జరగడం కష్టం అయ్యేది" అని అంబేద్కర్ అన్నారు. ఆ తర్వాత ఊరూర పల్లెపల్లెలో అస్పృశ్యుల మీద హిందువులు చేసే అత్యాచారాలను, బహిష్కరణలను వారు ఎదుర్కోవలసి వచ్చింది. యావత్ భారతదేశంలో అక్కడక్కడా దీనికి ప్రతిస్పందన కనిపించింది. తరువాత సనాతులంతా కలిసి చావదార్ చెరువును శు ద్ధి చేయ్యాలని నిర్ణయించారు. ఆ నిర్ణయం ప్రకారం చావదార్ చెరువులోంచి 108 బిందెల నీళ్ళు తీయించారు. ఇంటింటి నుంచి పేడ, గోమూత్రం పోగుచేసి పాలు, పెరుగు బిందెల్లో కలిపారు. మొత్తం వాటన్నింటిని చావదార్ చెరువులో పోసి, శుద్ధి అయ్యిందని ప్రకటించారు. "మనువాద సమాజంలో మనిషి స్పర్శతో పోల్చితే అవుపేడా, గోమూత్రం అధిక పరిశుద్ధంగా ప్రకిటించడంలో మనువాద సమాజంలో అస్పృశ్యుల స్థితి ఎలాంటీదో తెలియజేస్తూంది".

ఈ ఘటన అనంతరం ఆగష్టు 4వ తేదిన మహాడ్ మునిసిపాలిటీ ఒక కొత్త తీర్మానాన్ని అమోదించి గతంలో ప్రకటించిన తీర్మానాన్ని రద్దుచేసుకుంది. ఈ తీర్మానాన్ని అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకించాడు చవ్దార్ చెరువులో సనాతులతో సమానంగా అస్పృశ్యులు హక్కుగా పొందేవరకు పోరాడాలని నిక్షయించుకున్నాడు. భవిష్యత్ కార్యక్రమాన్ని డిసెంబర్ 25 వ తేదికి పిలుపునిచ్చాడు, ఈ పిలుపును వ్యతిరేకిస్తూ సనాతులు కోర్టుకు వెళ్ళిన బాబాసాహెబు వెనక్కి తగ్గలేదు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ మాట్లాడుతూ " చవ్దార్ చెరువులోని నీళ్ళు మనం తాగకపోతే మన ప్రాణాలు ఏమీపోవు, అయితే తతిమ్మా జనంలాగా మనమూ మనుషులమే అని వారందరికి చెప్పాలని మనం వాంఛిస్తున్నాం, సమానత్వానికి శ్రీకారం చుట్టడానికే ఈ ఘటన" అని ఆయన పేర్కొన్నాడు. ఈ హిందు సమాజాన్ని పునర్నిర్మాణం చేయ్యాలని దానికోసం "సమానత్వం, జాతిరహిత సహజం" అనేవి మన లక్ష్యాలు కావాలని పిలుపునిచ్చాడు. 1789 మే 5వ తేదిన ఫ్రాన్సులోని బర్సాయ దగ్గర జరిగిన జాతీయసభతో ఈ పరిషత్ సభను పోల్చుతూ "ఫ్రెంచి విప్లవం కోసం వారు ఎలాగు సంఘటితం కావల్సివచ్చిందో అలాగే మనం కూడా సంఘటితం కావాల్సి ఉంది. ఈ సభలో నిర్దేశించబడిన మార్గమే హిందు సమాజపు అభ్యుదయానికి కావలసిన అత్యవసరమైన మార్గం" అని చెప్పాడు. "పుట్టుకరీత్యా అందరూ సమానంగా పుడతారు వారు చనిపోయేదాక సమానంగా ఉండాలి", "మనుస్మృతిని" దగ్ధం చేసేందుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు. ఈ తీర్మానానికి పరిషత్‌లో పాల్గొన్న సమాజమంతా ముక్తకంఠంతో అమోదం తెలిపారు. అనుకున్నదే తడువుగా రాత్రి తొమ్మిది గంటలకు ఒక వేదిక మీద " మనుస్మృతిని" దగ్ధం చేశారు. అనంతరం చెరువు విషయంలో మహద్ మునిసిపాలిటీ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ మహడ్ సబ్‌జడ్జీ ఎదుట "విధించిన నిషేదాజ్ఞలకు" వ్యతిరేకంగా తిరుగులేని వాదన చేశారు. అయన వాదాన్ని ఖండించడం అసంభమయ్యింది. ఫిబ్రవరి 23వ తేదిన జడ్జి ఆ ఆదేశాన్ని రద్ధు చేస్తూ తీర్పు నిచ్చాడు. ఈ సందర్భంగా మహాద్‌లో జరిగిన విప్లవం గురించి డా౹౹ అంబేద్కర్ మాట్లాడుతూ "నోరు వాని లేని పీడిత ప్రజలు, చెప్పకోదగిన ఏ ఆఘాయిత్యం జరగకుండా, అతి తక్కువ సమయంలో, సమాన హక్కులను పొందడం అన్నది ప్రపంచ చరిత్రలోనే ఎప్పుడూ జరగని, అనుకోని, ఆశించని విప్లవం" అని పేర్కోన్నారు.

అయితే ఈ తొలి దళిత విప్లవ పోరాటానికి నాంది అయిన సంఘటన జరిగి నేటికి తొమ్మిది దశాబ్దాలు గడిచిపోయింది. స్వాతంత్ర్యం వచ్చి 72 సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా కులవివక్షత, అంటరాతనం వివిధ రూపాల్లో నేటికి కోనసాగుతోంది. గతంలో సాక్షి హ్యూమన్ రైట్స్ నిర్వహించిన సర్వేలో నేటికి 74 శాతం గ్రామాల్లో మంచినీటిసేకరణ వద్ధ, 86 శాతం గ్రామాల్లో ఆలయ ప్రవేశం విషయంలో, 92 శాతం గ్రామాల్లో ఇళ్ళు అద్దెకు ఇవ్వడం దగ్గర, 54 శాతం గ్రామాల్లో హెూటల్ల దగ్గర, 90 గ్రామాల్లో బట్టలుతకడం దగ్గర, 82 శాతం గ్రామాల్లో క్షౌరం దగ్గర వివక్ష కొనసాగుతుందని తెలియజేసింది. వీటి నిర్మూలన కోసం అనేక చట్టాలు వచ్చిన అంటరాని తనాన్ని కానీ, కులవివక్షను కాని అరికట్టలేక పోతున్నాయి. అంబేద్కర్ వారసులమని చెలామని అవుతున్న నాయకులు కాని సంఘాలు కాని వీటికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించలేకపోతున్నాయి. దళితులపేరు చెప్పుకొని దళిత ప్రతినిధులుగా చట్టసభల్లో ఎన్నికయిన నాయకులు చట్టసభల్లో వీటిగురించి పల్లెత్తు మాటైన మాట్లాడకపోవడం దురదృష్టకరం. ఓట్లదగ్గర, సీట్లదగ్గర కులాన్ని వాడుకోనే నాయకులు అంబేద్కర్ వారసులుగా కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా నిర్మించిన పోరాటాల్లో, తమ భాగస్వామ్యం ఎంతో బేరీజువేసుకోవాలి. అంబేద్కర్ వారసులంగా "బోధించు, సమీకరించు, పోరాడు" అనే నినాదాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత, వీటికి వ్యతిరేకంగా పోరాడిల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. అదే డా౹౹ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వాన జరిగిన తొలి దళిత విప్లవ పోరాటం ఇచ్చిన పిలుపు.

వ్రైటేడ్ బై..... విక్రమ్ బత్తుల......



## మహిళలు డ్రోన్ టెక్నాలజీ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి...జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సత్యమేవ జయతే –సంగారెడ్డి డ్రోన్ దిది /కిసాన్ డ్రోన్ ఆపరేటర్ శిక్షణా కార్యక్రమముస్థానిక ఆందోల్ మండల మహిళా సమాఖ్య కార్యలయములో డ్రోన్ దిధీ /కిసాన్ డ్రోన్ అపరేటర్ శిషణ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంబించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 10 మండలాల నుండి ఎంపిక చేయబడిన ఆసక్తి మహిళా 54 మంది ఎస్ హెచ్ జి సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది మహిళాల చేత శిక్షణా ఇవ్వబడుతున్న రాష్టంలో మొదటి శిక్షణా కార్యక్రమని వ్యవసాయ సేవలను అందించడానికి డ్రోన్ టెక్నాలజీతో సన్నద్ధం చేయడం ద్వారా మహిళాల నెత్రుత్వంలోని స్వయం సహాయక బృందాలకు సాధికారత కల్పిచడం రైతులకు సేవలు అందించడానికి డ్రోన్లను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నమన్నారు. ఈ శిక్షణ ద్వారా ఎస్ హెచ్ జి కి సం,,రానికి కనీసం లక్ష రూపాయలు అదనపు ఆదాయాన్ని ఉత్పతి చేస్తుందిఅని, ఇదిఆర్థిక సాధికారతకు మరియు సుస్తిరమైన జీవనోపాధికి దోహదం చేస్తుందని జిల్లా కలేక్టర్ తెలియజేసారు .

పతకం యొక్క ముఖ్య అంశాలు :

1. డ్రోన్ ప్యాకేజ్ లో భాగంగా డ్రోన్ పైలెట్ శిక్షణ
2. మహిళా ఎస్ హెచ్ జి ద్వారా రైతులకు డ్రోన్ స్ప్రే సేవలకు ఆద్దేకు ఇవ్వడం
3. డ్రోన్ ద్వారా అదనంగా సం రానికి లక్ష రూపాయలు ఆదాయం సంపాదించే అవకాశం .
4. రైతుల శ్రమను తగించడం ,ఖర్చును తాగించడం మరియు సమయం ఆదాయం చేయడం .
5. ఖచితమైన పంటల నిర్వహణ .
6. శిక్షణ ద్వారా సులభంగా డ్రోన్ ఆపరేట్ చేయడం
7. సురక్షితంగ పురుగుల మందు స్ప్రే చేయడం
8. మహిళాకు స్వయం ఉపాధి







9. సాంకేతిక పరిజ్ఞానం అభివృది
10. సురక్షితంగాఉండడం ,ప్రమాదాల నుండి రక్షణ పొందడం

మహిళా సాధికారత :

మహిల సాధికారత కొరకు డ్రోన్ టెక్నాలజీ ప్రతేక శిక్షణ అందించి ఆధునిక వ్యవసాయంలో విలువైన ఆధునిక నైపుణ్యలతో మహిళా సన్నధం చేస్తుందాని ఈ శిక్షణ వల్ల పంటల పర్యవేక్షణ నేల విశ్లేషణ ,ఖచితమైన వ్యవసాయం వంటి పనులను సమర్ధవంతంగా నిర్వహించడానికి వీలుకల్పిస్తుంది అని జిల్లా కలెక్టర్ తెలిపారు. డోన్ టెక్నాలజీ పురుగు మందులు ఎరువులు యొక్క ఖచితమైన అనువర్ధనాన్ని పెంచుతుందని సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు మారుస్తుంది .ఇది రసాయనల అధిక వినియోగన్ని తగ్గిస్తుందని పర్యావరణ ప్రభావాన్ని కాపాడుతుందని రైతుల ఖర్చును తగ్గిస్తుంది. నైపునన్యాభివ్రుది జ్ఞాన విస్తరణ . ఈ పథకం డ్రోన్ టెక్నాలజీలో ప్రతేక శిక్షణను అందిస్తుంది ,ఎరువులు పురుగుల మందులు మరియు కలుపు మందులను ఖచితంగ వర్తిపజేస్తుంది ,సమన పంపిణీ మరియు సరైన వినియోగాన్ని నిర్ధరించడం వంటి ఆధునిక వ్యవసాయ పదతుల్లో మహిళలు అధునాతన నైపుణ్యాలను పొందేందుకు వీలు కల్పిస్తుందన్నారు. నేల క్షేత్ర విశ్లేషణ డ్రోన్లతో క్రమబదికరించడం ,వివరాత్మక సర్వేలు మరియు సంతనోత్పతి అంచనాలను అనుమతుస్తుంది .ఎక్కువ లేదా తక్కువ నీరు అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించడం ,లికేజిలను గుర్తించడం మరియు నీటి వనరులను సమర్ధవంతంగా నిర్వహించడం ద్వారా మహిళలు నీటిపారుదల నిర్వహణ కూడా మెరుగుపరచవచ్చు
కమ్యూనిటి మరియు నెట్వర్కింగ్ అవకాశాలుబీ
మహిళలు తోటి పాలుగొనే వారి సహాయక నెట్వర్క్ కన్నేట్ అవ్వ వచ్చును, సమాజం మరియు సహకార భావాని పెంపో%శీ%దిన్చావచ్చును, వారియొక్క అనుభవాలు,సవాళు ళ్ళ,మంచి పద్దతులు నేర్చుకోవచ్చునని తెలిపారు.

కార్యక్రమములో సుధాకర్ హెటిరో సి ఎస్ ఆర్ డైరెక్టర్ , రాజా సురేష్గారు %హ్చీజూాజు=ఎజు×జూా జజూా% శ శివప్రసాద్ జిల్లా వ్వవసాయ అధికారి కె.జంగారెడ్డి, అదనపు డి ఆర్ డి ఓ ఆంజనేయులు, ఫ్లయింగ్ హెడ్జి , ఆర్డిఓ, ఎమ్మార్వో ఎంపీడీవో, ఏబీఎంలో సీసీలు , మండల ,గ్రామాల మహిళా సభ్యులు పాలుగోన్నారు.

# మంత్రి సీతక్క ఎమ్మెల్యే స్టిక్కర్ దుర్వినియోగం కేసులో మరో ట్విస్ట్..



### -కారు స్వాధీనం

సత్యమేవ జయతే-హైదరాబాద్: ములుగు మ్మెల్యే, మంత్రి సీతక్కకు సంబంధించిన అసెంబ్లీ కార్ పాస్ స్టిక్కర్ దుర్వినియోగం ఘటనలో పంజాగుట్ట పోలీసులు స్టిక్కర్ వాడుతున్న కారును బుధవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంత్రి సీతక్కకు సంబంధించిన ఎమ్మెల్యే స్టిక్కర్(%మీాూ కౌఱఎవతీ%)ను ఆమెకు, సిబ్బందికి తెలియకుండా వేరే వ్యక్తి తన వాహనానికి అతికించుకుని తిరుగుతున్నాడు.

దీనిపై రెండురోజుల క్రితం మంత్రి పీఆర్ఓ పాండునాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కారు తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా పోలీసులు వాహన యజమాని వివరాలు తెలుసుకున్నారు. యజమానికి ఫోన్ చేసి అతడు ఇచ్చిన సమాచారం మేరకు కారును స్వాధీనం చేసుకున్నారు. అయితే యజమానిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది..

# జనాభాను మించిన సెల్‌ఫోన్లు



%ఫోన్..ఈ రోజుల్లో మనిషికి నిత్యవసర వస్తువుగా మారింది. ఒకప్పుడు ఫోన్ కేవలం మాట్లాడడానికే పరిమితమయ్యేది. కానీ ఇప్పుడు ప్రపంచమంతా ఫోన్‌లోనే ఉంటోంది. ఆర్థిక లావాదేవీలు సైతం ఫోన్‌తోనే జరుగుతున్నాయి. దీంతో రోజురోజుకు ఫోన్ల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో టెలీ సాంద్రత నానాటికీ పెరిగిపోతోందని గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణలో మొబైల్ ఫోన్ల సంఖ్య జనాభాను మించిపోయినట్లు ట్రాయ్ నివేదిక 2024 స్పష్టం చేసింది. ప్రతి వంద మందికి 105కు పైగా మొబైల్ ఫోన్లు ఉన్నాయని, దేశ సగటు 82 శాతం మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. వైర్ లైస్ టెలీడెన్సిటీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నాలుగో స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు కోట్లకు పైగా మొబైల్ ఫోన్లు, మరో 15 లక్షలకు పైగా ల్యాండ్ లైన్ ఫోన్లు ఉన్నాయి. రాష్ట్రంలో మూడు కోట్ల 64 లక్షలకు పైగా ఇంటర్నెట్ వినియోగదారులు ఉన్నారు.

మొత్తం ఫోన్ల సంఖ్య 4 కోట్ల పైనే : రాష్ట్రంలో మొబైల్ ఫోన్లు వినియోగించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం జనాభా కం అధికంగా మొబైల్ ఫోన్లు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సామాజిక, ఆర్థిక ముఖ చిత్రం 2025లో సంబంధించిన వివరాలను పొందుపరిచారు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా %-% ట్రాయ్ 2024 సెప్టెంబర్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఉన్న మొత్తం టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య 4 కోట్ల 19 లక్షల 40 వేలు. అందులో 96.38 శాతం అం 4 కోట్ల 4 లక్షల 20 వేలు మొబైల్ ఫోన్లు, 15 లక్షల 25 వేల ల్యాండ్ లైన్ ఫోన్లు 3.62 శాతంగా ఉన్నాయి.

96 శాతం పట్టణ ప్రాంతాల్లోనే : రాష్ట్రంలోని టెలిఫోన్ వినియోగదారుల్లో 60 శాతానికి పైగా పట్టణ ప్రాంతాల్లో, 39 శాతానికి పైగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. మొబైల్ ఫోన్లకు సంబంధించి చూస్తే పట్టణ ప్రాంతాల్లో 59 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 41 శాతం వినియోగదారులు ఉన్నారు. ల్యాండ్ లైన్ వినియోగదారుల్లో 96 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉండగా కేవలం నాలుగు శాతం మాత్రమే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. ట్రాయ్ నివేదిక 2024 ప్రకారం మొబైల్ ఫోన్ల వినియోగానికి సంబంధించి రాష్ట్ర వైర్ లైస్ టెలీడెన్సిటీ 105.32 గా ఉంది.దేశంలోనే 4వ స్థానంలో తెలంగాణ : రాష్ట్రంలో సగటున ప్రతి వంద మందికి 105కు పైగా మైబైల్ ఫోన్లు ఉన్నాయి. ఇదే సమయంలో దేశంలో ప్రతి వంద మందికి సగటున 82.07 శాతం మొబైల్ ఫోన్లు ఉన్నాయి. ఈ అంశంలో తెలంగాణ దేశంలోనే నాలుగో స్థానంలో ఉంది. గోవా 152, కేరళ 115, హర్యానా 114 శాతంతో మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. 104 శాతంతో పంజాబ్ తర్వాతి స్థానంలో తెలంగాణ ఉంది. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ 78.93 శాతంతో ఉంది.

3 కోట్ల 64 లక్షల ఇంటర్నెట్ వినియోగదారులు : రాష్ట్రంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 3 కోట్ల 64 లక్షల 30 వేలుగా ఉంది. ఇందులో 97.92 శాతం బ్రాడ్ బ్యాండ్ సదుపాయం ఉండగా కేవలం రెండు శాతం మాత్రమే నారో బ్యాండ్ సదుపాయం ఉంది. ఇంటర్నెట్ వినియోగదారుల్లో పట్టణ ప్రాంతాల్లో 63.74 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 36.26 శాతం మంది ఉన్నారని నివేదిక తెలిపింది. చాలా మంది వ్యక్తులు ఒకటి కంటే ఎక్కువ సిమ్ కార్డులను ఉపయోగిస్తారు ఒకటి వ్యక్తిగత వినియోగం కోసం, మరొకటి వ్యాపారం లేదా ఇంటర్నెట్ కోసం. ఇది మొబైల్ కనెక్షన్ల సంఖ్యను పెంచుతోంది. తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో, ఇంటర్నెట్ వినియోగం చాలా ఎక్కువ. దీని కోసం చాలా మంది డేటా సిమ్‌లను అదనంగా కొనుగోలు చేస్తారు. ఐటీ హబ్‌గా ఉన్న హైదరాబాద్‌లో వ్యాపార సంస్థలు, కంపెనీలు ఉద్యోగుల కోసం బహుళ కనెక్షన్లను నిర్వహిస్తాయి. జనాభాలో కొంత శాతం (పిల్లలు, వృద్ధులు) ఫోన్‌లను ఉపయోగించకపోయినా, కనెక్షన్ల సంఖ్య వారిని కూడా మించిపోతుంది.

5 కోట్లకు చేరే అవకాశం : ఈ ట్రెండ్ కొనసాగితే, తెలంగాణలో మొబైల్ కనెక్షన్ల సంఖ్య 5 కోట్లకు చేరవచ్చు. అదే సమయంలో జనాభా 4 కోట్ల లోపే ఉండవచ్చు. ఇది జనాభా కంటే ఫోన్ సంఖ్యలు ఎక్కువగా ఉన్నాయనే వాస్తవాన్ని బలపరుస్తుంది. ఈ ధోరణి భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా కనిపిస్తుంది, కానీ తెలంగాణలో ఐటీ రంగం, అధిక అక్షరాస్యత (66.46శాతం %-% 2011, ఇప్పుడు మరింత పెరిగి ఉండవచ్చు) దీనిని మరింత ప్రోత్సహిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అసెంబ్లీలో విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలోనే తొమ్మిదో టెలీ సాంద్రత గల రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఈ లెక్కల ప్రకారం తెలంగాణలో మొత్తం 4.08 కోట్ల మంది టెలిఫోన్ వినియోగదారులున్నారు. అందులో 98 శాతం మంది వైర్‌లెస్ (మొబైల్) వినియోగదారులే. ఇందులో పట్టణ ప్రాంతాల్లో 2.37 కోట్ల మంది టెలిఫోన్ వినియోగదారులు ఉండగా అందులో 96 శాతం మంది వైర్‌లెస్ ఫోన్లు వాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల విషయానికి వస్తే 1.70 కోట్ల మంది టెలిఫోన్ వాడుతుంటే అందులో 99.8 శాతం మందివి వైర్‌లెస్ ఫోన్లే.

విశేషమేమిటంటే పట్టణ ప్రాంతాలతో పోలిస్తే సగటున మొబైల్ ఫోన్లు వాడుతున్న వారి సంఖ్య తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉండడం విశేషం. ఇక, మొబైల్ కనెక్షన్ల విషయంలో తెలంగాణ దక్షిణాది రాష్ట్రాల్లో రెండో స్థానంలో నిలవగా, దేశంలో 9వ స్థానంలో నిలిచింది. ప్రతి 100 మంది జనాభాకు తెలంగాణలో 105 మొబైల్ కనెక్షన్లుండడం విశేషం. తెలంగాణలో జనాభా కంటే మొబైల్ ఫోన్ల సంఖ్య ఎక్కువగా ఉంది. ఇది ఆధునిక టెక్నాలజీ వినియోగం, రాష్ట్రంలోని కనెక్టివిటీ స్థాయిని సూచిస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా సుమారు 3.50 కోట్లు (35 మిలియన్లు)గా ఉంది. అయితే, 2025 నాటికి ఈ సంఖ్య కొంత పెరిగి 3.77 కోట్లు లేదా అంతకంటే ఎక్కువగా ఉండవచ్చని అంచనా వేయవచ్చు, ఎందుకంటే రాష్ట్ర జనాభా దశాబ్ద వృద్ధి రేటు 13.58 శాతం గా ఉంది. మొబైల్ ఫోన్ సంఖ్యల విషయానికొస్తే, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా తాజా డేటా (2024 వరకు అందుబాటులో ఉన్న సమాచారం) ప్రకారం, తెలంగాణలో యాక్టివ్ మొబైల్ కనెక్షన్ల సంఖ్య జనాభా కంటే ఎక్కువగా ఉంది. 2023 సెప్టెంబర్ నాటికి తెలంగాణలో 4.5 కోట్లకు పైగా మొబైల్ సబ్‌స్క్రిప్షన్లు ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఇది జనాభా కంటే సుమారు 20-25 శాతం ఎక్కువ.

## ఇప్పటివరకు సాధించింది గోరంత

## ఇకనుంచి సాధించవలసింది కొండంత

### -వికారాబాద్ జిల్లా సాంస్కృతిక శాఖవర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహులు



సత్యమేవ జయతే- వికారాబాద్ ఇప్పుడు వరకు తాను సాధించింది గోరంతనేనని ఇకనుంచి సాధించబోయేది కొండంత అని వికారాబాద్ జిల్లా సాంస్కృతిక శాఖ ప్రెసిడెంట్ నర్సింలు సత్యమేవ జయతే పత్రికతో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ సాంస్కృతిక శాఖ ప్రెసిడెంట్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనని ఎంపిక చేసినందుకు జిల్లా ప్రెసిడెంట్ కు, రాష్ట్ర సాంస్కృతిక శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక శాఖ కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని పాటుపడతానని ఆయన తెలిపారు. తాను సాధించిన విజయాలు ఎన్నో ఉన్నాయని, ఇంకా తాను సాంస్కృతిక రంగంలో సాధించవలసింది ఇంకా ఎంతో ఉందని అన్ని వర్గాల ప్రజలకు సాంస్కృతిక రంగంలో అన్ని విధాలుగా న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన సత్యమేవ జయతే పత్రికతో తెలిపారు.

# ఎటిఎజిఎస్ ఆయుధాల సేకరణకు రూ. 7 వేల కోట్లతో ఒప్పందం



స్వదేశీ రక్షణ రంగానికి కేంద్రం చెప్పుకోతగిన ఆర్థిక ఆసరా కల్పించింది. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో రక్షణకు సంబంధించిన క్యాబినెట్ కమిటీ (సిసిసి) భారత సైన్యం కోసం ఎటిఎజిఎస్ (అడ్వాన్స్‌డ్ టువెడ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్ ) ఆయుధాల సేకరణకు రూ.7000 కోట్లతో భారీ ఒప్పందం కుదుర్చుకుంది. స్వదేశీయంగా అలాంటి హోవిట్జర్ ఆయుధాలను తయారు చేయడమే దీని లక్షం. ఈమేరకు 155 ఎంఎం ఆర్టిలరీ గన్ సిస్టమ్ తయారు అవుతాయి. ఈ ఆయుధాల వల్ల భారత సైన్యం తమ సామర్థ్యాన్ని మరింత పెంచుకోవడానికి వీలవుతుంది. ఈ తుపాకీలు 52కాలిబర్ బారెల్,45 కిమీ దూరంలో ఉన్న లక్షాన్ని ఛేదించగలుగుతాయి. ఈ ఒప్పందం వల్ల మొత్తం 307 తుపాకీలు, 327 సాయుధ వాహనాలు సమకూరుతాయి. డిఫెన్స్ రీసెర్చి డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డివొ) , భారత ప్రైవేట్ పారిశ్రామిక సంస్థల భాగస్వామ్యంతో ఈ ఆయుధాలు స్వదేశీయంగా తయారవుతాయి. పశ్చిమాన పాక్, ఉత్తరాన చైనా సరిహద్దుల్లో భారత సైన్యానికి ఈ ఆయుధాలు అందిస్తారు. భారత సాయుధ దళాల్లో ప్రస్తుతం వినియోగిస్తున్న పాత 105 ఎంఎం, 130 ఎంఎం తుపాకులకు బదులుగా ఎటిఎజిఎస్ ఆయుధాలు వినియోగం లోకి వస్తాయి.సైన్యానికి కావలసిన ఎయిర్‌బోర్న్ ఎర్లీ వార్నింగ్, కంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్స్ టార్పెడోలు,టి90 టాంకులకు ఇంజిన్లు సమకూర్చుకోడానికి ఈ నిదులు వెచ్చిస్తారు. 2025 ను సంస్కరణల సంవత్సరంగా రక్షణ శాఖ పరిగణిస్తోంది. ఈమేరకు సైనికులకు కావలసిన సామగ్రిని సమకూరుస్తారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఎసి ప్రతిపాదనలకు ఆమోదమైందని రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది.

## వికారాబాద్ జిల్లాలో గత మూడు నాలుగు నెలల నుంచి గ్రామపంచాయతీ కార్మికులకు అందని వేతనాలు

### ౼సకాలంలో జీతాలు అందక ఇబ్బందులు పడుతున్న ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ కార్మికులు

### ౼ప్రభుత్వం ఇప్పటికైనా పట్టించుకోని తమ జీతాలు చెల్లించాలని కోరుతున్నారు

సత్యమేవ జయతే- వికారాబాద్

వికారాబాద్ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు అన్నగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కుటుంబ పరిస్థితి దీనంగా మారిందని అప్పులు చేసి కుటుంబాన్ని నడుపుతున్నామని సమయానికి డబ్బులు లేక బంగారాలు కూడా తాకట్టు పెట్టి కుటుంబాన్ని పోషిస్తున్నామని మమ్మల్ని ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని తమ వేతనాలని వెంటనే విడుదల చేయాలని వికారాబాద్ జిల్లాలో పనిచేస్తున్న ప్రతి గ్రామానికి సంబంధించిన గ్రామపంచాయతీ కార్మికులు కోరుతున్నారు.



**గ్రామపంచాయతీ కార్మికుడు**
**కావాలి శేఖర్,**
**గ్రామం :దేవరంపల్లి**
**మండలం :మోమిన్ పెట్**
**జిల్లా: వికారాబాద్**

## చెన్నైలో దారుణం...!

## పట్టపగలే నడిరోడ్డుపై ఎస్సై హత్య..!!



సత్యమేవ జయతే -చెన్నై

చెన్నైలో కొందరు దుండగులు పట్టపగలు నడిరోడ్డుపై ఓ.. %ూ×% ని దారుణంగా హత్య చేశారు. వేట కొడవళ్లతో తలపై పలుమార్లు నరికి కిరాతకంగా చంపారు.

ఆ...హత్యకు సంబంధించిన వీడియో వైరల్ గా మారడంతో అది చూసిన వారు దిగ్భ్రాంతికి గురవుతున్నారు. పోలీస్ అధికారికే రక్షణ లేకుండా పోతే... మరి సామాన్యుల పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు.

ఈ.. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి... జాకీర్ హుస్సేన్ (57) గతంలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి భద్రతా విభాగంలో %ూ×% గా పనిచేశాడు. రంజాన్ ఉపవాస దీక్షలో భాగంగా దర్గాకు వెళ్ళి ఇంటికి తిరిగి వెళ్తున్నాడు. అదే సమయంలో కొందరు వ్యక్తులు బైక్ పై వచ్చి జాకీర్ హుస్సేన్ కారును అడ్డుకున్నారు. తేరుకునేంతలోనే వేట కొడవళ్లతో జాకిర్ హుస్సేన్ పై దాడి చేసి అతి కిరాతకంగా హత్య చేశారు. వారి నుంచి తప్పించుకుని, ప్రాణాలు కాపాడుకునేందుకు జాకీర్ హుస్సేన్ ఎంత ప్రయత్నించినా ప్రాణాలు నిలవలేదు. అతడు కారులో ఉండగానే కత్తులతో దాడి చేసి పరారయ్యారు.

స్థలం వివాదమే హత్యకు కారణం...

నడి రోడ్డుపై హత్య జరగడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరునల్వేలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ హత్య ఒక స్థలం వివాదం కారణంగా జరిగినట్లు తెలుస్తోంది. తొట్టిపాళం మెయిన్ రోడ్డులో 36 సెంట్ల భూమికి సంబంధించి జాకీర్ హుస్సేన్ కు అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తికి ఇది వరకే పాత గొడవలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే విషయంలో ఈ ఇద్దరూ ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకున్నారని సమాచారం. ఆ.. క్రమంలోనే జాకీర్ హుస్సేన్ ను హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ హత్య చేసిన తర్వాత నిందితులలో అక్బర్ బాషా, తవఫీక్ అనే ఇద్దరు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం...

## సిద్దిపేట జిల్లాలో పదవ తరగతి పరీక్షలు జరుగు (79) కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్-2023 సెక్షన్ అమలు

### ౼పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ,



సత్యమేవ జయతే- సిద్దిపేటసిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ తేదీ: 21-03-2025 నుండి 04-04-2025 వరకు (%ూాజ%) పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న (79) పరీక్ష కేంద్రల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విదించనైనది, తేది 21-03-2025 నుండి 04-04-2025 వరకు ఉదయం 07:00 నుండి మధ్యాహ్నం 3:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ ప్రజలు గుమికూడా వద్దు పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరీక్షల సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్ష సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## ఎడిటోరియల్

### ఆనందమే జీవిత మకరందం



సంతోషమే సగం బలం అని పెద్దలు అన్నారు గానీ నిజానికి సంపూర్ణ బలం. మనిషిలో సంతోషానికి సూచిక చిరునవ్వే. ఆ నవ్వు రావాలంటే సంతోషంగా ఉండాలి. నేటి ఆధునిక యుగంలో ఇది మనిషి నుండి రోజురోజుకు దూరమైపోతుంది. దీంతో మనిషి తీవ్ర ఒత్తిడికిలోనై అనేక అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటూ తమ జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో సంతోషం ప్రాముఖ్యతను గుర్తించిన మొదటి దేశం భూటాన్. 1970 వ సంవత్సరం నుంచే సంతోష సూచే నిజమైన ఆరోగ్య సూచని ప్రపంచానికి చాటింది. ఇక్కడ 'జాతీయ ఆదాయం' కన్నా 'జాతీయ సంతోషానికీ' అధిక ప్రాధాన్యత ఇస్తారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని 2013 నుంచి ఐక్యరాజ్య సమితి సంతోషం ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా తెలియజేస్తూ, ప్రజల జీవన విధానంలో మార్పు తేవడానికి ప్రతియేటా మార్చి 20వ తేదీన అంతర్జాతీయ సంతోష దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.

ఈ ఏడాది 'సంరక్షణ, భాగస్వామ్యం' అనే ఇతివృత్తంతో ఈ రోజు నిర్వహించుకుంటున్నాం. ప్రపంచాన్ని సంతోషకరమైన ప్రదేశంగా మార్చడంలో దయ, కరుణ దాతృత్వం ప్రాముఖ్యతను ఈ ఇతివృత్తం నొక్కిచెబుతుంది. ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకొస్తూ, ఆనందాన్ని నింపడానికి ఐక్యరాజ్యసమితి 2015 వ సంవత్సరంలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు' ను కూడా నిర్దేశించింది. వాటి ముఖ్య లక్ష్యం కూడా మానవుడు సంతోషం, శ్రేయస్సుతో బతకడమే. పేదరికం అంతం చేయడం, అంతరాలను తగ్గించడం, భూగోళాన్ని రక్షించడం లాంటి మూడు సార్వత్రిక లక్ష్యాలను ప్రపంచ దేశాల ముందుంచింది. మనిషి సంతోషంగా ఉండడం వలన అనేక ప్రయోజనాలున్నాయి.సానుకూల దృక్పథం పెరిగి, సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలం. ఆనందంగా ఉండేవాళ్లలో ఆత్మవిశ్వాసం అధిక స్థాయిలో ఉంటుంది. కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుందని అనేక శాస్త్రీయ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. దేశఆర్థికాభివృద్ధితో పాటు అనేక ఇతర అంశాలు ప్రజల సంతోషంపై ప్రభావం చూపుతాయని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో 'ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి సొల్యూషన్ నెట్‌వర్క్' ఆధ్వర్యంలో 'స్థూల జాతీయ ఆనందం' ఆధారంగా 'ప్రపంచ సంతోష సూచి' ని కూడా ప్రతియేటా గణించడం జరుగుతుంది. దీనిలో ఆదాయం, ప్రజల ఆరోగ్యజీవనం, సామాజిక మద్దతు, స్వేచ్ఛ, నమ్మకం, ఔదార్యం, తక్కువ అవినీతి తదితర అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటారు.ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది 146 దేశాలతో కూడిన సంతోష సూచిలో ఫిన్లాండ్, డెన్మార్క్, ఐస్ లాండ్ మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. భారతదేశం 126వ స్థానంతో అతి తక్కువ సంతోషకరమైన దేశాలలో ఒకటిగా ఉంది. చైనా (60), నేపాల్ (93), పాకిస్తాన్ (108), మయన్మార్ (118) వంటి పొరుగు దేశాలు సైతం సంతోషంలో మనకంటే ముందున్నాయి. పరిమిత ఆనందం ప్రజల జీవితాలపై ప్రభావం చూపుతూ మానవ వనరుల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆర్థిక, సామాజిక జీవితంలో మార్పు తీసుకొస్తూ, ఆనందాన్ని నింపాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది. ప్రజలు సైతం ఆనందమయ జీవితం దిశగా ముందుకెళ్లాలి.

భూగోళంపై మనిషి ఆనందానికి మించిన మందు లేదు. మనిషి సంతోషాన్ని డబ్బుతో ముడిపెడుతూ రోజురోజుకు నిరాశా, నిస్పృహల్లో జారుకుంటున్నాడు. ఇంతేకాకుండా నిత్యం ఈర్ష్య, ద్వేషం, పగ, ప్రతీకారంతో సంఘర్షణాత్మక జీవితాన్ని గడుపుతున్నాడు. మరి సంతోషమే మనల్ని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంచగలదని మనస్తత్వ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. మన సంతోషానికి, దుఃఖానికి మనమే కారణమని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలి. మనం నిత్యం కుటుంబం, సమాజంలో ఆనందంగా గడిపే ప్రయత్నం చేయాలి. లేదంటే భవిష్యత్తులో కృతిమ సంతోషం కొరకు 'లాఫింగ్ క్లబ్' లను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుంది. జీవితమనే సుడిగుండాన్ని ఈదాలంటే సమస్యలనేవి ప్రతిఒక్కరికీ సర్వసాధారణం.

మనిషి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్ళాలి. దీనికి విరుద్ధంగా కొందరు వ్యసనాలకు బానిస అయి కృత్రిమ ఆనందాన్ని పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఇది మరింత ప్రమాదానికి దారి తీస్తుంది. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లతో ఆనందంగా, ఆత్మవిశ్వాసంతో జీవించే అలవాటును నేర్పించాలి. ఉన్నదాంట్లోనే ఆనందంగా గడిపే సంస్కృతి ప్రతి ఒక్కరిలో అలవడాలి. ప్రభుత్వ విధాన నిర్ణయాలు కూడా సంతోషానికి స్థానం కల్పించాలి. ఇవి ప్రజలను సాధికారత వైపు నడిపిస్తూ, సామాజిక ఉన్నతిని పెంపొందించే విధంగా ఉండాలి. ఉద్భవిస్తున్న నూతన వ్యాధులు ప్రజల సంతోషాన్ని ఆవిరి చేస్తున్నాయి. కావున ప్రజల సైతం ఆరోగ్యం పట్ల స్పృహతో జీవిస్తూ ఆనందమైన జీవితాన్ని గడపాలి. సంతోషమే నిజమైన ఆస్తి అని, దాన్ని కాపాడుకోవడమే మన లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలి. చివరగా సంతోషంగా ఉంటే పోయేదేమీ లేదు%ొ% బాధ తప్ప! అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

# గగన్ యాన్ వైపు ప్రపంచం చూపు

భారత్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవ సహిత అంతరిక్షయాత్ర గగన్‌యాన్ వైపు ప్రపంచ దేశాలన్నీ చూస్తున్నాయి. మొత్తం నలుగురు వ్యోమగాములు ఈ యాత్రకు సిద్ధమవుతున్నారు. తొమ్మిది నెలలపాటు సాంకేతిక సమస్యల కారణంగా అంతరిక్ష కేంద్రంలో చిక్కుకున్న సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ వ్యోమగాములు సురక్షితంగా బుధవారం భూమిపైకి చేరుకున్న తరువాత ఇప్పుడు భారత్ గగన్‌యాన్ చర్చ తెరమీదకు వచ్చింది. గగన్‌యాన్‌లో నలుగురు వ్యోమగాములు అంతరిక్షంలో ఏ విధంగా తమ లక్షాలను సాధిస్తారన్న చర్చ జరుగుతోంది. తొమ్మిది నెలల్లో సునీతా, విల్మోర్ ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని గగన్‌యాన్ యాత్రలోని భారత వ్యోమగాములకు అంతరిక్షంలో ఆరోగ్య సమస్యలను నివారించాలంటే ఏం చేయాలని శాస్త్రవేత్తలు ఆలోచిస్తున్నారు. శాస్త్రవేత్తల వివరాల ప్రకారం గురుత్వాకర్షణ లోపం వల్ల అంతరిక్షంలో వ్యోమగాములు ఎముకలు, కండరాలు క్షీణిస్తాయి. ప్రతి 30 రోజులకు ఎముకలు 12 శాతం వరకు సాంద్రతను కోల్పోతాయి. ఆరు నెలల్లో ఇది 10 శాతం వరకు పెరగవచ్చు. భూమికి తిరిగి వచ్చాక వ్యోమగాముల్లో ఎముకల సాంద్రత తిరిగి సాధారణ స్థాయికి రావడానికి నాలుగేళ్లు పట్టవచ్చు. అలాగే రోదసీలో ఉన్నప్పుడు రెండు వారాలు గడిచాక కండరాలు 20 శాతం వరకు క్షీణించవచ్చు.

గురుత్వాకర్షణకు సంబంధించిన సమాచారాన్ని మెదడుకు చేరవేసే చెవిలోని వెస్టిబ్యులర్ అవయవ ప్రక్రియ కూడా దెబ్బతింటుంది. వ్యోమగాముల తలభాగంలో అధికంగా చేరే ద్రవాల కారణంగా దృష్టి లోపాలు ఏర్పడవచ్చు. గుండె, మెదడు, రక్త ప్రసరణ వ్యవస్థల్లో తేడాలు కనిపిస్తాయి. భూకక్ష లోని రేడియో ధార్మికత వల్ల తెల్లరక్తకణాలు తగ్గిపోయి, రోగనిరోధక వ్యవస్థ బలహీనపడవచ్చు. వీటన్నిటికీ తోడు మూత్రపిండాల్లో రాళ్ల సమస్య వీరిని ఎక్కువగా వేధిస్తుంది. ఈ పరిష్కారం కోసం భారత్‌లో పరిశోధనలు చేపడుతున్నారు. ఎముకల నుంచి కాల్షియం అధికంగా నష్టపోవడం, మూత్రంలో ఆమ్ల పరిమాణం అధికంగా ఉండటం, తదితర కారణాల వల్ల వ్యోమగాముల్లో మూత్రపిండాల్లో రాళ్ల సమస్య ఏర్పడుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.ఎముకల నుంచి కాల్షియం విడివడి మూత్రపిండాల్లో పేరుకుని రాళ్లుగా మారతాయని అంటున్నారు. అందుకే అంతరిక్షంలో మానవ మూత్రపిండాల్లో వచ్చే మార్పులపై అధ్యయనం చేయడానికి ఫ్రూట్‌ఫ్లై (పండుటీగలు)లను ఎంచుకున్నారు. ఈ పండుటీగల శరీర నిర్మాణం మానవ శరీర నిర్మాణానికి దగ్గరగా ఉంటుంది. మానవుల్లో వ్యాధులు కలిగించే



జన్యువులను పోలినవి పండుటీగల్లో 77 శాతం ఉంటాయి. జన్యుకూర్పు, పనితీరు, నిర్మాణ పరంగా పండుటీగల్లో మాల్ఫీజియన్ నాళిక మానవ మూత్రపిండాలను పోలి ఉంటుంది. గగన్‌యాన్ యాత్రలో ఫ్రూట్‌ఫ్లైలను అంతరిక్షంలోకి తీసుకెళ్లి అధ్యయనం చేస్తారు.దీనికోసం ఐఐఎస్‌టి ఒక ప్రత్యేక కిట్‌ను రూపొందించింది. ఇందులో 20 సండుటీగలకు చోటు కల్పిస్తారు. భూమ్యాకర్షణ శక్తి ఏమాత్రం లేని వాతావరణంలో ఈ పండుటీగల శరీరాల్లో కలిగే మార్పులు అనేక కొత్త విషయాలను బహిర్గతం చేసే అవకాశం ఉంది. ఈ పరిశోధన ఫలితాలు భవిష్యత్తులో మానవ అంతరిక్షయానాన్ని మరింత సులభతరం చేయడానికి దోహదం చేస్తాయని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు. గగన్‌యాన్‌లో ఈ విధమైన జీవ పరిశోధన చేపట్టడం భారత్‌కు గర్వకారణమవుతుంది. ఇక గగన్‌యాన్‌కు సంబంధించి భారత వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ సుభాన్షు శుక్లా అంతరిక్షంలోకి వెళ్లనున్న మొదటి భారతీయ బృందంగా చరిత్ర సృష్టించనున్నారు. 40 ఏళ్ల తరువాత మరోసారి భారతీయులు అంతరిక్షంలోకి వెళ్లనుండటం విశేషం.

ఇప్పటివరకు భారత దేశం నుంచి కేవలం వింగ్ కమాండర్ రాకేష్ శర్మ మాత్రమే 1984లో సోవియట్ యూనియన్ సాయంతో అంతరిక్షంలోకి వెళ్లారు. ఇస్రో హ్యూమన్‌స్పేస్ ఫ్లైట్ సెంటర్, అమెరికాకు చెందిన అక్సియోమ్ స్పేస్‌తో ఒప్పందం కుదుర్చుకుని భారతీయ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపిస్తుంది. దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్షలోకి చేర్చి, మూడు లేదా ఐదు రోజుల తరువాత తిరిగి భూమిపైకి తీసుకురావాలన్నదే ఈ ప్రయోగం ముఖ్యలక్షం. వాస్తవానికి 2022 లోనే ఈ ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదాపడుతూ వచ్చింది. ముందుగా అనుకున్నట్టు 2025లో కాకుండా 2026లో దీనిని చేపట్టడానికి నిర్ణయించారు.

గగన్‌యాన్ వ్యోమనౌక భూమి నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులో భూమ్యాకర్షణ శక్తి ఏమాత్రం లేని (జీరో గురుత్వాకర్షణ) పరిస్థితుల్లో భూమి చుట్టూ పరిభ్రమిస్తుంది. భూమి చుట్టూ మూడు నుంచి అయిదు రోజుల వరకు తిరిగి వ్యోమనౌక గుజరాత్ తీరంలోని తన స్థావరానికి చేరేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ అంతరిక్ష పరిశోధన వల్ల అనేక వాస్తవాలు వెలుగులోకి వస్తా యి. భూవాతావరణం, ప్రకృతి విపత్తులు, కాంతి కాలుష్యం, తదితర అంశాలపై పరిశోధనలకు వీలవుతుంది. అంతేకాక, సంక్లిష్టమైన వ్యాధులు రూపాంతరం చెందడం, ఔషధాలపై ప్రయోగాలు, వ్యాధి నిర్ధారణ సాధనాల తయారీకి దోహదం కలుగుతుంది. అందుకనే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నిర్వహణకు 15 దేశాలు ఏటా 300 కోట్ల డాలర్లు వెచ్చిస్తున్నాయి.

# డీలిమిటేషన్‌తో దక్షిణాదికి మొండిచేయి

ఉత్తరాన బిజెపి ఎత్తుగడలు నెగ్గినాయి. దేశంలో కొన్ని లౌకిక పార్టీలు చీకటి లోకంలో మగ్గినాయి అన్న గజ్జెల మల్లారెడ్డి మాటలు మళ్ళీ గుర్తొస్తున్నాయి. తాము చేసే ప్రతీ పనిలో ఏదో ఒక మెలిక పెట్టడం బిజెపికి అలవాటే. ఆ మెలిక కూడా మామూలుగా ఉండదు, దాని ప్రభావం చాలా పెద్దగానే ఉంటుంది. తనకు మాత్రమే ప్రయోజనం చేకూరి, ఇతరులు ఇరుకున పడేసేలా బిజెపి చక్కటి వ్యూహంతో ఇరుకున పెడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కూడా అదే పని చేసింది. ఆ బిల్లు లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందింది కానీ అది అమలు అవ్వాలంటే మాత్రం కొన్ని మెలికలు ఉన్నాయి. అది జనాభా గణన, డీలిమిటేషన్. ఈ రెండింటిలో జనాభా గణన అంశాన్ని పక్కనపెడితే డీలిమిటేషన్ ప్రక్రియ మాత్రం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

పార్లమెంటరీ లేదా అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను పునర్నిర్మించే ప్రక్రియనే డీలిమిటేషన్ అంటారు.

జనాభా ప్రాతిపదికన ప్రజాప్రతినిధులు ఉండేలా సీట్లు కేటాయించాలన్న ఆలోచనతో ఈ డీలిమిటేషన్‌ని తెరమీదకు తీసుకొచ్చారు. అంటే పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభలో, ప్రతి ప్రతినిధి సభలో సమాన సంఖ్య లో జనాభాకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. అయితే ఈ డీలిమిటేషన్ ప్రక్రియని అమలు చేయాలంటే ముందుగా రాజ్యాంగం ప్రకారం జనాభా గణన చేయాల్సి ఉంటుంది. నిజానికి 2021లో జనాభా గణన జరగాల్సి ఉంది. కానీ అప్పుడు కొవిడ్ మహమ్మారి కారణంగా అది జరగలేదు. మరో విషయం ఏమిటంటే మోడీ ప్రభుత్వం ఇంతవరకూ జనాభా గణన ప్రారంభించలేదు.

ఉత్తర భారతంతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా రేటు చాలా తక్కువ. ఉత్తరాదిన జనాభా గణనీయంగా పెరిగిపోతుంటే దక్షిణాదిలో మాత్రం జనాభా నియంత్రణపై కేంద్రం నిబంధనల్ని పాటిస్తున్నారు. అందుకే జనాభా పెరుగుదల దక్షిణాది రాష్ట్రాల్లో ఒక క్రమంలో ఉంది. మొత్తంగా చెప్పాలంటే దక్షిణాది కన్నా ఉత్తరాది జనాభా ఎక్కువ. ఇలాంటప్పుడు డీలిమిటేషన్ ప్రక్రియ అనేది ఉత్తరాది రాష్ట్రాలకే ప్రయోజనం చేకూరుస్తుంది. జనాభా ప్రాతిపదికన సీట్లు ఉండాలన్నది నియమం కాబట్టి ఉత్తరాదిన జనాభా ఎక్కువగా ఉండటంతో అక్కడ సీట్లు పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కానీ దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తక్కువగా ఉండటంతో, ఉన్న సీట్లలో కోతపడే ప్రమాదం ఉంది.

రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కింపు తర్వాత కేంద్రం ఖచ్చితంగా చేయాల్సిన పనుల్లో నియోజకవర్గాల పునర్విభజన ఒకటి. జనాభా ప్రాతిపదికన దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియోజకవర్గాలను విభజించి, సరిహద్దులు గుర్తిస్తారు. అలాగే ఏయే నియోజకవర్గాలకు ఎస్‌సి, ఎస్‌టి ప్రాతినిధ్యం అవసరం ఉందనే లెక్కలు కూడా తేలుస్తారు. పార్లమెంట్ చట్టం ప్రకారం కేంద్రం ఒక డీలిమిటేషన్ కమిషన్‌ని ఏర్పాటు చేస్తుంది. సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి ఈ కమిటీకి చైర్మన్‌గా ఉంటారు. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో పాటు అన్ని రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్స్ ఇందులో సభ్యులుగా ఉంటారు. 1952లో తొలి డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటైంది.1951 జనాభా లెక్కల ప్రకారం 36 కోట్ల 10 లక్షల జనాభాకు 494 లోక్‌సభ స్థానాలను గుర్తించారు. 1963లో రెండో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటైంది. 1961 జనాభా లెక్కల ప్రకారం 43 కోట్ల 90 లక్షల జనాభాకు లోక్‌సభ స్థానాల సంఖ్యను 522కు పెంచారు.అలాగే 1973లో 54 కోట్ల 80 లక్షల జనాభాకు గాను ఆ సంఖ్యను 543 కు పెంచారు. ఆ తరువాత 2002 కూడా మరోసారి నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. 2001 జనాభా లెక్కల ప్రాతిపదికన కాకుండా 1973 నాటి జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ స్థానాల సంఖ్యను




పెంచకుండా, తగ్గించకుండా 543 స్థానాలనే కొనసాగించారు. అంతేకాదు మరో 25 ఏళ్ల వరకు అంటే 2026 వరకు డీలిమిటేషన్ ప్రక్రియను చేయరాదని 84వ సవరణ ద్వారా పార్లమెంట్‌లో ఒక చట్టం చేశారు.1952లో అప్పటి భారత ప్రభుత్వం జనాభా పెరుగుదలను అదుపులో పెట్టడం కోసం ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాంను తెరపైకి తీసుకొచ్చింది.1976 తర్వాత ఈ కార్యక్రమం ఉధృతంగా కొనసాగింది. కేంద్రం ఆదేశాల ప్రకారమే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను అమలు చేయడంలో చాలా చురుకుగా వ్యవహరించాయి.జనాభా పెరగకుండా చూసుకోవడంలో విజయం సాధించాయి. దీంతో ఉత్తరాది రాష్ట్రాల జనాభాతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల చాలా వరకు తగ్గింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు సాధించిన ఈ విజయమే ఇప్పుడు తమ పాలిట శాపమైంది. ఎందుకంటే జనాభా ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరగనుండటంతో ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ లోక్‌సభ స్థానాలు పెరుగుతాయి. తక్కువ జనాభా ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది.

ఇది కేవలం లోక్‌సభలోనే కాదు రాజ్యసభలో రాష్ట్రాలకు కేటాయించే రాజ్యసభ సభ్యుల సంఖ్యపై కూడా అంతే ప్రభావం చూపిస్తుంది. దీంతో భవిష్యత్‌లో పార్లమెంట్‌లో అన్ని రకాలుగా తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. దీని వల్ల పార్లమెంట్‌లో తమ డిమాండ్లను వినిపించే అవకాశాలు, హక్కులతో పాటు కేంద్రం ఇచ్చే నిధులను కూడా కోల్పోతుంది.ప్రస్తుతం లోక్‌సభలో మొత్తం 543 స్థానాలు ఉండగా అందులో దక్షిణాది రాష్ట్రాల నుండి 129 మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అంటే మొత్తం సంఖ్యలో ఇది కేవలం 24 శాతం మాత్రమే. వాటిలో తెలంగాణ నుండి 17, ఎపి నుండి 25, కేరళ నుండి 20, తమిళనాడు నుండి 39, కర్ణాటక నుండి 28 స్థానాలు ఉన్నాయి. 1951, 1961, 1971 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ స్థానాలు పెరిగిన తీరు చూస్తే ఇప్పుడున్న జనాభా ప్రకారం ప్రతీ 20 లక్షల మందికి ఒక లోక్‌సభ స్థానం ప్రకారం విభజించే అవకాశం ఉంది.అలా చూసుకుంటే మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుండి 753 కు పెరుగుతాయి. అప్పుడు తెలంగాణకు 3 స్థానాలు పెరిగి 20, ఆంధ్రప్రదేశ్‌కు 3 స్థానాలు పెరిగి 28, తమిళనాడుకు 2 స్థానాలు పెరిగి 41, కర్ణాటకకు 8 స్థానాలు పెరిగి 36 స్థానాలు ఉండగా కేరళకు 1 స్థానం తగ్గి 19 స్థానాలు ఉండనున్నాయి. పెరగబోయే మొత్తం 753 స్థానాల్లో దక్షిణాది రాష్ట్రాల వాటా కేవలం 144 మాత్రమే ఉంటుంది. అంటే మొత్తం పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల వాటా ఇప్పటి వరకు ఉన్న 24 శాతం నుండి 19 శాతానికి తగ్గుతుంది. ఇప్పటికే 80 లోక్‌సభ స్థానాలతో ఉత్తరప్రదేశ్ ఎక్కువ స్థానాలు ఉన్న రాష్ట్రంగా నెంబర్‌వన్ స్థానంలో ఉంది. అందుకే కేంద్రం లో అధికారంలోకి రావాలంటే ఏ పార్టీకైనా యుపిలో విజయం ఎంతో ముఖ్యం.

2026 డీలిమిటేషన్ తరువాత యుపిలో లోక్‌సభ స్థానాల సంఖ్య 80 నుండి 128కి పెరిగే అవకాశం ఉంది. అదే కానీ జరిగితే ఈ నియోజకవర్గాల పునర్విభజనతో ఎక్కువ లాభం పొందే రాష్ట్రం యుపి అవుతుంది. ఇక ప్రస్తుతం యుపిలో ఎక్కువగా ఏ పార్టీ హవా నడుస్తుందో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. ఆ తరువాత ఎక్కువ లాభం పొందే రాష్ట్రాల్లో బీహార్ ఉంటుంది. యుపి తరువాత ఎక్కువ జనాభా ఉన్న బీహార్ లో ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల సంఖ్య 40 నుండి 70కి పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్రలో ఇప్పుడున్న 48 లోక్‌సభ స్థానాల నుండి 68కి పెరిగే అవకాశం ఉంది. మధ్యప్రదేశ్‌లో ఇప్పుడున్న 29 స్థానాల నుండి 47కు పెరిగే అవకాశం ఉంది.అలాగే రాజస్థాన్‌లో 25 స్థానాల నుండి 44 స్థానాలకు పెరిగే ఛాన్స్ ఉంది. ఈ అంచనాల ప్రకారం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం భారీగా తగ్గిపోనుండగా ఉత్తరాది రాష్ట్రాల ప్రాతినిధ్యం భారీగా పెరిగిపోనుంది. అంటే దక్షిణాది రాష్ట్రాలు భయపడుతున్నట్టు ఇక్కడి ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండానే ఉత్తరాది సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చు.బిజెపి వాదన ప్రకారం సీట్లు పెరుగుతాయన్నది నిజమే. కానీ ఇదే సమయంలో ఉత్తరాదికి ఎన్ని సీట్లు పెరుగుతున్నాయో చెప్పడం లేదు. ఎందుకంటే ఉత్తరాదికి పెరిగే సీట్లతో పోల్చితే దక్షిణాదిన పెరిగే సీట్ల శాతం చాలా చాలా తక్కువ. ఒక్కముక్కలో చెప్పాలంటే దక్షిణాది ఎంపి సీట్లు అక్కర్లేకుండానే ఉత్తరాదిన గెలిచే సీట్లతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చు. అలాంటప్పుడు దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యతా ఉండకపోవచ్చు. పైగా నియోజకవర్గాల సంఖ్యను బట్టే నిధులు విడుదలవుతాయి. దక్షిణాదికి వచ్చే నిధుల్లోనూ భారీ కోత పడొచ్చు. అంతిమంగా తాజా జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేస్తే మాత్రం దక్షిణాదికి అన్ని విషయాల్లో మొండిచెయ్యే అనేది రాజకీయ పార్టీలు, రాజకీయ విశ్లేషకుల మాట. అయితే ఈ డీలిమిటేషన్‌పై దక్షిణాదిన పెద్ద చర్చే జరుగుతోంది. కాకపోతే ఒక్క తమిళనాడు మినహా ఏ రాష్ట్రం కూడా దీనిపై సీరియస్‌గా పోరాడాలని అనుకోవడం లేదు. కాబట్టి చైతన్యపూరితమైన చరిత్ర కలిగిన దక్షిణాది రాష్ట్రాలు ఇకనైనా ఈ అంశంపై ఐక్యంగా పోరాడితే తప్ప అన్ని రంగాల్లో కేంద్ర నుండి రావాల్సిన వాటాలు దక్కవు.

# తెలుసుకో.. ఏలుకో 'యూరూల్'

- ◆ బర్త్ సర్టిఫికేట్ నుంచి డెత్ సర్టిఫికేట్ దాకా
- ◆ పట్టా పొలం నుంచి పాస్‌పోర్ట్ దాకా
- ◆ నకిలీ విత్తనాల ఏరివేతపై అవగాహన
- ◆ పౌరసేవా పోర్టల్‌లో సమస్త సమాచారం
- ◆ 11 భాషల్లో 100కు పైగా సేవలు
- ◆ 12 మందితో సరికొత్త స్టార్టప్

## కియోస్క్‌లు మొదలుపెడతాం : గోవర్ధన్ ఆదిమల్ల, ఎండీ



యూ రూల్ ప్రారంభించి మూడు నెలలు గడవకముందే ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. పోర్టల్ ద్వారా పలు పౌర సేవలపై అవగాహన కల్పిస్తూనే మమ్మల్ని సంప్రదించేవారికి ఉచిత సలహాలు, సూచనలిస్తున్నాం. త్వరలో హైదరాబాద్ సహా పలు కేంద్రాల్లో కియోస్క్‌లు ప్రారంభించనున్నాం. పౌరులు నేరుగా కియోస్క్‌ల ద్వారా కావావాల్సిన సేవలు పొందొచ్చు. పౌరులకు గైడెన్స్ ఇవ్వడమే కాదు వారికి కావాల్సిన డాక్యుమెంటేషన్ చేసిపెడతాం. మేమే అప్లయ్ చేస్తాం. ఈ సేవల కోసం మా ప్రతినిధులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు.

**– గోవర్ధన్ ఆదిమల్ల, ఎండీ**

YouRule

make life simple

## సమాచారమిస్తాం, స్వీకరిస్తాం: డా. మహేశ్ కొంగర, కంటెంట్ రైటర్

యూ రూల్ ద్వారా సమాచారం అందించడమే కాదు పౌరుల నుంచి సమాచారం స్వీకరిస్తాం. ఉదాహరణకు మేం చేపట్టే రిసెర్చ్‌లు, మాకు తెలిసిన సోర్స్‌ల ద్వారా స్వీకరించిన సమాచారం యూ రూల్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచుతున్నాం. మేమందించే సమాచారంలో ఏవైనా లోపాలుంటే పౌరులే కంటెంట్ రైటర్లుగా మారి 'మీరిచ్చిన సమాచారంలో ఫలానా పొరపాటు దొర్లింది. అసలైన సమాచారం ఇదీ' అంటూ మా కంటెంట్‌ను సరిదిద్దవచ్చు. అంటే పౌరులు, వివిధ రంగాలకు చెందిన నిపుణులను యూ రూల్‌లో భాగస్వాములను చేస్తున్నాం. మిమ్మల్ని మీరే రూల్ చేసుకోండి అనేందుకు ఇదో ఉదాహరణ. యూ రూల్ ద్వారా అందించే సమాచారం రానున్న రోజుల్లో ప్రజలను మరింత చైతన్యవంతులను చేసి సరికొత్త ప్రపంచాన్ని సృష్టిస్తుందని నమ్ముతున్నాం.



**– డా. మహేశ్ కొంగర, కంటెంట్ రైటర్**

**సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ :**

మనిషి జీవ పరిణామ క్రమంలో సమాచారం అత్యంత ప్రాముఖ్యం. ఆ సమాచారమే సాటి మనిషితో, తోటి సమాజంతో సంభాషించే అవకాశం, మనుగడ కొనసాగించేందుకు సాధనం. నిజానికి ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సమాచారం అనేది విరివిగా లభిస్తోంది. కానీ, అక్కడ లభించే సమాచారం అసంపూర్తిగా, అర్ధ సత్యంగా ఉంటోంది. కొన్నిసార్లు తప్పుదోవ పట్టించేలా కూడా ఉంటోంది. మరీ ముఖ్యంగా పౌరసేవల విషయంలో ప్రభుత్వాల నుంచి పౌరులకు అందే సమాచారమైతే సక్రమంగా లేకపోగా.. అది చేరాల్సిన రీతిలో చేరడం లేదన్న విమర్శలున్నాయి. ఉదాహరణకు ఓ వ్యక్తి ఇంటి స్థలం లేదా పొలం కొనుగోలు చేసేముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఇందుకోసం ఎవరిని సంప్రదించాలి? ఎలాంటి డాక్యుమెంట్లు పరిశీలించాలి? ఏయే డాక్యుమెంట్లు సిద్ధం చేసుకోవాలి? అనే అంశాలు ఒకచోట పొందుపరచలేదు. సంబంధిత అధికార ఆఫీసుల్లో అరకొరగా అందుబాటులో ఉన్న అలాంటి సమాచారాన్ని సంబంధిత కొనుగోలుదారులకు అర్థమయ్యే రీతిలో చెప్పేవారు సైతం లేరు. అంతేనా భూముల రకాలు, కొలతలు, అవి నిషేధిత జాబితాలో ఉన్నాయా? నాలా కన్వర్టెడ్ భూములా? లాంటి విషయాలు సామాన్యులకే కాదు విద్యావంతులకు సైతం ఓ పట్టాన అర్థంకావు. కారణం వాటిపై అవగాహన కల్పించేవారు లేరు. అలాంటి సమస్యలకు యూజర్ గైడ్‌లా ఉపయోగపడుతోంది .

## యూ రూల్.. ఓ విప్లవం: రాణి గుంటికాడి, టెక్నికల్ హెడ్



యూ రూల్.. సమాచార విప్లవం అని మేం చెప్పగలం. సరళమైన, సరైన, స్పష్టమైన సమాచారాన్ని పౌరులకు అందించడమే మా లక్ష్యం. యూ రూల్ పోర్టల్‌ను ఎవరైనా, ఎక్కడి నుంచైనా సందర్శించవచ్చు. మాది యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్. 11 భారతీయ భాషల్లో 100కు పైగా సేవలు అందిస్తున్నాం. త్వరలో సేవలు విస్తరించనున్నాం. యూజర్లకు ఏఐ ద్వారా అసిస్టెన్స్ అందిచనున్నాం. డేటా ప్రొటెక్షన్, ప్రైవసీకి అధిక ప్రాధాన్యం ఉంటుంది. యూరూల్ అనేది కేవలం ఒక ప్లాట్‌ఫాం మాత్రమే కాకుండా సమాచారంతో పౌరులను మరింత శక్తివంతులను చేసే ఓ ఉద్యమంగా భావిస్తున్నాం.

**– రాణి గుంటికాడి, టెక్నికల్ హెడ్**

## సరికొత్త సమాచార పోర్టల్

'యూరూల్' www.yourule.in అనేది సరికొత్త సమాచార పోర్టల్. ఐదారుగురు యువతీ యువకులు కలిసి ఇటీవల ప్రారంభించిందే యూరూల్, పౌరసేవా పోర్టల్. బర్త్ సర్టిఫికేట్ నుంచి డెత్ సర్టిఫికేట్ వరకు.. ప్లాట్ల రిజిస్ట్రేషన్ మొదలు భూముల కొనుగోలు వరకు, నల్లా కనెక్షన్ నుంచి గ్యాస్ కనెక్షన్ వరకు.. ఇలా సమస్త సమాచారాన్ని సరళమైన భాషలో అందిస్తోందీ స్టార్టప్.

తెలంగాణకు చెందిన కొంతమంది యువత పౌరస్ సిటిజన్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ స్థాపించి 'యూరూల్' పోర్టల్‌ను ఈ ఏడాది జనవరిలో ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా పౌరసేవలపై అవగాహన కల్పించడంతో పాటు వివిధ వర్గాల సమస్యలకు పరిష్కార వేదికగా పని చేస్తోంది. రైతులు ఏ కాలంలో ఎలాంటి పంట వేయాలి? నకిలీ విత్తనాలను గుర్తింపు? లాంటి అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పిస్తున్నారు. 'యూరూల్'లో పని చేసేవారంతా వలంటీర్లే. ఎవరూ పైసా తీసుకోరు. వివిధ వర్గాలకు చెందిన నిపుణులకు స్వచ్ఛందంగా సమాచార సేవలందిస్తున్నారు.

**కుంభమేళా నుంచి మహాశివరాత్రి వరకు..**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభమేళాలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. కుంభమేళాలు, జాతర్లు లాంటి రద్దీ ప్రదేశాల్లో తొక్కిసలాటలు సంభవించే అవకాశమున్నా, లేదా అలాంటి సంఘటనలు చోటు చేసుకున్నా వాటి నుంచి సురక్షితంగా బయటపడేలా 'యూరూల్' అందించిన యూజర్ గైడ్ చాలా ఉపయోగపడిందని భక్తులు చెబుతున్నారు.

మీ హక్కుల పరిరక్షణకు: డా. శ్రీనివాస్ కట్కూరి, లీగల్ హెడ్ డిజిటల్ యుగంలో మోసాలు నానాటికి పెరుగుతున్నాయి. ముఖ్యంగా పోలీస్ అధికారులుగా నటిస్తూ వచ్చే నకిలీ కాల్స్, మీరు ఇటువంటి కాల్ను స్వీకరిస్తే, తొందరపడి ఏ సమాచారాన్ని షేర్ చేయవద్దు. కాల్ చేసిన వ్యక్తి నిజమైనవాడా లేదా అని సంబంధిత పోలీస్ శాఖను సంప్రదించి ధృవీకరించుకోవాలి. మోసగాళ్లు భయభ్రాంతులను కలిగించేందుకు రకరకాల వ్యూహాలను అవలంభిస్తారు కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. ఈ విషయంలో 'యూరూల్' గైడ్‌లా సాయపడుతుంది. ఇదొక్కటే కాదు వినియోగదారుల హక్కులు, సైబర్ క్రైమ్‌పై అవగాహన, కార్పొరేట్ నిబంధనలు, వివాదాల



పరిష్కారాలు వంటి అనేక అంశాల్లో మా నిపుణుల సహాయాన్ని అందిస్తారు. చట్టపరమైన సందేహాలను నివృత్తి చేసుకోవడం, డాక్యుమెంట్స్ రూపొందించుకోవడం, లేదా న్యాయ సహాయాన్ని పొందడం వంటి అవసరాలకు 'యూరూల్' మీకు నమ్మదగిన భాగస్వామిగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. చట్టాన్ని అర్థం చేసుకోండి, మీ హక్కులను రక్షించుకోండి, 'యూరూల్'తో సురక్షితంగా ముందుకు సాగండి!

**– డా. శ్రీనివాస్ కట్కూరి, లీగల్ హెడ్**

## రవాణా సమాచారం ఉపయుక్తం: జె.నవీన్ కుమార్, యూ రూల్ యూజర్



మహాశివ రాత్రి సందర్భంగా మా కుటుంబంతో శ్రీశైలం వెళ్లా. ఆ సమయంలో ఏపీ, తెలంగాణ ఆర్టీసీల ఆధ్వర్యంలో నడిపిన బస్సుల సమాచారంతో పాటు ప్రైవేటు వాహనాల గురించి 'యూరూల్' అందించిన ఇన్ఫర్మేషన్ చాలా ఉపయోగపడింది.

**– జె.నవీన్ కుమార్, యూ రూల్ యూజర్**

## యూజర్ ఫ్రెండ్లీ: ఏ. కృష్ణ



యూరూల్ పోర్టల్ వినూత్నంగా ఉంది. అర్ధరాత్రో, అపరాత్రో పోలీసులమని ఇంటికొస్తే ఆందోళన చెందకుండా వచ్చిన వాళ్లు నిజమైన పోలీసులేనా? వాళ్లు ఎందుకొచ్చారు? అనే విషయాలు తెలుసుకోవడం మన బాధ్యత తెలియజెప్పడం వారి విధి. ఇలాంటి విషయాలపై మాకు అవగాహన లేదు. కానీ యూరూల్ ఆ గ్యాప్‌ను పూరిస్తుంది. ఇదొక్కటే కాదు డ్రగ్స్ వల్లే కలిగే అనర్థాలపైన అవగాహన వంటి అనేక విషయాలను అర్థవంతంగా వివరిస్తుంది.

**– ఏ. కృష్ణ, యూరూల్ పోర్టల్**

# తైవాన్ అధ్యక్షుడు కావాలని కోరుకుంటున్న ఐఫోన్ కోటీశ్వరుడు చైనాతో ఎలా డీల్ చేస్తారు?

72 ఏళ్ల ఈ కోటీశ్వరుడు తైవాన్‌లో ఐ ఫోన్ తయారు చేసే ఫాక్స్ కాన్ సంస్థ స్థాపకుడు. తైవాన్ అధ్యక్ష ఎన్నికల బరిలో దిగేందుకు ఆయన సిద్ధమవుతున్నారు.ఆయన తైవాన్‌లో పాపులర్ వ్యాపారవేత్త, పేదరికం నుంచి కోట్లకు పడగలెత్తారు.తైవాన్‌లో అధికారిక డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి వ్యతిరేకంగా నిలబడగలిగే ఏకైక అభ్యర్థి ఆయనేనని తైపీలోని పరిశీలకులు చెబుతున్నారు. ఆయనైతే కచ్చితంగా గెలుస్తారనేది వారి అభిప్రాయం. కానీ, ఆయన అలా అనుకోవడం లేదు.2024 జనవరిలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో తాను పోటీ చేస్తే ప్రతిపక్ష ఓటు మూడు విధాలుగా చీలిపోతుందని టెరి గౌ భావిస్తున్నారు.అధ్యక్షుడిగా గెలిచిన వ్యక్తి అధికారాలన్నీ చలాయించే వ్యవస్థలో ఇప్పటికే రెండు ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న పార్టీని ఓడించాలనే పట్టుదలతో ఉన్నాయి. పోటీలో మూడో వ్యక్తి ఉంటే అధికార పార్టీని ఓడించడం అంత తేలిక్కాకపోవచ్చు.ఈ మొత్తం వ్యవహారం 'లా ఆఫ్ హోల్స్' అనే దానికి చక్కని ఉదాహరణ. దానర్థం మీరు ఒక రంధ్రంలో ఇరుక్కుంటే దానిలో నుంచి బయటకు రావడం కష్టమైనప్పుడు మొదట మీరు చేయాల్సింది తవ్వడం ఆపేయాలి. తైవాన్‌లో ప్రతిపక్షాలు ఎన్నికల్లో తమ గొయ్యి తామే తవ్వుకుంటున్నట్లు కనిపిస్తోంది.చైనా, తైవాన్‌ల మధ్య ఎందుకీ ఘర్షణ? మీరు తెలుసుకోవాల్సిన 6 విషయాలు

**16 జనవరి 2022**

టిబెట్ పంచెన్ లామా: ఆరేళ్ల బాలుడిని చైనా ఎందుకు మాయం చేసింది.. ఆ బాలుడంటే ఎందుకంత భయం 18 మే 20201962 యుద్ధంలో చైనా గెలిచినా.. అరుణాచల్ ప్రదేశ్‌ను ఎందుకు వదులుకుంది?

**11 సెప్టెంబర్ 2020**

తైవాన్ చుట్టూ తాను నిర్వహిస్తున్న సైనిక విన్యాసాలకు



ప్రాధాన్యత ఇస్తున్న చైనాఫొటో సోర్స్,తైవాన్ దాటి కూడా ప్రభావం చూపించగల అధ్యక్ష ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నాని టెరీ గౌ సోమవారం ప్రకటించినప్పుడు అదే జరిగింది. చైనా హెచ్చరికల మధ్య ఈ స్వయంపాలిత ద్వీపం కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోనుంది.పసిఫిక్ ప్రాంతంలో ఆకర్షణ ఉన్న మరో పారిశ్రామికవేత్త మాదిరిగానే టెరీ గౌ కూడా తైవాన్‌లోని ప్రధాన రైట్ ఆఫ్- సెంటర్ పార్టీ తరపున అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రయత్నించారు. అలాగే పురాతన జాతీయ క్యూమింగ్‌టాంగ్ పార్టీ లోనూ ప్రయత్నించినా విఫలం అయ్యారు.క్యూమిన్‌టాంగ్ పార్టీ మరో అభ్యర్థిని ఎంపిక చేసింది. దీనిపై ఆగ్రహించిన టెరీగౌ ఆ పార్టీని వదిలేశారు. అయితే అదొక్కటే ఆయన సమస్య కాదు. తైవాన్‌లో మరో ప్రతిపక్ష పార్టీ ఉంది. అది తైవాన్ పీపుల్స్ పార్టీ. దీనికి కో వెన్-జే నాయకత్వం వహిస్తున్నారు. ఆయన తైపీ నగర మాజీ మేయర్, ప్రస్తుతం ఎన్నికలలో రెండో స్థానంలో ఉన్నారు. ముఖ్యంగా తైవాన్ యువ ఓటర్లలో ఆయనకు పాపులారిటీ ఎక్కువగా ఉంది.అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తే టెరీ గౌకు ఓట్లు తెచ్చిపెట్టేది ఆయనకున్న సంపద, వ్యాపార విజయాలు కాదు. చైనాను డీల్ చెయ్యడంలో ఆయనకున్న అనుభవం.ఫాక్స్‌కాన్ లేదా హాన్ హై ఇండస్ట్రీస్, నిపుణులైన చైనా కార్మికులు తైవానీస్ ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని మిళితం చేయడం ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థగా అవతరించింది. 1980, 90లలో టెరీ గౌ దక్షిణ చైనాలో భారీ మాన్యుఫ్యాక్చరింగ్ క్యాంపస్‌లను నిర్మించారు. అందులో పని చెయ్యడానికి వేల మంది చైనా యువకులను నియమించుకున్నారు.చైనా కార్మిక శక్తి, తైవానీస్ టెక్నాలజీ అనే మోడల్ విజయం సాధించింది. దీంతో టెరీ గౌ మ్యాక్ కంప్యూటర్లు, ఐ ఫోన్ల తయారీ కాంట్రాక్టులను ఔట్ సోర్సింగ్ ద్వారా తమకు ఇవ్వాలని యాపిల్ సంస్థపై ఒత్తిడి తెచ్చారు. ఈ కాంట్రాక్టులను దక్కించుకోవడంతో ఫాక్స్ కాన్ తైవాన్‌లోనే అతి పెద్ద సంస్థగా అవతరించింది. అది టెరీని తైవాన్ సంపన్న వ్యాపారవేత్తలలో ఒకరిగా చేసింది.తైవాన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని చైనాలో పెట్టుబడులు పెట్టడం, చైనాతో పని చేయడం వంటి తన అనుభవాన్ని దేశం కోసం ఉపయోగిస్తానని టెరీ చెబుతున్నారు. తైవాన్ మరో యుక్రెయిన్ మాదిరిగా మారడాన్ని ఆపాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. అధ్యక్ష ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని ప్రకటిస్తూ తైవాన్‌ను చైనాతో యుద్ధం అనే సమస్య నుంచి బయటకు తెస్తానని చెబుతున్నారు. చైనా నుంచి పొంచి ఉన్న ముప్పును ప్రమాదకరంగా భావిస్తున్న వ్యక్తి ఆయనొక్కరే కాదు. గతేడాది తైవాన్ ద్వీపం చుట్టూ సైనిక విన్యాసాల నిర్వహణను చైనా భారీగా పెంచింది.తైవాన్ చైనాలో అంతర్భాగమని బీజింగ్ వాదిస్తోంది. తైవాన్‌ను తక్షణం చైనాలో కలిపేయాలని, అవసరమైతే అందుకు బల ప్రయోగం కూడా చేస్తామని చైనా చెబుతోంది.తైవాన్ పాలనా విధానమేంటి? తైవాన్‌కు సొంత రాజ్యాంగం ఉంది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నాయకులు ఉన్నారు. ఈ ద్వీపం సాయుధ దళాలలో 3 లక్షల మంది క్రియాశీల సభ్యులున్నారు.తైవాన్‌లో అధికార డీపీపీ శత్రుత్వమే తైవాన్‌ను చైనాతో యుద్ధం అనే అగాధం అంచుకు తీసుకువెళ్లిందనేది టెరీ గౌ వాదన.. 1992లో బీజింగ్- తైపీ మధ్య చర్చలు జరిపిన మునుపటి స్థితికి తైవాన్‌ను తిరిగి తీసుకొస్తానని ఆయన గట్టిగా చెబుతున్నారు.రానున్న 50 ఏళ్లపాటు ఈ ప్రాంతానికి శాంతిని ప్రసాదించే ఒక ఒప్పందాన్ని అందిస్తాననని హామీ ఇస్తున్నారు.యితే అటువంటి ఒప్పందం సాధ్యమేనా అని అక్కడున్న చాలా మంది సందేహిస్తున్నారు. అయితే టెరీ ముందున్న అతి పెద్ద సవాలు అది కాదు. ఎన్నికల లెక్కలు. టెరీ ప్రతిపాదిస్తున్న అంశాలు ఆ దేశ ఓటర్లు అంతగా పట్టించుకోనివి.బీజింగ్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతలకు తమ ప్రభుత్వమే కారణమని చాలా మంది తైవాన్ ప్రజలు నమ్మడం లేదని ఒపీనియన్ పోల్స్ చెబుతున్నాయి. శాంతి భద్రతల కోసం దేశ సార్వభౌమాధికారాన్ని బీజింగ్‌కు కట్టబెట్టడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.తైవాన్ ఓటర్లలో ఎక్కువ మంది ఇప్పుడు తమను తాము చైనీస్‌గా కాకుండా తైవానీస్ అనే భావిస్తున్నారు. అవసరమైతే దేశం కోసం యుద్ధంలో పోరాడటానికి కూడా సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. అధికార పార్టీ డీపీపీకి 40శాతం మంది ఓటర్లు మద్దతిస్తు న్నారని ఒపీనియన్ పోల్స్ చెబుతున్నాయి. దీనర్థం ఆ పార్టీని ఓడించడం సాధ్యమేనని. అయితే అందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకాభిప్రాయానికి వచ్చి ఒకే అభ్యర్థిని నిలబెట్టాల్సి ఉంది.ఆ ఒక్కరు తానే అని టెరీ గౌ అనుకుంటున్నారు. మూడు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు మూడు పంది పిల్లల లాంటివారని... డీపీపీ అనే చెడ్డ తోడేలును ఓడించాలంటే మూడు పార్టీలు ఏకం కావాలని చెబుతున్నారు.అయితే అలా జరిగే సూచనలేవీ కనిపించడం లేదు. టెరీ గౌకి ఉన్న సంపద, ప్రజాకర్షణ వల్ల ఆయన ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రతిపక్షాల ఓట్లు చీలిపోయే అవకాశం స్పష్టంగా ఉంది.దానర్థం డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ అభ్యర్థి విలియం లై 40 శాతం ఓట్లతోనైనా తైవాన్ తర్వాతి అధ్యక్షుడిగా ఎన్నికయ్యేందుకు అవకాశాలు మెరుగ్గా ఉన్నట్లే.

# మొదటిసారి గృహ రుణం తీసుకుంటున్నారా? ఇవి గుర్తించుకోండి!




హెూమ్ లోన్ తీసుకుంటున్నప్పుడు వడ్డీ రేటు మీ లోన్ కాలపరిమితి, ప్రాసెసింగ్ ఫీజులు, లోన్ నిబంధనలు మొదలైన వాటిపై ఎక్కువ రుణదాతలు అందించే డీల్‌లను ఎల్లప్పుడూ సరిపోల్చండి. లోన్ రేటులో స్వల్ప వ్యత్యాసం కూడా లోన్ వ్యవధిలో చాలా వరకు ఆదా చేయడంలో మీకు సహాయపడుతుంది..

సొంత ఇల్లు ఉండాలనేది ప్రతి భారతీయుడి కల. కానీ ప్రతి ఒక్కరూ ఇల్లు కొనేందుకు బ్యాంకు నుంచి గృహ రుణం తీసుకుంటారు. అందువల్ల కొత్త గృహ కొనుగోలుదారులకు గృహ రుణం అత్యంత ప్రాధాన్య ఎంపికలలో ఒకటి. అయితే, హెూమ్ లోన్ ప్రక్రియ ద్వారా వెళ్లడం కొంచెం సవాలుగా ఉంటుంది. ముఖ్యంగా మొదటిసారి రుణం తీసుకునే వారికి. మీరు మొదటి సారి గృహ రుణం తీసుకుంటున్నట్లయితే, గృహ రుణం తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.గృహ రుణం కోసం దరఖాస్తు చేయడానికి ముందు, మీరు అర్హత సాధించారని నిర్ధారించుకోవడానికి క్రెడిట్ స్కోర్ అవసరాలను తనిఖీ చేయండి. మీ క్రెడిట్ స్కోర్ మీ రుణ అర్హత, వడ్డీ రేటుపై ప్రభావం చూపుతుంది. అందుకే మీరు 750 లేదా అంతకంటే ఎక్కువ స్కోర్‌ను సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. మీ స్కోర్ తక్కువగా ఉంటే, రుణం కోసం దరఖాస్తు చేయడానికి ముందు దాన్ని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోండి.హెూమ్ లోన్ తీసుకునేటప్పుడు మీ ఆర్థిక సామర్థ్యాన్ని ముందుగానే అంచనా వేయండి. మీ హెూమ్ లోన్ %జువీ×% మీ నెలవారీ ఆదాయంలో 40% మించకూడదు. అందుకే మీ ఆదాయం ఆధారంగా మీరు ఎంత రుణం తీసుకోవచ్చో లెక్కించండి. మీరు ఎంత రుణం తీసుకోవాలో అంచనా వేసేటప్పుడు రిజిస్ట్రేషన్, పన్నులు, బీమా మొదలైన అదనపు ఖర్చులను గుర్తుంచుకోండి.రుణ ప్రక్రియలో భాగంగా, రుణదాతలు సాధారణంగా ఆస్తి విలువలో 10-20% వరకు డౌన్ పేమెంట్‌ను అడుగుతారు. మిగిలిన మొత్తాన్ని రుణంగా ఇవ్వగా, డౌన్ పేమెంట్‌ను రుణగ్రహీత భరించాలి. మీ డౌన్ పేమెంట్ ఎక్కువైతే మీ లోన్ %జువీ×%, వడ్డీ తగ్గుతుంది. అందుకే మీరు రుణాన్ని ఖరారు చేసినట్లయితే, డౌన్ పేమెంట్ కోసం ప్లాన్ చేయడం ప్రారంభించండి.

హెూమ్ లోన్ తీసుకుంటున్నప్పుడు వడ్డీ రేటు మీ లోన్ కాలపరిమితి, ప్రాసెసింగ్ ఫీజులు, లోన్ నిబంధనలు మొదలైన వాటిపై ఎక్కువ రుణదాతలు అందించే డీల్‌లను ఎల్లప్పుడూ సరిపోల్చండి. లోన్ రేటులో స్వల్ప వ్యత్యాసం కూడా లోన్ వ్యవధిలో చాలా వరకు ఆదా చేయడంలో మీకు సహాయపడుతుంది.

ప్రకటనలో చూపించే వాటితో పాటు, రుణం ఎల్లప్పుడూ స్పష్టంగా పేర్కొనని అనేక నిబంధనలు, షరతులతో వస్తుంది. అయితే రుణగ్రహీతగా మీరు లోన్ నిబంధనల ఫైన్ ప్రింట్‌ని చదవాలి. తద్వారా మీరు ఏ ఖర్చులు ఇమిడి ఉంటారో మీకు తెలుస్తుంది.

# వ్యాపారం

## తగ్గిన బంగారం, వెండి ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో రేట్లు ఎలా ఉన్నాయంటే..



బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి పసిడి ధరలు బ్రేకుల్లేకుండా పరుగులు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పదిగ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.81వేల మార్క్ దాటింది.. వరుసగా ధరలు పెరుగుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు..

ులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి పసిడి ధరలు బ్రేకుల్లేకుండా పరుగులు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పదిగ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.81వేల మార్క్ దాటింది.. అయితే.. అంతర్జాతీయ పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయన్న విషయం తెలిసిందే.. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి.. తాజాగా.. గోల్డ్, సిల్వర్ ధరలు స్వల్పంగా తగ్గాయి.. సోమవారం (20 జనవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,340, 24 క్యారెట్ల పసిడి ధర రూ.81,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.96,400 లుగా ఉంది. బంగారంపై రూ.10 మేర.. వెండిపై రూ.100 మేర ధర తగ్గింది.

దేశంలోని ప్రధాన నగరాల్లో పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూడండి..

బంగారం ధరలు..

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.74,490, 24 క్యారెట్ల ధర రూ.81,250 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.74,340, 24 క్యారెట్లు రూ.81,100 లుగా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది.

వెండి ధరలు..

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,03,900

విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో రూ.1,03,900 గా ఉంది.

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.96,400

# రంజీ ట్రోఫీ బరిలోకి విరాట్ కోహ్లీ.. 13 ఏళ్ల కరువుకు చెక్?




టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ జట్టును ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, బీసీసీఐ తాజాగా విధించిన కొత్త నిబంధనల మేరకు ప్లేయర్లు అంతా దేశవాళీలో ఆడాలని సూచించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రోహత్, పంత్ ఇప్పటికే రంజీలో ఆడేందుకు సిద్ధమయ్యారు. ఇక విరాట్ కోహ్లీపై తాజాగా ఓ న్యూస్ బయటకు వచ్చింది. టీమిండియా ప్రీమియర్ రెడ్ బాల్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీ ఉత్కంఠ మళ్లీ ప్రారంభం కానుంది. గత ఏడాది, ఈ టోర్నమెంట్ యొక్క ప్రస్తుత సీజన్‌లో మొదటి దశ ఆడగా, ఇప్పుడు రెండవ దశ జనవరి 23 నుంచి ప్రారంభం కానుంది. ఆస్ట్రేలియా పర్యటన తర్వాత, బీసీసీఐ దేశీయ క్రికెట్ ఆడటానికి భారత ఆటగాళ్లకు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఫలితంగా రోహిత్ శర్మతో సహా చాలా మంది పెద్ద పేర్లు రంజీ ట్రోఫీ రెండవ దశలో ఆడటానికి సిద్ధంగా ఉన్నారు.

విరాట్ కోహ్లి సౌరాష్ట్రపై తన సొంత జట్టు ఢిల్లీకి కూడా ఆడాలని భావించారు. కానీ మెడ సమస్య కారణంగా అతను పాల్గొనలేకపోతున్నాడని వార్తలు వచ్చాయి. అయితే, ఇప్పుడు రైల్వేస్‌తో జరిగే మ్యాచ్‌లో కోహ్లీ ఆడుతున్నట్లు సమాచారం అందుతోంది.జనవరి 23 నుంచి సౌరాష్ట్రతో జరిగే మ్యాచ్‌లో స్టార్ ఇండియన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీని %ణణజూ% సంభావ్య ఆటగాళ్లలో చేర్చింది. అయితే, అతని గాయం వార్త షాకిచ్చింది. ఢిల్లీ తన తుది జట్టులో విరాట్ పేరును చేర్చలేదు. అయితే, రిషబ్ పంత్ ఈ మ్యాచ్‌లోనే కనిపించబోతున్నాడు. ఇప్పుడు మీడియా నివేదికలను విశ్వసిస్తే, విరాట్ ఇప్పుడు రెండవ దశలో రైల్వేస్‌తో ఢిల్లీ తరపున ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ మ్యాచ్ జనవరి 30 నుంచి ప్రారంభం కానుంది.

13 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీలో ఆడనున్న విరాట్ కోహ్లీ.. విరాట్ కోహ్లీ చాలా కాలంగా రంజీ ట్రోఫీలో ఆడలేదు. ఈ కారణంగానే దేశవాళీ క్రికెట్‌లో ఈ స్టార్ బ్యాట్స్‌మెన్ పునరాగమనంపై అందరి చూపు పడింది. విరాట్ తన చివరి రంజీ మ్యాచ్ 2012లో ఆడాడు. ఉత్తరప్రదేశ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు 6 వికెట్ల తేడాతో ఓడిపోయింది. విరాట్ తొలి ఇన్నింగ్స్‌లో 14 పరుగులు మాత్రమే చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో తన బ్యాట్‌తో 43 పరుగులు చేశాడు.గత కొంత కాలంగా ఎర్ర బంతిలో విరాట్ కోహ్లీ బ్యాట్ నిలకడగా లేదు. ఆస్ట్రేలియా పర్యటనలో, పెర్త్‌లో విరాట్ అద్భుతమైన సెంచరీని సాధించాడు. కానీ, ఆ తర్వాత అతని బ్యాట్ నుంచి పరుగులు రాకపోవడంతో మొత్తం టూర్‌లో అతను 190 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇటువంటి పరిస్థితిలో, విమర్శకులు అతనిపై కూడా దాడి చేశారు. ఇప్పుడు విరాట్ దేశవాళీ క్రికెట్ ఆడటం ద్వారా తన ఫాంను తిరిగి పొందాలనుకుంటున్నాడు.

# క్రీడలు

## ఇంగ్లండ్‌తో తొలి టీ20 మ్యాచ్ నుంచి ముగ్గురు భారత ఆటగాళ్లు ఔట్.. లిస్ట్‌లో షాకింగ్ ప్లేయర్?




ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు సిద్ధమైంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో జనవరి 22 నుంచి బరిలోకి దిగనుంది. ఈ క్రమంలో తొలి టీ20ఐ ప్లేయింగ్ 11 నుంచి ముగ్గురు ఆటగాళ్లు తప్పుకోనున్నారు. వారు ఎవరో ఓసారి చూద్దాం.. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం కోల్‌కతా వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో చాలామంది బలమైన ఆటగాళ్లకు అవకాశం లభించవచ్చు. ఇందులో సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్లు ఆడటం ఖాయం. అయితే, జట్టులో చోటు దక్కించుకోలేని కొందరు ఆటగాళ్లు ఉన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఈ ఆటగాళ్లు నిరాశను ఎదుర్కోవలసి ఉంటుంది.

ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో కనిపించని ముగ్గురు ఆటగాళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కి భారత జట్టులో ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఎంపికయ్యాడు. అతను ఆడటం కష్టంగా ఉంది. అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ షమీ కూడా జట్టులోకి ఎంపిక కావడమే ఇందుకు కారణం. ఈ ఆటగాళ్లు కూడా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాల్సి ఉంది. ఈ కారణంగానే ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో వారికి మరిన్ని అవకాశాలు లభిస్తాయని అంచనా వేయవచ్చు. ఇటువంటి పరిస్థితిలో, హర్షిత్ రాణా ప్లేయింగ్ ఎలెవన్ నుంచి సిట్ అవుట్ చేయాల్సి ఉంటుంది. తొలి టీ20లో ఆడడం అతనికి కష్టమే.

ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కి భారత జట్టులో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ కూడా ఎంపికయ్యాడు. అయితే, తొలి టీ20 మ్యాచ్‌లో ఆడలేకపోవచ్చు. సంజూ శాంసన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడటం ఖాయం. అతను వికెట్ కీపింగ్ బాధ్యతను కూడా నిర్వహించగలడు. భారత్‌లో రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ వంటి ఆటగాళ్లు కూడా ఉన్నారు. అందుకే ధృవ్ జురెల్ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ఇటువంటి పరిస్థితిలో అతను మొదటి టీ20 నుంచి త

1. రవి బిష్ణోయ్..

ఇంగ్లండ్‌తో జరిగే తొలి టీ20 మ్యాచ్‌లో రవి బిష్ణోయ్ ఆడడం కూడా కష్టమే. అక్షర్ పటేల్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. కాబట్టి, అతను ఆడటం ఖాయం. రెండో స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి చోటు దక్కవచ్చు.

# ముల్తానీ మట్టితో సౌందర్య పరంగా ఎన్నో ప్రయోజనాలు!



**ముల్తానీ మట్టి అనేది ప్రత్యేక సుగుణాలు గల ఓ రకమైన మట్టి పదార్థం. దీన్ని ఇంగ్లిష్ లో ఫుల్లర్స్ ఎర్త్ అని సంబోధిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా సౌందర్యం కోసం వినియోగించే ఎన్నో ఉత్పత్తుల్లో దీని భాగస్వామ్యం ఉంది. పారిశ్రామిక, మరెన్నో అవసరాలకూ దీన్ని వినియోగిస్తారు. ఈ మట్టితో ఉన్న ప్రయోజనాలేంటన్నది తెలుసుకుందాం...**

**ఈ మట్టిలో ఏమున్నాయి...?**

హైడ్రస్ అల్యూమినియం సిలికేట్స్ (మినరల్స్) ఉంటాయి. వీటిలో మోంట్ మోరిల్లోనైట్, కాలినైట్, అట్టాపుల్జైట్, కాల్సైట్, డోలమైట్, క్వార్ట్జ్, క్యాల్షియం బెంటోనైట్, మెగ్నీషియం క్లోరైడ్ మొదలైనవి కూడా ఉన్నాయి. ప్రపంచంలో అమెరికా, జపాన్, మెక్సికో దేశాల్లో దాదాపు 90 శాతం ముల్తానీ మట్టి తయారవుతోంది. చర్మ రక్షణ ఉత్పత్తిగా దీనికి పేరు. దీనిలో ఉండే మెగ్నీషియం క్లోరైడ్ తో మొటిమలు తగ్గిపోతాయి. అయితే, ప్రపంచవ్యాప్తంగా లభించే ముల్తానీ మట్టి రకాలన్నీ ఒకే కాంపౌండ్లతో ఉండవు. కొన్నింటిలో వేర్వేరు కాంపౌండ్లు ఉంటాయి. అయిన ప్పటికీ మొత్తం మీద ఈ మట్టిని సౌందర్య కోసం వినియోగించడం ఎక్కువగానే ఆచరణలో ఉంది. మన దేశంలో ఎక్కువ శాతం ఫేస్ ప్యాక్ ఉత్పత్తుల్లో ఇది తప్పకుండా ఉంటుంది. శిరోజాల సౌందర్యానికీ ఇది ఉపయోపడుతుంది. ముల్తానీ మట్టి వాడడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు వుండవు.

**ఉపయోగాలు...**

సాధారణంగా ముల్తానీ మట్టిని ప్యాక్ లా వేసుకున్నప్పుడు బాగా గట్టిపడుతుంది. దీనిలో ఉన్న కాంపౌండ్లు చర్మంపైన ఉన్న మృత కణాలను పట్టేసుకుంటాయి. అలాగే, చర్మంలోపల ఉన్న నూనె, సెబమ్ ను సైతం తొలగిస్తాయి. ముల్తానీ మట్టిలో ఉన్న గుణాలతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మం నిగారింపు, తెల్లగా మారేందుకు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ ను తొలగించేందుకు ఇది ఉపయోపడుతుంది. చర్మంపైన మలినాలను కూడా తొలగించేస్తుంది. చర్మంపై ర్యాషెస్ ను కూడా తగ్గించే గుణాలున్నాయి.

**మెడపై నల్లగా ఉంటే...?**

ముల్తానీ మట్టికి చర్మాన్ని పూర్తిగా శుద్ధి చేసే శక్తి ఉంది. చర్మంపై ఉన్న మురికిని శుభ్రంగా వదిలించేస్తుంది. దీంతో ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, గంధంచెక్క పొడితో కలిపి మెత్తటి పేస్ట్ లా చేసుకుని మెడపై ప్యాక్ లా వేసుకుంటే నల్లదనం తగ్గిపోతుంది. వారానికోసారి ఇలా చేస్తే చాలు.

**నల్లమచ్చలు, మచ్చలు**

దీనిలో ఉన్న మినరల్స్ చర్మంపై ఉన్న నల్ల మచ్చల్ని తొలగించడంలో ఉపయోగపడతాయి. ఇందుకోసం ఇంట్లోనే ముల్తానీ మట్టితో ఫేస్ ప్యాక్ వేసుకోవాల్సి ఉంటుంది. ముల్తానీ మట్టి, పెరుగు, పొదీనా పొడి లేదా ఆకులు అవసరమవుతాయి. ముందుగా ముల్తానీ మట్టి, పెరుగు సమాన భాగాలను తీసుకుని పేస్ట్ లా కలుపుకోవాలి. 30 నిమిషాల తర్వాత పొదీనా కూడా ఒక భాగం తీసుకుని వీటితో కలిపేసుకోవాలి. దీన్ని నల్లమచ్చలున్న చోట ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ప్రతీ రోజూ వేసుకోతగిన ఈ ప్యాక్ తో కొన్ని రోజుల్లో మార్పు కనిపిస్తుంది. ఇంకా ముల్తానీ మట్టిని, ఆలివ్ ఆయిల్, క్యారట్ గుజ్జును సమాన భాగాలుగా తీసుకుని ముఖంపై ప్యాక్ లా వేసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి.

**మొటిమలు**

చాలా మంది యువతీ, యువకుల్లో కనిపించే సమస్య ఇది. మొటిమలను ముల్తానీ మట్టి తగ్గించడంతోపాటు మళ్లీ మళ్లీ తరచుగా రాకుండా నివారించగలదు. చర్మంలోని నూనె పదార్థాలను తీసివేస్తుంది. మొటిమలను, బ్లెమిషెస్ ను నియంత్రిస్తుంది. వేపాకుల పేస్ట్ ఒక చెంచాడు, రెండు చెంచాల ముల్తానీ మట్టి, చిటికెడు కర్పూరం, రోజ్ వాటర్ ను కలిపి పేస్ట్ లా కలుపుకోవాలి. దీన్ని మొటిమలపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేసుకోవచ్చు. వారానికోసారి వేసుకుంటే సరిపోతుంది.

**జిడ్డు చర్మం గల వారు**

జిడ్డు చర్మం గల వారికి తరచుగా మొటిమలు వస్తుంటాయి. అందుకే జిడ్డు చర్మం గల వారు ముల్తానీ మట్టి రెండు చెంచాలు, ఒక చెంచాడు టమాటా జ్యూస్, పావు చెంచా నిమ్మరసం, ఒక చెంచా తేనె అన్నీ కలిపి ముఖంపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి.

కమలా లేదా నారింజ పండ్ల తొక్కల పొడి, ముల్తాని మట్టిని సమాన భాగాలుగా తీసుకుని రోజ్ వాటర్ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖంపై అప్లయ్ చేసుకుని ఆరిపోయిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల అధికంగా ఉన్న నూనె తొలగిపోయి చర్మంపై మొటిమలు రాకుండా ఉంటాయని ఢిల్లీకి చెందిన చర్మ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ దీపాలి భరద్వాజ్ చెబుతున్నారు.

**పాలిపోయిన చర్మానికి**

ఎండకు పాలిపోయిన చర్మాన్ని తిరిగి మామూలు స్థితికి తీసుకురావడంలో ముల్తానీ మట్టి మంచిగా పనిచేస్తుంది. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, చెంచాన్నర కొబ్బరి నీరు, చెంచా పావు పంచదార కలిపి ముఖం, మెడపై రాసుకుని 20 నిమిషాల తర్వాత బాగా ఎండినట్టు అనిపిస్తే తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. ముల్తానీ మట్టిని, ఏదైనా సహజ నూనెతో కలిపి ప్యాక్ లా కూడా వేసుకోవచ్చు. ఎండలోకి వెళితే ముఖంతోపాటు పలు ఇతర భాగాల్లోనూ చర్మం పాలిపోతుంది. అందుకోసం ఇదే మిశ్రమాన్ని శరీరమంతా ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేస్తే సరిపోతుంది. వారానికోసారి ఈ విధానం కొనసాగించొచ్చు. ఎండదెబ్బ ప్రభావం బాగా ఉన్న చోట దీన్ని ప్యాక్ లా వేసుకుంటే ఉపశమనంగా ఉంటుంది. చర్మానికి కొత్త శక్తి కూడా వస్తుంది. బాగా వేడిగా ఉన్నప్పుడు ముల్తానీ మట్టిని నీటితో కిలపి శరీరమంతటికీ రాసుకుని కొం సమయం తర్వాత స్నానంచేస్తే ఉపశమన్లంగా ఉంటందన.



**సాగిపోయే చర్మానికి**

వయసు మీద పడుతున్న కొద్దీ చర్మం సాగిపోయే గుణం పెరుగుతుంది. ముడతలు పడతాయి. అటువంటి వారు ముల్తానీ మట్టి సాయం తీసుకోవచ్చు. నేటి రోజుల్లో బాగా ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, నిద్ర తక్కువ కావడం వల్ల మధ్య వయసులోనూ చర్మం సాగుదల కనిపిస్తోంది. ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టి అంతే మొత్తం పెరుగుతో కలుపుకోవాలి. పెరుగు లేకపోతే నీరు వాడుకోవచ్చు. ఓ గుడ్డును తీసుకుని అందులోని ద్రవాన్ని ఈ మిశ్రమంతో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపిన తర్వాత ముఖం, ముడతలు కనిపించే చోట ప్యాక్ లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే సరిపోతుంది.

**మృత చర్మం తొలగింపునకు**

చర్మంలోని మృత కణాలను తొలగించడంలో ముల్తానీ మట్టికి మంచి పేరుంది. చర్మంలోని పొరల్లో ఉన్న మృత కణాలను ఇది తొలగిస్తుంది. దీంతో చర్మం గాలిని పీల్చుకోగలుగుతుంది. ముల్తానీ మట్టిని తేనె, బాదం లేదా జీడిపప్పు కలిపి మిక్సర్ లో పేస్ట్ లా చేసుకోవాలి. దీంతో ముఖాన్ని రుద్దుకుంటే మృత కణాలు, మురికి, నూనె, వైట్, బ్లాక్ హెడ్స్ అన్నీ పోతాయి.

**చర్మం ప్రకాశవంతంగా మారేందుకు**

చర్మం నిగారింపునకు ముల్తానీ మట్టి మంచి పరిష్కారం. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, ఒక స్పూను పెరుగు, ఒక స్పూను కీరదోస, రెండు చెంచాల శనగ పిండి, పాలు అన్నీ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖం, మెడపై రాసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.

**నల్లమచ్చలు**

కళ్ల కింద నల్లటి వలయాలు, మెడపై, ముఖంపై నల్లమచ్చలు కొందరిలో కనిపిస్తుంటాయి. అటువంటి వారు ఒక ఆలుగడ్డ కోరులో సగం తీసుకుని దానికి తాజా నిమ్మరసం, ముల్తానిమట్టి, ఒకస్పూను తాజా వెన్న కలిపిన మిశ్రమాన్ని కళ్లు మూసుకుని చుట్టూ కళ్లపై ప్యాక్ లా వేసుకోవాలి. అరగంట తర్వాత కడిగేసుకోవాలి.

**కొత్త చర్మం**

చర్మం తాజాదనంతో నిగారింపు సంతరించుకోవాలంటే అందుకు... ఆరెంజ్ తొక్కల పొడి, మంచి గంధం పొడి, ముల్తాని మట్టి, వీటికి శనగపిండి, తులసి ఆకుల పొడిని కలిపి పేస్ట్ లా చేసుకుని ముఖంపై ప్యాక్ వేసుకోవాలి. 20 నుంచి 30 నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మం తాజాదనంతో మెరిసిపోతుంది.

అలాగే చర్మంలోని మృత కణాలు, మురికి వదిలిపోవాలంటే నిమ్మరసం, పంచదార, సగ్గుబియ్యం, ఒక టీ స్పూను ముల్తానీ మట్టిని తీసుకోవాలి. ముందు సగ్గుబియ్యాన్ని, నిమ్మరసంతో కలిపి ఓ పాత్రలో ఉంచి పొయ్యి పైన తక్కువ మంటపై ముద్ద అయ్యే వరకు ఉంచి దింపేయాలి. చల్లబడిన తర్వాత దానికి పంచదార, ముల్తాని మట్టి చేర్చి బాగా కలుపుకోవాలి. ముఖంపై కళ్ల భాగం మినహా మిగిలిన ప్రాంతంలో దీన్ని రాసుకోవాలి. పది నిమిషాల తర్వాత టవల్ ను వేడి నీటిలో ముంచి దాంతో ముఖంపై ఉన్న ప్యాక్ ను మెల్లగా తొలగించుకోవాలి. తర్వాత మామూలు నీటితో ముఖాన్ని కడిగేసుకని మాయిశ్చరైజర్ రాసుకోవాలి.

**మెరిసే జుట్టుకోసం**

ముల్తానీ మట్టి శిరోజాల సౌందర్యానికీ మంచిగా ఉపయోపడుతుంది. మూడు చెంచాల ముల్తానీ మట్టిని కోడిగుడ్డు సొనతో కలిపి, దీనికి నిమ్మరసం, ఉసిరి రసం, ఒక స్పూన్ బీరు కలిపి దాన్ని శిరోజాలకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత షాంపూతో కడిగేసుకుంటే సరిపోతుంది.

**అందమైన పెదాలకు**

ముల్తానీమట్టిని పెదాలకు పూతలా వేసుకోవడం వల్ల వాటికి కొత్త అందం వస్తుంది. ముల్తానీ మట్టి రక్తప్రసరణ సరిగా జరిగేందుకు తోడ్పడుతుంది. దీంతో పెదాలు ఎర్రగా, ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వస్త్రాలపై మరకలు తొలగించడంలోనూ ముల్తానీ మట్టి ఉపయోపడుతుంది. కొన్ని రకాల సబ్బుల్లో దీన్ని ఒక పదార్థంగా ఉపయోగిస్తున్నారు.

**వేసవిలో మేకప్ అంటే కాస్త అసౌకర్యంగానే అనిపిస్తుంది. కానీ ఈ కాలంలో వేడుకలు చాలానే ఉంటాయి. అందుకే సహజ అందానికి మేకప్ తోడవ్వడం తప్పనిసరే. అయితే చెమట, ఉక్కబోత వంటివాటివల్ల వేసుకున్న మేకప్ తొందరగా చెదిరిపోకూడదంటే... కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**



## చెమటకు చెదరకుండా...

క్లెన్సర్: మేకప్ వేసుకోవడానికి ముందు నాణ్యమైన క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. క్లెన్సర్ అందుబాటులో లేనప్పుడు పచ్చిపాలల్లో కాస్త సెనగపిండి కలిపి ముఖానికి రాసుకుని శుభ్రం చేసుకోవచ్చు.

జిడ్డు లేకుండా: కొందరి చర్మం బాగా జిడ్డుగారుతుంది. అలాంటివారు ముందు ఆయిల్ ఫ్రీ ప్రైమర్‌ని రాసుకోవాలి. దీనిలో ఫేస్ ప్రైమర్, ఐ ప్రైమర్ అని విడివిడిగా ఉంటాయి. దేనికి దాన్నే వాడుకోవాలి. ఎస్‌పీఎఫ్ లేని ఫౌండేషన్‌ను ఈ కాలంలో వాడుకోవడం మేలు. లేదంటే వేసవి ఉక్కబోతకు ముఖం అంతా తెల్లగా ప్యాచ్‌లుగా కనిపిస్తుంది.

ఈ కాలంలో మేకప్ ఎంత తక్కువ ఉంటే అంత మంచిదనే ప్రాథమిక నియమాన్ని తప్పకుండా పాటించాలి. కళ్లకు: దీనికి ప్రైమర్ వేశాక కాస్త జిడ్డుగా అనిపిస్తుంటే మ్యాటీ పౌడర్ అద్దాలి. ఇలా చేయడం వల్ల మేకప్ చాలా తాజాగా కనిపిస్తుంది. వాటర్‌ప్రూఫ్ ఐలైనర్, షాడో, మస్కారా, అండర్ ఐ కన్సీలర్‌లు వాడటం వల్ల ఐ మేకప్ ఎండకు కరగకుండా ఉంటుంది.

పెదాలు: ఈ కాలంలో పెదాలకు లిప్‌స్టిక్ వేసుకోకపోవడమే మంచిది. ఒకవేళ తప్పదనుకుంటే ముందుగా పెదాలకు స్క్రబ్ చేసుకోవాలి. తరువాత లిప్‌బామ్ రాసుకోవాలి. అదయ్యాక పెన్సిల్‌తో లిప్‌లైన్ గీసుకుని లిప్‌గ్లాస్ వాడటం మేలు. తప్పదనుకుంటే గులాబీ, పీచ్, కోరల్ రంగులు ఎంచుకోవచ్చు. సన్‌స్క్రీన్‌లోషన్: మేకప్ వేసుకునే ముందు... అంటే కనీసం గంట ముందు సన్‌స్క్రీన్‌లోషన్ వాడాలి. సన్‌స్క్రీన్ వాడాలనుకునేవారు ఫౌండేషన్ క్రీమ్‌తో కలిపి రాసుకోవాలి. జిడ్డు చర్మం కలవారు మేకప్ వేసుకునేందుకు కొన్ని నిమిషాల ముందు... కాస్త సన్‌స్క్రీన్ పట్టించుకుంటే చాలు.





## వ్యాయామం తరువాత... చేయాలిలా!

**కొందరు వ్యాయామం పూర్తవడం ఆలస్యం... హడావుడిగా ఇతర పనుల్లో నిమగ్నమవుతారు. అలా చేయడం సరికాదంటారు ఫిట్‌నెస్ నిపుణులు.**

వ్యాయామం చేసే సమయంలో శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. చెమట రూపంలో ఎక్కువ మొత్తంలో నీరు బయటకు వెళ్తుంది. శరీరం మళ్లీ మామూలు స్థితికి రావాలంటే... వ్యాయామం తరువాత దాహం తీరేలా నీళ్లు తాగాలి. అప్పుడే డీహైడ్రేషన్ సమస్య ఎదురుకాదు.

తీవ్రంగా కసరత్తు చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం, జీవక్రియల రేటు పెరుగుతాయి. శరీరంపై ఒత్తిడి సైతం అధికమవుతుంది. వీటన్నింటినీ అదుపులో ఉంచాలంటే... వ్యాయామం తరువాత కొన్ని నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి. కాసేపటి తరువాత చురుగ్గా మారిపోతారు.

వ్యాయామం చేసిన వెంటనే స్నానం చేయడం మంచిది. స్వేద రంధ్రాలు మామూలు స్థితికి చేరుకుంటాయి. రోజంతా తాజాగా, ఉత్సాహంగా ఉంటారు. చెమట పట్టిన దుస్తులు ఎక్కువ సేపు ధరించడం వల్ల చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని మరవకండి.

ఓ గంట, గంటన్నరసేపు వ్యాయామాలు చేశాక... ఇంటికి వచ్చేయడం కాదు. శరీరాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. ఒక్కో శరీర భాగాన్ని ముప్ఫై సెకన్ల పాటు స్ట్రెచ్ చేయడం వల్ల కండరాలు సాధారణ స్థితికి చేరుకుంటాయి.



అలసిన శరీరానికి శక్తి కావాలంటే... ఏదో ఒకటి తప్పకుండా తినాలి. దీన్ని పోస్ట్ వర్కవుట్ మీల్ అంటారు. గుడ్డు తెల్లసొన, రెండు ఇడ్లీ... ఇలా ఏవో ఒకటి తీసుకోవడం అవసరం. ముఖంపై చెమట ప్రభావం పడకుండా ఉండాలంటే... చర్మానికి కొద్దిగా గులాబీనీరు రాసుకోవాలి. అవసరం అనుకుంటే... తలస్నానం చేయడం మంచిది.

## చేద్దాం సహజ సీరమ్

**జుట్టు ఆరోగ్యంగా, చిక్కుల్లేకుండా ఉండాలంటే... నిపుణులు సీరమ్ సూచిస్తారు. కానీ అలాంటి సీరమ్‌ను ఇంట్లో సహజ పదార్థాలతో తయారు చేసుకోవచ్చు. ఎలాగంటే...**



కాఫీ తేనెతో: నాలుగు పెద్ద చెంచాల కాఫీపొడిని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో రెండు పెద్ద చెంచాల తేనె, నాలుగు పెద్ద చెంచాల వేడినీరు పోసి బాగా కలపాలి. జుట్టును తడిచేసుకుని ఈ మిశ్రమాన్ని పట్టించాలి. ఇరవై నిమిషాల తరువాత షాంపూతో కడిగేయాలి. కాఫీ జుట్టును దృఢంగా మారుస్తుంది. రంగు కూడా ఇస్తుంది. తేనె మెరిసేలా చేసి, జుట్టును తేమగా ఉంచుతుంది.



కలబంద, కొబ్బరినూనెతో: అరకప్పు కొబ్బరినూనెలో గుప్పెడు గోరింటాకు వేసి పొయ్యిమీద పెట్టాలి. నూనె మరిగి, రంగు మారాక తీసేయాలి. తరువాత వడకట్టి, చల్లారనివ్వాలి. అందులో నాలుగు పెద్ద చెంచాల కలబంద గుజ్జు, మూడు పెద్ద చెంచాల జోజోబా నూనె, నాలుగైదు చుక్కల చొప్పున విటమిన్ ఈ నూనె, లావెండర్ నూనె కలపాలి. సీరమ్ సిద్ధమైనట్లే. దీన్ని సీసాలోకి తీసుకుని భద్రపరచుకోవాలి. తలస్నానం చేశాక దీన్ని చాలా కొద్దిగా రాసుకుంటే చాలు.



సోయానూనెతో: రెండు పెద్ద చెంచాల చొప్పున సోయా నూనె, కొబ్బరినూనె, ఆలివ్‌నూనె, జోజోబానూనె తీసుకోవాలి. అన్నింటినీ కలిపి సీసాలోకి తీసుకోవాలి. గోరువెచ్చగా చేసుకుని తలకు రాసి, మర్దన చేయాలి. ఇరవైనిమిషాలయ్యాక కడిగేయాలి. జుట్టు పట్టులా మెరుస్తుంది.

